



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 140 | వెల : 4 | సోమవారం 05 మే 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




### తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

## కన్నుమూత

**హైదరాబాద్,మే 04:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రియదర్శిని కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. విశాఖపట్నంకు చెందిన గిరిజా ప్రియదర్శిని.. 1995లో

వివరాలు 2లో

### మావోయిస్టులతో మాటల్లేవ్..

## మాట్లాడుకోవడాల్లేవ్

### - బండి సంజయ్



**కరీంనగర్,మే 04:** మనుషులను నిర్దాక్షిణ్యంగా చంపే మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా లోని కొత్తపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులతో మాటల్లేవు మాట్లాడుకోవడాలు లేవన్నారు. తుపా కీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టు కున్నో ళ్లతో చర్చలు ఉండవన్నారు.

వివరాలు 2లో

### ఆర్టీసి కార్మికులతో చర్చలకు

## సిద్ధం: మంత్రి పొన్నం



**/హైదరాబాద్,మే 04:** ఆర్టీసి కార్మకులు సమ్మెకు పిలుపు నివ్వడంతో వారితో తెలంగాణ ప్రభుత్వం చర్చలకు సిద్ధమైంది. ఈ క్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆర్టీసి కార్మికులతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యంపైనే ఆర్టీసీ నడుస్తోందన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసి కార్మికులు సహకరించాలని కోరారు. 5, 6 తేదీల్లో ఎప్పుడు వచ్చినా సమస్యలపై చర్చిస్తామని మంత్రి తెలిపారు. పదేళ్లుగా ఆర్టీసి నిర్వీర్యమైందని.. ఆర్టీసి ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తుందన్నారు. ఇలాంటి సమయం లో ఇబ్బందికర పరిస్థితులు తేవొద్దని మంత్రి పొన్నం అర్టీసి

వివరాలు 2లో

### భారత్-పాకిస్థాన్

### - ఎయిర్ చీఫ్ మార్షల్‌తో ప్రధాని భేటీ

# ఉద్రిక్తతలు..

**న్యూఢిల్లీ,మే 04:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ సైనికాధికారులతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్‌తో ప్రధాని భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే శనివారం భారత నౌకాదళాధిపతి, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానితో సమావేశమయ్యారు. ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కూడా



రెండుసార్లు సమావేశమైంది. తొలి భేటీలో భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు సింధూ జలాల పంపిణీని నిలిపివేయాలని, ఉగ్రదాడికి ప్రతిగా ధీటైన జవాబు చెప్పాలని నిర్ణయించారు. రెండో భేటీలో ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ప్రకటించారు. దాడి చేయాల్సిన లక్ష్యాలు, దాడి సమయం త్రివిధ దళాలే నిర్ణయిస్తా యని తెలిపారు. గత శుక్రవారం యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత వాయుసేన పాకిస్థాన్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫెల్ యుద్ధ విమానాలు, ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఏఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.

### పాకిస్థాన్‌కు

## నీళ్ల బంద్ అమలు

### - బగ్లీహార్, కిషన్‌గంగా డ్యాం జలాల కుదింపు



**న్యూఢిల్లీ,మే 04:** పాకిస్థాన్‌కు నదీ జలాల పంపిణీ నిలిపివేత విషయంలో భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పహల్గాం ఉగ్ర దాడుల తరువాత భారతదేశం సింధు జలాల ఒప్పందం రద్దు చేసుకుంది. ఇందులో భాగంగా ఇప్పుడు బగ్లీహార్ డ్యాంలోకి నీటి మట్టాన్ని తగ్గించింది. చినాబ్ నదీపై ఈ ఆనకట్ట నెలకొని ఉంది. తరువాతి క్రమంలో జీలం నదిపై ఉండే కిషన్‌గంగా డ్యామ్ వద్ద కూడా నీటి మట్టాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటారని అధికారులు ఆదివారం తెలిపారు. బగ్లీహార్ డ్యాం వెంబడి ఉన్న జల విద్యుత్ ప్రాజెక్టులకు నీటి సరఫరా నియంత్రణ అంతా భారత్ చేతిలోనే ఉంటు ంది. ఈ డ్యాం , దీనితో పాటు కిషన్‌గంగా డ్యామ్ హక్కులపై చిరకాలంగా భారత్ పాకిస్థాన్ మధ్య వివాదం రగులుతోంది. గతంలో దీనికి సంబం ధించి పాకిస్థాన్ ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వాన్ని కోరిం ది. ఇక కిషన్ గంగా డ్యామ్ విషయంలో కూడా చట్టపరమైన చిక్కులు తలెత్తాయి. నీలం నది, దీని ఉపనది జీలం ప్రవాహాలపై ఈ డ్యామ్ ప్ర భావం చూపు తుంది. చట్టపరమైన , దౌత్యపర మైన స్రూటిని అవసరం అని అంతర్జాతీయ సంస్థలకు పాకిస్థాన్ విజ్ఞప్తి చేసింది.

### పార్టీ తప్పిదాలకు

## నాది బాధ్యత

- 1984లో సిక్కులపై దాడుల ఉదంతం
- కాంగ్రెస్ ఎంపి రాహుల్ వెల్లడి
- ఇప్పుడు సిక్కు సమాజంతో సయోధ్య

**/న్యూఢిల్లీ,మే 04:** గతంలో వివిధ దశల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన చారిత్రక తప్పిదాలతో తనకు సంబంధం లేదని పార్టీ నేత , ఎంపి రాహుల్ గాంధీ చెప్పారు. తప్పులు దొర్లాయి. తాను ఇవి జరిగినప్పుడు ఏ హోదాలోనూ పార్టీలో లేనని, అయితే పార్టీ నేతగా ఇప్పుడు ఈ తప్పిదాలకు తాను బాధ్యత తీసుకుంటానని ఆయన చెప్పారు. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం సిక్కులపై జరిగిన దాడుల గురించి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. అప్పటి ఉదంతం తరువాత కాంగ్రెస్ పార్టీకి సిక్కు సమాజానికి మధ్య సంబంధాలు బెడిసికొట్టాయి. జరిగింది తప్పేనని రాహుల్



దాదాపుగా చెంపలేసుకు న్నంత పనిచేశారు. గత నెల చివరిలో అమెరికా లోని బ్రౌన్ యూనివర్శిటీ సంబంధిత వాట్సన్ విభాగం ఆధ్వర్యంలో

వివరాలు 2లో



### ప్రభుత్వాన్ని విద్యార్థులు వేడుకొనే దుస్థితి వచ్చింది: హరీశ్‌రావు

**హైదరాబాద్,మే 04:** రాష్ట్ర ప్రభుత్వ వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ.800 కోట్ల మేర రీయింబర్స్‌మెట్ బకాయిలు ఉందన్నారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థలు ప్రభుత్వాన్ని వేడుకొనే దుస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అగ్రహం వ్యక్తం చేశారు.

వివరాలు 2లో

### మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత

## పనులకు శ్రీకారం

### -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**/కోదాడ,మే 04:** రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. నీటి సామర్థ్యం పెంచేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందని ఆయన వెల్లడించారు. జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారుకోదాడ నియోజకవర్గ కేంద్రంలోనీ స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ క్యాంప్ కార్యాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారులతో నేడు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్, నీటిపారుదల శాఖా సి.ఇ రమేశ్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జునసాగర్,

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రభుత్వాన్ని విద్యార్థులు వేడుకొనే దుస్థితి వచ్చింది: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

సకాలంలో పరీక్షలు నిర్వహించకపోతే.. పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సిఎం, ఇతర మంత్రులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసి కార్మికులతో చర్చలకు సిద్ధం: మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులను కోరారు.కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. విశాఖ న్యాయస్థానంలో ఏడు సంవత్సరాలు ప్రాక్టీస్ చేశారు. 2008లో జిల్లా అడిషనల్ జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం ఫ్యామిలీ కోర్టులో మూడేళ్లు, విజయనగరం మొదటి అదనపు జడ్జిగా, నంద్యాలలో అదనపు జిల్లా జడ్జిగా పని చేశారు.2017లో ఒంగోలు జిల్లా కోర్టు చీఫ్‌గా పదోన్నతి పొందారు. ఆదిలాబాద్ జిల్లా కోర్టు చీఫ్ జడ్జిగా పని చేసిన ఆమె ఆ తర్వాత కరీంనగర్ జిల్లా కోర్టు చిఫ్ జడ్జిగా, రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా పని చేశారు. ఆ తర్వాత రాష్ట్ర హై కోర్టు జడ్జిగా నియమితులయ్యారు. గిరిజా ప్రియదర్శిని మృతిపట్ల తోటి జడ్జిలు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

## మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి వాతావరణం నెలకొల్పాలి: సీతక్క



/హైదరాబాద్,మే 04: భద్రతాదళాల దాడులతో కర్రెగుట్టల్లోని ఆదివాసీలు బయటకు రావడం లేదని మంత్రి సీతక్క తెలిపారు. ఆపరేషన్ కగార్ పై సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అడవుల్లోకి వెళ్లొద్దని చెప్పడంతో ఆదివాసీలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి వాతావరణం నెలకొల్పాలని సూచించారు. మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక రాజకీయ సమస్యగా పరిగణించాలని సీతక్క పేర్కొన్నారు.

## 16న అమెరికాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

/హైదరాబాద్,మే 04: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు.



తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎమ్మెల్సీ కవిత - అనిల్ దంపతులు ఈ నెల 16వ తేదీన అమెరికాకు బయలుదేరనున్నారు. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. అయితే, ఈ విదేశీ పర్యటనకు ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు అనుమతిస్తూ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.

## పార్టీ తప్పిదాలకు నాది బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

సిక్కుసోదరులతో ఆయన ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం సంబంధిత ఇష్టాగోష్టి వీడియో యూట్యూబ్‌లో విడుదల అయింది.పార్టీకి ఘన చరిత్ర ఉంది అయితే జరిగిన తప్పులకు ఇప్పుడు బాధ్యత వహించడం కూడా తనకు సంతోషం కల్గిస్తోందని వివరించారు. కేవలం సారీ చెప్పడం కాదు, ఇకపై ఇటువంటివి జరగకుండా చూడ టం తన కర్తవ్యం అన్నారు. ఇప్పుడు సిక్కు సామా జిక వర్గంతో కాంగ్రెస్ సయోధ్యకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? అని సిక్కు సోదరుడు ఒక్కరు రాహుల్‌ను ఈ సందర్భంగా నిలదీశారు.పార్టీకి సంబంధించి 1984 ఘటనలు మాయని మచ్చలే అని అంగీకరిస్తున్నారా? అని కూడా ప్రశ్నించారు. దీనికి రాహుల్ అవునని వినయంగా బదులిచ్చారు. తలపాగాల విషయం, సిక్కుల ఇతర సమస్యల గురించి కూడా చర్చాగోష్టిలో ప్రస్తావన వచ్చింది. సిక్కులు కానీ ఇతర మతస్థులు కానీ తమ మతాచారాల పాటింపు విషయంలో ఎటువంటి భయాలు పెట్టుకోకుండా ఉండాలి.ఈ విధంగా చేయాల్సిన గురుతర బాధ్యత అధికార యంత్రాంగం , శాసించే పాలక పక్షంపై ఉంటుందని రాహుల్ స్పష్టం చేశారు. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధించిన విషయం. తనకు సంబంధించి తమ పార్టీ ద్వారా అనూహ్య పరిస్థితుల్లో జరిగిన తప్పిదాలపై బాధ్యత తీసుకోవడం, ఇక ముందు ఇటువంటివి జరగకుండా చూడటం అని రాహుల్ బదులిచ్చారు. తాను పలుసార్లు సిక్కుల పవిత్ర మత స్థలి అమృత్‌సర్ స్వర్ణ దేవాలయానికి వెళ్లానని, అక్కడి పెద్దల ఆశీస్సులు తీసుకున్నానని వారితో ఇప్పుడు తనకు పార్టీకి సాదర సహోదర బంధం ఉందని వెల్లడించారు.

## మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి,ఇసుక పేరుకు పోవడంతో నీటి సామర్థ్యం తగ్గి పోయిందన్నారు.ఆరు దశాబ్దాలుగా పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టెల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నారుఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి.యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందన్నారు.కునేరు నుండి పాలేరు రిజర్వాయర్ కు వరద కాలువ ద్వారా పది టి.యం.సి ల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తద్వరా పాలేరు వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలానికి నీరు అందించ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. **కళ్యాణలక్ష్మి/షాధి ముబారక్ చెక్కుల పంపిణీ...**కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు విధిగా భాగస్వామ్యం కావాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.తన జీవితాన్ని ప్రజా జీవితానికి అంకితం చేసి నిబద్ధత, నిజాయితీతో పారదర్శకంగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడుతున్నానని ఆయన అన్నారు.హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ/షాధి ముబారక్ పథకంలో భాగంగా రెండు కోట్ల ముప్పయి లక్షల రూపాయల చెక్ లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూమహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.మహిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీలేని రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు వీలుగా ఇక్కడ ఐ.టి.ఐ తో పాటు అడ్వాన్స్ ట్రెనింగ్ సెంటర్ ను నెలకొల్పినట్లు ఆయన వివరించారు.

## మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్ : బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

మావోయి స్టులను నిషేధించిందే కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్ అన్నారు. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులన్నారు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదన్నారు. **కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం..** దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమన్నారు. దీనిపై కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణనకు పొంతనే ఉండదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది.. బీసీల జనాభాను తగ్గించి చూపారన్నారు. **కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు..**తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోందన్నారు. దొడ్డి దారిన అసత్యపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రూ.4000 పింఛన్ వెంటనే అమలు చేయాలన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అందించాలన్నారు. రైతు భరోసా రూ.15వేలకు పెంచాలి. హామీల అమలు కోసం బీజేపీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. **పాస్ పోర్టు లేని విదేశీయులను పంపిస్తున్నాం..** పాస్ పోర్టు లేని రోహింగ్యాలను గుర్తించి వెనక్కి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. పాకిస్తానీలు వారి దేశం వెళ్లేందుకు సమయం ఇచ్చామన్నారు. **కాళేశ్వరంపై నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు..** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తప్పిదాలు జరిగాయని నివేదిక వచ్చినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. పరస్పరం సహకారం అందించుకోవడం వారికి అలవాటు. ప్రజల పక్షాన పోరాడేది ఒక్క బీజేపీ మాత్రమేనని బండి సంజయ్ అన్నారు.

## భారత్ పై దాడి చేయాలంటే... వంద సార్లు ఆలోచించేలా చర్యలుండాలి : అసదుద్దీన్

/హైదరాబాద్,మే 04:భారత్‌పై దాడి చేయాలంటే వంద సార్లు ఆలోచించేలా పాకిస్థాన్‌పై చర్యలుండాలని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. బీహార్ పర్యటనలో ఉన్న అసదుద్దీన్ ఆదివారం ఈస్ట్ చంపారన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన అసదుద్దీన్ ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చినందుకు పాక్ పై భారత్ దీటుగా సమాధానం ఇవ్వాలని, ఈ విషయంలో ప్రధాని మోడీ గట్టి చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉగ్రదాడిపై పాక్ సిగ్గులేకుండా ఆధారాలు అడుగుతోందని, గతంలో వైమానిక దళ స్థావరంపై దాడి చేసినప్పుడు ఆధారాలు చూపిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. పాకిస్థాన్ తన దేశం నుంచి ఉగ్రవాదులు వచ్చి భారత ప్రజలను చంపుతారని ఎప్పటికీ అంగీకరించదని, భారత్ ను శాంతియుతంగా జీవించనివ్వదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పహల్గాం ఉగ్రదాడి విషయంలో




రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు.ఉగ్రదాడిలో తన భర్త ప్రాణాలు కోల్పోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ భార్య హిమాన్షి హిందూ-ముస్లిం విషాన్ని వ్యాప్తి చేసేవారికి చక్కని సందేశం ఇచ్చారని తెలిపారు. ఆమె తన భర్తను కోల్పోయానని, కాని ముస్లింలు, కాశ్మీరీలపై హింసను కోరుకోవడం లేదని చెప్పిందని అన్నారు. ఆమె మాటలు భారత ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. దేశాన్ని ఐక్యంగా ఉంచడం కోసం ద్వేషాన్ని కాదు, ప్రేమ, శాంతిని పెంపొందించాలని సూచించారు. భారత్ లో విషాన్ని వ్యాప్తి చేస్తున్న వారు పాకిస్థాన్ ముఖాల్లో చిరునవ్వులు తెస్తున్నారని గుర్తుంచుకోవాలని, ఆ క్రూరమైన వ్యక్తుల ముఖాల్లో చిరునవ్వులు తుడిచేయాలని తాను కోరుకుంటున్నట్లు ఓవైసీ అన్నారు.

## కాలనాగులా కాటేస్తున్న కాంగ్రెస్ : వై సతీష్ రెడ్డి



/హైదరాబాద్,మే 04: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి తెలంగాణ రెయిజింగ్ అంటూ పబ్లిసిటీ చేసుకుంటూ రాష్ట్రాన్ని మాత్రం తిరోగమన దిశలో తీసుకెళ్తున్నారు అని రెడ్కో మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగమే దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు. సాధారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విద్యుత్ వినియోగం ఏటా 10 నుంచి 20 శాతం పెరుగుతూ పోతుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో అలాగే పెరుగుతూ పోయింది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. విద్యుత్ వినియోగం నానాటికి తగ్గుతూ పోతోంది. 2024తో పోలిసతే 2025లో భారీగా విద్యుత్ వినియోగం తగ్గింది. 2024 మే 1న 10,879 మెగావాట్ల వినియోగం జరిగితే 2025 మే 1 న 9,811 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. అంటే 1068 మెగావాట్లు తగ్గింది అని సతీష్ రెడ్డి పేర్కొన్నారు.ఇక గతేడాది మే 2 న 10,218 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగితే ఈ ఏడాది అది 9877 మెగావాట్లకు పడిపోయింది. అంటే 341 మెగావాట్లు తగ్గం. గతేడాది మే 3న 9,290 మెగవాట్ల విద్యుత్ వినియోగించగా.. ఈ సారి అది 8510 మెగవాట్లకు పడిపోయింది. అంటే 780 మెగావాట్లు తగ్గింది. ఇలా రోజు రోజుకు విద్యుత్ వినియోగం తగ్గుతూ పోతోంది. కాంగ్రెస్ విధానాలతో కొత్త పరిశ్రమలు రావడం లేదు. కాంగ్రెస్ కమీషన్ల కక్కుర్తితో ఉన్న కంపెనీలు కూడా మనుగడ సాగించే పరిస్థితి లేకుండా పోయింది. కరెంటు కోతలు మొదలయ్యాయి. నిర్మాణ రంగం పూర్తిగా కుప్పకూలిపోయింది. హైడ్రా దెబ్బకు రియల్ ఎస్టేట్‌తో సహా నిర్మాణ రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయింది. కొత్త ప్రాజెక్టులు మొదలు పెట్టాలంటే రియల్టర్లు వాటిని కొనాలంటే ప్రజలు బయపడే పరిస్థితి తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుసంక్షేమ పథకాలను బందుపెట్టి.. వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసింది. దీంతో మళ్లీ పొలాలు బీడుబారుతున్నాయి

## మాతాశిశు ఆరోగ్య గొడుగులు - మంత్రసానులు

(05 మే "అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం" సందర్భంగా) స్థాయి నుంచి శిశు జననం వరకు అనంతర మాతాశిశు సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణలో మంత్రసానుల పాత్ర అనన్య సామాన్యం. నవజాత శిశువు, బిడ్డకు జన్మనిచ్చిన తల్లి ఆరోగ్య సంరక్షణ మాత్రమే తన ఏకైక లక్ష్యం అని నమ్ముతూ, తల్లి బిడ్డకు ఆరోగ్య గొడుగులు పట్టడం ఆమెకు మాత్రమే సాధ్యం. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవ వేదన/సునాయాస ప్రసవం/ ప్రసవానంతర మాతాశిశు సురక్ష తన భుజాన వేసుకొని రేపటి ఆరోగ్యకర సమాజానికి నేడు తన నైపుణ్యాలతో పునాదులు వేస్తున్నది మంత్రసాని లేదా మిడ్‌వైఫ్. మిడ్‌వైఫరీ కోర్సును పూర్తి చేసుకొని, అర్హతను సాధించి, తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మంత్రసానుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, పౌర సమాజం పక్షాన వారికి కృతజ్ఞతలు తెలియజేయడం పౌరులుగా మన కనీస బాధ్యత అని అవగాహన పరచడానికి ప్రతి ఏట 05 మే రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది మిడ్‌వైఫ్"ను పాటించనట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం-2025 ఇతివృత్తం: ప్రకృతి విపత్తులు, సంక్షోభాలు, యుద్ధాలు, వాతావరణ ప్రతికూల మార్పులు పెరుగుతున్న వేళ మహిళలు, శిశువులు, పిల్లల ఆరోగ్య భద్రత గాల్లో దీపం అవుతున్నది. లింగ అసమానతలు, లైంగిక వేధింపులు, లింగ ఆధార హింసలు పెరుగుతున్న వేళ వారి శ్రేయస్సు/ మనుగడ ప్రశ్నార్థకం అవుతున్నది. ఈ సంధి కాలంలో మాతాశిశు ఆరోగ్య సురక్ష తన కర్తవ్యం అంటూ సేవలు అందిస్తున్న మంత్రసానుల ప్రాధాన్యాన్ని వ్యక్తం చేసే విధంగా 2025 అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవ ఇతివృత్తంగా "మంత్రసానులు : ప్రతి సంక్షోభంలోనూ అత్యంత కీలకం (మిడ్‌వైఫ్స్ : క్రిటికల్ ఎట్ ఎవ్రీ క్రయసిస్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. మంత్రసానులు దాదాపు 90% వరకు లైంగిక, పునరుత్పత్తి, మాతృ సంబంధ, నవజాత శిశువు, కౌమార ఆరోగ్య సేవలను నిస్వార్థంగా అందిస్తున్నది. అందుబాటులో ఉన్న కనీస వసతులతో సురక్షిత శిశు జననం, జనన పూర్వ సంరక్షణ, ప్రసవానంతర సేవలు, గర్భ నిరోధక, అబార్షన్ కేర్, మాతా సురక్ష లాంటి అమూల్య సేవలను అందిస్తున్నారు మంత్రసానులు. వీటితో పాటు రొమ్ముపాలు పట్టించడం, నవజాత శిశువుకు అనుక్షణరోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ భద్రత, తల్లులకు చక్కటి పోషకాహారాన్ని అందించడం, పౌర సమాజాన్ని మాతాశిశు సురక్ష పట్ల అవగాహన కల్పించడం, గర్భిణి స్త్రీల తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రచారం చేయడం, పిల్లల/శిశువుల పోషణలో మెలకువలు వివరించడం లాంటి అమూల్య సేవలను అందిస్తున్నారు మంత్రసానులు. విధి నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలను ప్రదర్శిస్తున్న మిడ్‌వైఫ్స్ సేవలు అనితరసాధ్యం, అభినందనీయం. మన సమీప మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మంత్రసానులను కలిగి అభినందనలు తెలియజేద్దాం. **డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

## ములుగు ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాం.

**గ్రామ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాం. హైటెక్ తరహాలో ఆరు నెలలో బస్టాండ్ ఏర్పాటు చేయడానికి చర్యలు. ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా పాలన కొనసాగింపు. రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ములుగు జిల్లా కేంద్రంలో 4.80 కోట్లతో నూతన ఆర్టీసీ బస్ స్టేషన్ కి శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క..**





**ములుగు జిల్లా.** ములుగు జిల్లా ప్రజల దశాబ్దాల కళ జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుతో నెరవేర్చబోతున్నామని, హైటెక్ తరహాలో నూతన బస్టాండ్ ను ఆరు నెలల లోపు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో , రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. జిల్లాకు చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు భారీ ర్యాలీగా జిల్లా కేంద్రానికి చేరుకోగా అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా పాలన ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని, తాము ఇచ్చిన హామీలను కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ 1989 లో నిర్మించగా ప్రస్తుతం బస్టాండ్ పరిస్థితి బాగాలేదని సోదరీమణి సీతక్క తెలుపగానే నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించామని, మంగపేట మండలంలో 50 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి అవుతున్నాయని అన్నారు. రానున్న రోజులలో మంగపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండును ప్రారంభించడమే కాకుండా ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఏడు కోట్ల రూపాయలతో చేపట్టనున్న బస్ డిపో పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రేమనగర్ వద్ద గిరిజన యూనివర్సిటీ, సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, వైద్య కళాశాల ఉన్న కారణంగా ఎకరం స్థలంలో 45 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మహిళలను ఆర్థికంగా బలోపితం చేయడానికి మహిళా సంఘాల వారిచే 600 బస్సులను కొనుగోలు చేసి బస్సు యజమానులుగా చేశామని, ములుగులో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టిన ప్రగతిని ప్రతినెల అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో తాము కుల గణన చేయడంతోనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగనన చేయడానికి ముందుకు వచ్చిందని, దీనిపై కేంద్ర మంత్రులు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ములుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి సీతక్క చొరవ చూపడం అర్పించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతం ఒకప్పుడు గ్రామీణ ప్రాంతంగా అనంతరం మండల ప్రాంతంగా జిల్లా ప్రాంతంగా ఏర్పడిన అనంతరం ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా ప్రభుత్వం గెజిటెడ్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ములుగు జిల్లాలో పలు ప్రాంతాలలో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు చేయడానికి నిధులు కేటాయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి నేడు రాష్ట్రంలో బీసీల పాలిట దేవుడు గా మారి 42 శాతం రిజర్వేషన్ సాధించడం గొప్ప విషయమని, జిల్లా కేంద్రాన్ని రోల్ మాడల్ గా తీర్చిదిద్దడానికి రానున్న రోజులలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ములుగు ప్రాంతం పర్యాటక ప్రాంతంగా మారడంతో ఎలాంటి పనులకైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నిధులు కేటాయిస్తున్నారని, మిస్ వరల్డ్ కార్యక్రమంలో భాగంగా సుందరిమణులు రామప్పను సందర్శించనున్న దృశ్య ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. నూతన బస్టాండు నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, డిప్యూటీ ఆర్ ఎం ఓ భాను కిరణ్, ఆర్డీవో వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్లు జ్యోత్స్న, రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి కృషి





**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- హాజరైన ఎమ్మెల్సీ సి.అంజి రెడ్డి**

**పటాన్ చెరు :** ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందని, నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పటాన్ చెరు పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి తోపాటు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులను వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కులం అంటేనే బలమని, వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్లిళ్లకు, మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కులంలోనూ వర్గాలు సహజమని, అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, ఆదర్శ్ రెడ్డి, నర్రా బిక్షపతి, సంఘం నూతన అధ్యక్షులు బోజయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు నర్ర రామారావు, ప్రచార కార్యదర్శిపవన్‌కుమార్,సంఘంసభ్యులుపాల్గొన్నారు.

## అన్ని విధాలుగా ఆదుకుంటాం




**హనుమకొండ జిల్లా.** హసన్పర్తి మండల పరిధి లోని మడిపల్లి గ్రామానికి చెందిన చింత కరుణాకర్ గారి కుమారుడు చింత యశ్వంత్ గత 2 నెల్ల క్రితం ప్రమాదవశాత్తు వేడి నీళ్లు పడి ఆస్పత్రి లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....ఎమ్మెల్యే గారి వెంట ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి



మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిర్ర సుమలత - విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, మండల, గ్రామ స్థాయి నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సరికొత్త యాప్‌ను తీసుకురాబోతున్న ఎన్నికల కమిషన్.. ఇకపై ఆ యాప్స్ అన్నీ బంద్..!




కేంద్ర ఎన్నికల సంఘం కోట్లాది మంది ఓటర్లు, ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల కోసం సరికొత్త యాప్‌ని తీసుకురాబోతున్నది. త్వరలోనే ఈసీఐనెట్ సింగిల్ ప్లాట్‌ఫామ్ యాప్‌ను ప్రారంభించనున్నది. దాంతో ఎన్నికలకు సంబంధించిన సేవలన్నీ ఒకే చోటకు రానున్నాయి. ఎన్నికల కమిషన్‌కు ప్రస్తుతం 40 వేర్వేరు యాప్స్ ఉన్నాయి. కొత్త యాప్‌తో అన్ని సేవలు ఒకే యాప్‌లోకి రానున్నది. ఈసీఐనెట్ యాప్ ప్రత్యేకంగా మెరుగైన యూజర్ ఇంటర్‌ఫేస్, సరళమైన యూజర్ అనుభవం రూపొందించింది. యాప్ సహాయంతో ఓటర్లు, ఎన్నికలు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని అంతా ఎలాంటి ఇబ్బంది లేకుండా యాక్సెస్ చేసుకునే వీలుండనున్నది. ఇకపై మళ్లీ వేర్వేరు యాప్స్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాల్సి అవసరం ఉండదు. ఆయా యాప్స్ పాస్‌వర్డ్‌లను సైతం గుర్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఇప్పుడు పూర్తి సమాచారం మొబైల్, డెస్క్‌టాప్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ ఆధునిక ప్లాట్‌ఫామ్‌ను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి ఆధ్వర్యంలో సీఈవోల సమావేశంలో యాప్‌పై చర్చించారు. ఈసీఐనెట్ ద్వారా యూజర్లు మొబైల్, డెస్క్‌టాప్ ద్వారా ముఖ్యమైన ఎన్నికల సమాచారాన్ని యాక్సెస్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ప్రత్యేక విషయం ఏమిటంటే ఈ యాప్‌లో అప్‌లోడ్ చేయబడిన మొత్తం సమాచారాన్ని అధీకృత ఎన్నికల అధికారులు మాత్రమే నమోదు చేస్తారు. ఎన్నికల కమిషన్ ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, ఓటరు టర్నౌట్ యాప్, సీవిజిల్, సువిధ 2.0, ఈఎస్ఎంఎస్, సక్షమ్, కేవైసీ యాప్ తదితర కీలకమైన యాప్స్ ఈసీఐనెట్‌లో విలీనం కానున్నాయిఈ యాప్‌లను ఇప్పటివరకు 5.5 కోట్ల మందికిపైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈసీఐనెట్ 100కోట్లకుపైగా ఓటర్లతో పాటు 10.5లక్షల బూత్ లెవల్ అధికారులు, 15 లక్షలకు పైగా రాజకీయ ఏజెంట్లు, 45 లక్షలకుపైగా పోలింగ్ అధికారులు, 15,597 అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 4,123 ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, దేశవ్యాప్తంగా 767 జిల్లా ఎన్నికల అధికారులు ఈ యాప్‌తో అనుసంధానమవుతారు. యాప్ కార్యాచరణ, వాడుకలో సౌలభ్యం, సైబర్ భద్రత విషయంలో కఠినమైన టెస్టులు జరుగుతున్నాయి. 36 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల సీఈవోలు, 676 డీఈఓలు, 4,123 ఈఆర్‌వోలతో సంప్రదించాక ఈ యాప్‌ని అభివృద్ధి చేస్తున్నది.

## ఘనంగా బైండ్ల కుమార్ జన్మదిన వేడుకలు





**పటాన్ చెరు :** బీజేపీ సీనియర్ నాయకులు, సెంట్రల్ టెలికాం బోర్డ్ మెంబర్ బైండ్ల కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం పటాన్ చెరులోని తన నివాసంలో ఘనంగా జరిగాయి. బంధుమిత్రులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మధ్య బైండ్ల కుమార్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు

## ఎయిర్ చీఫ్ మార్షల్‌తో ప్రధాని భేట

**పహల్గాం :** ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ సైనికాధికారులతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం



ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ తో ప్రధాని భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే శనివారం భారత నౌకాదళాధిపతి, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానితో సమావేశమయ్యారు. ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు సింధూ జలాల పంపిణీని ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ప్రకటించారు. దాడి చేయాల్సిన లక్ష్యాలు, దాడి సమయం త్రివిధ దళాలే నిర్ణయిస్తాయని తెలిపారు. గత శుక్రవారం యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత వాయుసేన పాకిస్థాన్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫేల్ యుద్ధ విమానాలు, ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఏఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.

### ఈ పోస్టల్ స్కీమ్స్‌లో చేరడం

## ఇక మరింత సులువు..

### డిజిటల్ పద్ధతిలో ఖాతా తెరిచే సదుపాయం

పోస్టాఫీసు సేవింగ్స్ ఖాతా తెరవడానికి తపాలాశాఖ ఈ ఏడాది జనవరి నుంచి ఆధార్ బేస్డ్ ఈ-కేవైసీ విధానాన్ని అనుసరిస్తోంది. ఏప్రిల్ 24 నుంచి దీన్ని మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ టైమ్ డిపాజిట్ , కిసాన్ వికాస్ పత్ర నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ లాంటి పాపులర్ పథకాలకు విస్తరించింది. ఈ మేరకు తాజాగా ఓ సర్క్యులర్ జారీ చేసింది. పోస్టాఫీస్ కార్యాలయాల్లో ఆయా ఖాతాలన్నీ ఆధార్ ఈకేవైసీ సాయంతో సులువుగా తెరవవచ్చని పేర్కొన్నది. పైన పేర్కొన్న పోస్టాఫీస్ ఖాతాల్లో ఏదైనా తెరవాలంటే ఇప్పుడు డిపాజిట్ వోచర్, ఫిజికల్ ఫారాలు నింపాల్సి ఉంటుంది. ఇక నుంచి ఆ అవసరం ఉండదు. పూర్తిగా డిజిటల్ విధానంలో ఖాతా తెరువనున్నారు. అయితే కొత్తపద్ధతితోపాటు పాత పద్ధతిని కూడా అందుబాటులో ఉంచనున్నారు. కావాలనుకున్న వాళ్లు పేపర్ వర్క్‌తో కూడా ఖాతాను తెరవచ్చు. డిజిటల్ పద్ధతిలో ఖాతా తెరవడానికి వెళ్లినప్పుడు పోస్టల్ అసిస్టెంట్ తొలుత డిపాజిటర్ నుంచి బయోమెట్రిక్ వివరాలు సేకరిస్తారు. తర్వాత పేరు, స్కీమ్ టైప్, డిపాజిట్ మొత్తం లాంటి వివరాలు నమోదు చేస్తారు. వివరాలన్నీ ధ్రువీకరించుకున్నాక తుది సబ్మిషన్ కోసం మరోసారి ఖాతాదారు నుంచి బయోమెట్రిక్ వివరాలు సేకరిస్తారు. దాంతో లావాదేవీ పూర్తవుతుంది. డిపాజిట్‌ఫిజికల్ ఫారాలు నింపాల్సి ఉంటుంది. కొత్తపద్ధతి తోపాటు పాత పద్ధతిని కూడా అందుబాటులో ఉంచనున్నారు. కావాలనుకున్న వాళ్లు పేపర్ వర్క్‌తో కూడా ఖాతాను తెరవచ్చు. డిజిటల్ పద్ధతిలో ఖాతా తెరవడానికి వెళ్లినప్పుడు పోస్టల్ అసిస్టెంట్ తొలుత డిపాజిటర్ నుంచి బయోమెట్రిక్ ఫారం నింపాల్సిన అవసరం రాదు. వివరాల నమోదు ప్రక్రియలో ఆధార్‌లోని తొలి 8 నంబర్లను పోస్టల్ సిబ్బంది మాస్క్ చేస్తారు.

## ఎస్‌జీబీ ఇన్వెస్టర్లకు జాక్‌పాట్..

### పసిడి బాండ్లపై 221 శాతం రాబడి

**న్యూఢిల్లీ, :** గోల్డ్ బాండ్ ఇన్వెస్టర్లకు జాక్‌పాట్ తగిలింది. ఎనిమిదేండ్ల క్రితం సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)లో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు నిజంగానే సువర్ణావకాశం వచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 2017-18 సిరీస్ 1 ఎస్‌జీబీల కోసం తుది ధరను తాజాగా ప్రకటించింది. దీంతో వీటిని కొన్నవారికి ఏకంగా 221 శాతానికిపైగా లాభాలు దక్కుతున్నాయి. ఇదీ సంగతి..2017 మే నెలలో ఎస్‌జీబీ 2017-18 సిరీస్ 1 వచ్చింది. లభించాయి. అయితే ఈ బాండ్ల కాలవ్యవధి 8 ఏండ్లు పూర్తవడంతో ప్రస్తుతం ఇవి మెచ్యూరిటీకి నాడు కొన్న ధరతో చూస్తే ఒక్క గ్రాముపై మదుపరులకు రూ.6,535 లాభం దక్కుతున్నది. సూచిస్తున్నది. వార్షిక వడ్డీ 2.5 శాతం ఆదాయాన్నీ కలుపుకొంటే లాభాలు మరింతగా పెరుగుతున్నాయి. ఇంకా చెప్పాలంటే అప్పట్లో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టినవారికి ఇప్పుడు రూ.3 లక్షలకుపైగానే చేతికొస్తున్నాయి. బంగారం ధరలు పరుగులు పెడుతుండటంతో మదుపరులకు పెద్ద ఎత్తున లాభాలు వస్తున్నాయి. గత నెల 22న మునుపెన్నడూ లేనివిధంగా లక్ష రూపాయల మార్కును దాటి తులం రూ.1,01,600 పలికిన విషయం తెలిసిందే. ఇది గోల్డ్ బాండ్ ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపించింది.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బాలెంల డంపింగ్ యార్డ్ సమీపంలో 1 కేజీ గంజాయితో పట్టుబడిన ఇద్దరు యువకులు రిమాండ్



**సూర్యాపేట జిల్లా :** సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి బాలెంల శివారు మున్సిపాలిటీ డంప్ యార్డ్ ఎదురుగా గల మామిళ్లపల్లి నిర్మల సమాధి దగ్గర 1 కేజీ గంజాయి తో పట్టుబడ్డ1) బాషానాయక్ తండా కి చెందిన అక్కినపల్లి సాయికిరణ్, 23 సం.లు మరియు 2) సూర్యాపేట టౌన్ కి చెందిన కలిమిత్తు శ్రీకాంత్ ఏ సాయి , 25 సం.లుసూర్యాపేట జిల్లా ఎస్పి శ్రీ నరసింహ ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు ఇట్టి కేసు విషయంలో వెంటనే స్పందించిన డి.ఎస్.పి. కె. పార్థ సారథి పర్యవేక్షణలో రూరల్ సి.ఐ.రాజశేఖర్, రూరల్ ఎస్.ఐ. బాలునాయక్, ఆత్మకూరు ఎస్.ఐ. శ్రీకాంత్ వారి సిబ్బంది. పైన తెలిపిన నిందితులను పట్టుకొని వారి నుండి 1 గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించనైనది, ఇట్టి గంజాయి ని నిందితులు ఒడిస్సా బోర్డర్ నుండి తీసుకొచ్చారు, దీని విలువ సుమారుగా 10 వేలు రూపాయలు ఉంటుంది గంజాయి అమ్మిన, తరలించిన, సేవించినా కఠిన మైన చర్యలు ఉంటాయని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని డి ఎస్పీ తెలిపారు.

# బండి సంజయ్ మావోయిస్టులతో చర్చలు జరపడం అనడం సమంజసం కాదు

**సామాజిక ఉద్యమకారుడు కొరిమి వెంకటస్వామి**



**శంకరపట్నం / మే 4** 'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ నాయకుడు కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ 'ఆపరేషన్ కగార్'ను చేపట్టిందని అనడం సమంజసం కాదని సామాజిక ఉద్యమకారుడు కొరిమి వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శంకరపట్నం మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వెంకటస్వామి మాట్లాడుతూ'ఆపరేషన్ కగార్' పేరిట అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసింది అన్నారు.వేలాది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నారని ఆయన అన్నారు.నిర్దాక్షిణ్యంగా ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురుటేర్లను పారిస్తున్నది ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట,ఉండడానికి ఇల్లు,వైద్యం,విద్య, ఉన్నట్లయితే ఎందుకు చేతులు కలుపుతారని ఆయన తెలిపారు. దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పా లని,ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్,టిఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలు మద్దతు ఇస్తున్నప్పటికీ బిజెపి మాత్రమే వ్యతిరేకించడం సరైంది కాదని ఆయన తెలిపారు.రాజకీయ దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక,ఆర్థిక,రాజకీయ వివక్షే దానికి కారణమని వెంకటస్వామి తెలిపారు.

# నీటి సామర్థ్యం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం.





**కోదాడ...** జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు నాగార్జున సాగర్,ఎస్.ఆర్.ఎస్.పి లలో పేరుకు పోయిన మట్టి,ఇసుక ఆరు దశాబ్దాలుగా పూడికతీత చేపట్టక పోవడంతో తగ్గిన నీటి లభ్యత మునేరు నుండి వరద కాలువ ద్వారా పాలేరుకు 10 టి.యం. సి ల నీరు పాలేరు నుండి ఎత్తిపోతల పథకం ద్వారా మోతె మండలానికి నీరు టెల్ ఎండ్ భూములకు నిరందించేందుకు సన్నాహాలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.నీటి సామర్థ్యం పెంచేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందని ఆయన వెల్లడించారు.జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారుఆదివారం ఉదయం కోదాడ నియోజకవర్గ కేంద్రంలోనీ స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ క్యాంప్ కార్యాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్, నీటిపారుదల శాఖ సి.ఇ రమేశ్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జునసాగర్,శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి,ఇసుక పేరుకు పోవడంతో నీటి సామర్థ్యం తగ్గి పోయిందన్నారు.ఆరు దశాబ్దాలుగా పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టెల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నారుఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి.యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందన్నారు.మునేరు నుండి పాలేరు రిజర్వాయర్ కు వరద కాలువ ద్వారా పది టి.యం.సి ల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తద్వారా పాలేరు వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలానికి నీరు అందించ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకి తీసుకొనిరావాలి.

**రిజిస్టర్ లను పరిశీలించిన.పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహాన్**



**కోదాడ.** రైతులు కొనుగోలు కేంద్రాలకి ధాన్యం తరలించ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహాన్ అన్నారు.ఆదివారం బాలాజీనగర్ పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని, ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే చిలుకూరు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహాన్ సందర్శించారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ కమిషనర్ మాట్లాడుతూ ధాన్యం లో తాలు, గడ్డి లేకుండా తేమ శాతం 17 ఉండేలా నాణ్యమైన వడ్లు తీసుకొస్తే వెంటనే కాంటా వేసి మిల్లులకి తరలించటం జరుగుతుందని తెలిపారు. బాలాజీనగర్ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం లోని గోపతి శ్రీనివాస్ ధాన్యం తేమ శాతం పరిశీలించగా వడ్ల నాణ్యత బాగుందని అభినందించి శాల్వా తో సన్మానించి రైతులందరు ఇలాగే నాణ్యమైన ధాన్యం తీసుకొస్తే పేదవారికి సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి వారి ఆకలి తీర్చవచ్చు అని తెలిపారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగానే వారికి సీరియల్ నెంబర్ ఇవ్వాలని ఆ సీరియల్ ప్రకారమే కాంటా వేసి మిల్లులకి తరలించాలని తెలిపారు.గన్ని సంచులు, లారీల సమస్య, హమాలీ ల కొరత ఉన్నదా అని నిర్వాహకులని అడగగా లారీలు, హమాలీలు, గన్ని సంచుల సమస్య లేదని కమిషనర్ కి తెలిపారు.తదుపరి రికార్డులను పరిశీలించి బాలాజీ నగర్ పి ఎ సి ఎస్ నుండి 5000 క్వింటాలు, చిలుకూరు ఐకేపీ కొనుగోలు కేంద్రం నుండి 6052 క్వింటాలు మిల్లులకి తరలించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి రాంబాబు,ఆర్డీఓ సూర్యనారాయణ డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, తహసీల్దార్ వాజీద్ అలీ,డి సి ఓ పద్మ, ఎపిడి సురేష్, పి ఎ సి ఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ నరేష్, డైరెక్టర్ ప్రభాకర్,సి ఈ ఓ మంద వెంకటేశ్వర్లు,ఎంపిడిఓ గిరిబాబు, డి టి సి ఎస్ రాంరెడ్డి,ఎ ఈ ఓ అనూష, సెంటర్ ఇంచార్జి స్వరూప, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ తెలంగాణ జిల్లాల్లో వడగళ్ల వానలు పడే ఛాన్స్ 13 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!



**హైదరాబాద్,** తెలంగాణలో రాగల నాలుగురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాల్లో వడగండ్ల వానలు, మరికొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంటుందని తెలిపింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, వడగండ్ల వానలు కురుస్తాయని పేర్కొంది.జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వచే అవకాశం ఉందని పేర్కొంది. దాంతో ఆయా జిల్లాలకు హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్‌ని జారీ చేసింది. అలాగే, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయంటూ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలో ఉరుములు, మెరుపులు వానలు కురుస్తాయని తెలిపింది.ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ని జారీ చేసింది ఐఎండీ హైదరాబాద్. అలాగే, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఈ నెల 6, 7 తేదీల్లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ, వరంగల్ జిల్లాలతో పాటు సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు పడుతాయని వాతావరణశాఖ వివరించింది.

# పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను

**పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహా ఐపీఎస్**





**సూర్యాపేట జిల్లా** నీట్ (యూజీ) పరీక్షల సందర్భంగా దురాజూపల్లి, ఇమాంపేట వద్ద ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, తెలంగాణ రెసిడెన్షియల్ మహిళా కళాశాలల నందు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు" తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించామని చెప్పారు.ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పి నాగేశ్వరరావు గారు, సూర్యాపేట %=ఙూ%, సూర్యాపేట డివిజన్ డిఎస్పి పార్థసారథి గారు, చివ్వేంల ఎమ్మార్వో కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, పరీక్ష నిర్వహణ అధికారులు ఉన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**పరిగి :** పరిగి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండల కేంద్రాలలో గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శు భాకాంక్షలు తెలియజేసిన పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి,ఇట్టి వివాహ కార్యక్రమంలో దోమ మాజీ జడ్పీటీసీ నాగి రెడ్డి,పరిగి మండల అద్యక్షులు ఆంజనేయు లు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం,దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజి రెడ్డి,మాజీ కౌన్సిలర్ తాహేర్,సంతోష్ మాజీ సర్పంచ్ కోమటి బాయి,శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో – మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిపరిగి : పట్టణంలోని కోడంగల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొని వారి ఫోటోకి పూలమాల వేసి శు భాకాంక్షలు తెలిపిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్ కుమార్, పరిగి మండల అద్యక్షులు ఆంజనేయులు,పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,రాపోలు మాజీ ఎంపీటీసీ రవి కుమార్, మిట్టకొడూరు మాజీ ఎంపీటీసీ మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి సర్కార్ కృషి

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**శంకరపట్నం/ మే 4** మత్స్యకారుల సంక్షేమం, ముదిరాజుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆదివారం దిగువ మానేరు డ్యామ్ (ఎల్.ఎం.డి) తీర ప్రాంతానికి ఉదయం నడకకు వెళ్లినప్పుడుమత్స్యకారులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా మత్స్యకారుల రోజువారీ దినచర్య, చేపలవేట,అమ్మకాలు కు టుంబ పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలు, చేపలు పడుతున్నప్పుడు తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర విషయాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. చేపల పెంపకం కోసం ప్రభుత్వం జలాశయాలు, చెరువుల్లో చేప పిల్లల్ని వదలడం జరిగిందన్నారు.జల ఆశయాలు చెరువులు కుంటల్లో నీరు ఉండడం వల్ల చేపల సంపద పెరిగిందని ఆయన చెప్పారు. ఆదాయం పెంచుకునే మార్గం మెండుగా ఉన్న చేపల పెంపకంపై మత్స్యకారులు దృష్టి సారించాలని ఆయనకు కోరారు.అలాగే వివిధ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా మత్స్యకారులు లబ్ధి పొందాలని ఆయన సూచించారు.గత ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆరోపించారు.గత ప్రభుత్వం పథకాల పేరిట రాష్ట్ర ఖజానను కొల్ల గొట్టిందని, గత పాలకులు చేసిన అప్పులు తీర్చేందుకు తిరిగి అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ వారి సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతున్నదని ఎమ్మెల్యే వివరించారు.

# సాహితీ సమ్మేళనం శీర్షిక



**యాదాద్రి భువనగిరి** ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!నిజాన్ని నిర్భయంగా వ్రాసిఅవినీతి అక్రమార్కుల బండారం బయట పెట్టి...హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!ప్రమాదం అని తెలిసినా భయపడకుండా సమాజాన్ని దోచుకునే క్యాపిటలిస్టుల బండారాన్ని బయట పెట్టి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!అవని లో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యా లను అకృత్యా లను, ఎండగట్టి, బయటపెట్టి జర్నలిజంవిలువను ఉన్నత శిఖరానికి తీసుకొని వచ్చి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!ఆకలి దప్పు లకు ఓర్చు కొని పగలనక రాతర్నక కష్టపడి పత్రికా వ్యవస్థను ఉన్నతస్థాయి లోకి తీసుకోని వచ్చి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర! నీకు వందనం..!మానవాళి మనుగడ సాఫీగా సాగడం కోసం ప్రతి ఒక్కరిలో అంతర్గత ఆత్మ శక్తిని మేల్కొలుపుతూ హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర! నీకు వందనం..!ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలతో శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం

## డీజీపీపై తీవ్ర వ్యాఖ్యలు.. ప్రపంచ యాత్రికుడు అన్వేష్ పై కేసు



**హైదరాబాద్** :కాలం మారింది. ప్రజలు ఎంచుకునే మాధ్యమాలు మారుతున్నాయి. మీడియాను హైజాక్ చేసిన సోషల్ మీడియా ఎంట్రీ తర్వాత.. వెలుగులోకి వస్తున్న సమాచారం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. మన చుట్టూ జరిగే చాలా అంశాలకు సంబంధించిన వివరాల కంటే వ్యాఖ్యానాలు ఎక్కువ అవుతున్నాయి. వ్యాఖ్యానం తప్పు కాదు. కాకుంటే.. నోటికి వచ్చినట్లుగా చెబుతూ.. చెప్పాల్సిన సమాచారానికి భిన్నంగా వివరాలు అందించటంతోనే అసలు చిక్కంతా. ప్రపంచ యాత్రికుడు ట్యాగ్ తో దేశ దేశాలు తిరుగుతూ.. తనదైన విలక్షణ మాడ్యులేషన్ తో స్వల్ప వ్యవధిలోనే పేరు ప్రఖ్యాతుల్ని సొంతం చేసుకున్న యూట్యూబర్ అన్వేష్.ఇటీవల కాలంలో ఇతగాడు చేస్తున్న వ్యాఖ్యలు.. తనకు తెలిసిన సమాచారాన్ని తెలిసినట్లుగా కాకుండా.. నోటికి వచ్చినట్లుగా వివరాలు అందిస్తున్న తీరు విమర్శలకు గురి చేస్తోంది. అదే సమయంలో అతడిపై కేసులు నమోదు చేసేలా చేస్తోంది. తాజాగా అలాంటి ఉదంతమే మరొకటి చోటు చేసుకుంది. అన్వేష్ పై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. తెలంగాణ డీజీపీ జితేందర్.. మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి.. ఐఏఎస్ అధికారులు శాంతకుమారి.. దానకిశోర్.. వికాస్ రాజు తదితరులు హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్ ల ప్రచారం పేరుతో రూ.300 కోట్లు కొట్టేశారంటూ ఓ వీడియో ద్వారా తప్పుడు ప్రచారం చేసిన వైనంపై సైబర్ పోలీసులు సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశా రు.ప్రజల్లో గందరగోళాన్ని క్రియేట్ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ అధికారుల చట్టబద్ధమైన సంస్థల ప్రతిష్టను దెబ్బ తీయటం.. పరువుకు భంగం వాటిల్లేలా వీడియోలు చేయటాన్ని తీవ్రంగా పరిగణిస్తూ.. కేసు నమోదు చేశారు. తప్పుడు సమాచారానని వ్యాప్తి చేసేలా వీడియో కంటెంట్ క్రియేటర్ మీద చర్యలు సమాయుత్తమవుతున్నారు.

## 9-5 జాబ్ చేస్తూ 108 దేశాలు చుట్టేసిన టెకీ



**తమిళనాడు** :సాధారణంగా 9-5 ఫుల్ టైమ్ ఉద్యోగం అంటే ఇక ప్రయాణాలకు, వ్యక్తిగత ఆసక్తులకు సమయం దొరకడం కష్టమని చాలా మంది భావిస్తారు. వారాంతాలు, సెలవులు కుటుం బంతోనో, విశ్రాంతి తీసుకోవడానికో సరిపో తాయని అనుకుంటారు. కానీ తమిళ నాడుకు చెందిన ఓ టెకీ ఈ అభిప్రాయాన్ని మార్చేసింది. పక్కా ప్లానింగ్‌తో ఫుల్ టైమ్ జాబ్ చేస్తూనే ఏకంగా 108 దేశాలు చుట్టేసి, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచింది.ఆమే అంకితా రాజేంద్రన్. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న అంకితకు చిన్నప్పటి నుంచీ ప్రపంచం చుట్టేయాలని కల. ఆ కలను నెరవేర్చుకోవడం కోసం ఆమె ఉద్యోగాన్ని వదులుకోలేదు, సమయం వస్తుందని ఎదురుచూడలేదు. బదులుగా, తెలివిగా ప్లాన్ చేసుకుంది.తన ఆదాయంలో దాదాపు 30 శాతాన్ని ప్రయాణాల కోసమే కేటాయించుకుంది అంకిత. వచ్చిన ప్రతి లాంగ్ వీకెండ్‌ను, దొరికిన ప్రతి సెలవును ట్రావెలింగ్‌కు ఉపయోగించుకుంది. ఇలా ఒక్కో అడుగు వేస్తూ ఏకంగా 7 ఖండాల్లోని 108 దేశాలను సందర్శించింది. ఉద్యోగం తన ట్రావెలింగ్ ప్యాషన్‌కు అడ్డుకాదని, సరిగ్గా ప్రణాళిక వేసుకుంటే రెండింటినీ బ్యాలెన్స్ చేయవచ్చని ఆమె నిరూపించింది.ప్రయాణాలపై తనకున్న దృక్పథాన్ని పంచుకుంటూ, వాటిని ఏదో ఒక రోజు దొరికే 'రివార్డ్' లా కాకుండా, తమ జీవితంలో ఓ 'ప్రాధాన్యత'గా గుర్తించాలని అంకిత సూచిస్తోంది. పెద్దగా సమయం దొరికే వరకు ఎదురుచూడకుండా, చిన్న చిన్న ప్లాన్‌లతో, స్మార్ట్‌గా ప్రయాణాలను ప్రారంభించాలని ఆమె చెబుతోంది. అంకిత ప్రయాణ కథ ఉద్యోగం చేస్తూ కూడా తమ కలలను, అభిరుచులను ఎలా కొనసాగించవచ్చో చెప్పడానికి ఓ గొప్ప ఉదాహరణ.ఆమె అనుభవం స్పష్టం చేసేదేమిటంటే.. ప్యాషన్ ఉంటే దానికి సమయం కేటాయించడం పెద్ద కష్టమేమీ కాదు. పక్కా ప్రణాళిక, ఆర్థిక నిర్వహణ, దొరికిన సమయాన్ని సక్రమంగా ఉపయోగించుకోవడం ద్వారా ఉద్యోగం చేస్తూనే ప్రపంచాన్ని చుట్టేయాలన్న కలను కూడా నిజం చేసుకోవచ్చు.

## ఈ రూల్స్ అతిక్రమిస్తే మీ సోషల్ మీడియా అకౌంట్ బ్యాన్




**న్యూఢిల్లీ:**ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తానీ కళాకారుల ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలను మన దేశంలో నిషేధించింది. అంతేకాదు, యూట్యూబ్‌లో చాలా పాకిస్తానీ ఛానెళ్లను కూడా బ్లాక్ చేసింది. దీంతో చాలా మంది మదిలో ఓ ప్రశ్న తలెత్తింది. భారతదేశ ప్రభుత్వానికి ఎవరి సోషల్ మీడియా ఖాతానైనా బ్యాన్ చేసే అధికారం ఉందా? దీనికి సంబంధించి ఏమైనా ప్రత్యేక నియమాలు ఉన్నాయా ? ఒక సోషల్ మీడియా అకౌంట్ మూసివేయడానికి ఎలాంటి ప్రక్రియ ఉంటుంది పూర్తి వివరాలను తెలుసుకుందాం.ప్రభుత్వం ఎవరి సోషల్ మీడియా ఖాతానైనా మూసివేసే అధికారం ఉందా.. సింపుల్‌గా సమాధానం చెప్పాలంటే.. లేదు. భారత ప్రభుత్వం తన ఇష్టానుసారం లేదా సరైన కారణం లేకుండా ఎవరి సోషల్ మీడియా అకౌంట్ మూసివేయలేదు. దీని కోసం ఒక చట్టపరమైన ప్రక్రియ ఉంది. కొన్ని నిర్దిష్ట నియమాలు ఉంటాయి. ఆ నియమాలను పాటించిన తర్వాత మాత్రమే ఎవరి అకౌంట్ అయినా క్లోజ్ చేస్తుంది లేదా సస్పెండ్ చేస్తుంది.భారత ప్రభుత్వానికి ఒక వ్యక్తి ఖాతా నుంచి దేశ భద్రతకు ముప్పు కలిగించే సమాచారం షేర్ చేస్తున్నారని అనిపిస్తే... లేదా ఒక అకౌంట్ నుండి నకిలీ వార్తలు వ్యాప్తి చేస్తున్నారని తెలిస్తే.. లేదా ఎవరి సోషల్ మీడియా ఖాతాలో చేసే పోస్ట్‌ల వల్ల ప్రజల శాంతికి భంగం కలిగితే వాళ్ల సోషల్ మీడియా అకౌంట్లను బ్యాన్ చేస్తుంది.

## 16రాష్ట్రాల్లో వర్షాలు వారంరోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ వానలే



**మధ్యప్రదేశ్ :హైదరాబాద్ :**దేశవ్యాప్తంగా వేసవి కాలంలో అనేక రాష్ట్రాలలో ఎండలు మండు తున్నాయి. కొన్ని ప్రాంతాలలో అయితే గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటాయి అంటే అతిశయోక్తి కాదు. ఎండలతో పాటుగా విపరీతంగా వీస్తున్న వడగాలులతో చాలామంది వృద్ధులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక తాజాగా తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని 16 రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.వెస్ట్రన్ డిస్ట్రబెన్స్.. 16 రాష్ట్రాల్లో వర్షాలువెస్ట్రన్ డిస్ట్రబెన్స్ కారణంగా వాతావరణంలో మార్పు వచ్చింది. దేశంలోని 16 రాష్ట్రాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. మధ్యప్రదేశ్, త్రిపుర, మిజోరం, మణిపూర్, కేరళ, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సహా అనేక రాష్ట్రాలలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. బలమైన ఈదురు గాలులతో పాటు, వడగళ్ల వానలు కురుస్తున్నాయి.వెస్ట్రన్ డిస్ట్రబెన్స్ కారణంగా మరో నాలుగైదు రోజులపాటు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రైతులు ఈ సమయంలో సూచించింది.

## 'రిచ్ డాడ్.. పూర్ డాడ్' రచయిత



**న్యూఢిల్లీ:**ప్రపంచంలో ఉన్న పుస్తకాల్లో తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకాల జాబితాలో ఉండే ఒక పుస్తకం రిచ్ డాడ్ పూర్ డాడ్. ఈ పుస్తకం బోలెడన్ని భాషల్లో లభ్యమవుతంది. నిజానికి పుస్తకం ద్వారా 'రాబర్ట్ కియోసాకి' ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయ్యారు. ఈ పుస్తకానికి ముందు.. తర్వాత పలు బుక్స్ రాసినప్పటికి ఈ పుస్తకం పొందినంత ఆదరణ మరే పుస్తకం పొందలేదనే చెప్పాలి. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన ఒక సుదీర్ఘ పోస్టు పెట్టారు.సోషల్ మీడియాలో షేర్ చేసుకున్న ఈ పోస్టు చదివినంతనే టెన్షన్ పుట్టేయటం ఖాయం. వైరల్ గా మారిన ఈ పోస్టులో ఆయన పలు కీలక అంశాల్ని ప్రస్తావించారు. భయపెడుతూనే బెదిరిపోవద్దన్న సందేశాన్ని ఇచ్చిన ఆయన పోస్టును చదవాల్సిందే. రానున్న రోజుల్లో చోటు చేసుకునే పరిణామాలు.. వాటి కారణంగా ఎలాంటి పరిస్థితులు ఎదురు కానున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా వచ్చే అవకాశాల గురించి చర్చించారు.

# అబ్బాయికి మంచి రోజులు వచ్చినట్టేనా

**విజయనగరం:**విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జునకు డీసీసీబీ చైర్మన్ పదవిని టీడీపీ అధినాయకత్వం అప్పగించింది. ఈ పదవి జిల్లా స్థాయిలో పెద్దదే అన్నది వాస్తవం. ఆ మాటకు వస్తే చాలా మంది నాయకులు ఈ పదవిలో ఉంటూనే రాజకీయంగా చాలా ఉన్నత స్థానాలకు వెళ్ళారు.వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ డీసీసీబీ చైర్మన్ గా తొలి నాళ్ళలో పనిచేసి రాజకీయంగా పట్టు సాధించారు అలాగే మరో సీనియర్ వైసీపీ నేత కోలగట్ల వీరభద్రస్వామి కూడా డీసీసీబీ చైర్మన్ పదవిలో పనిచేసారు.ఇక యువకుడు విద్యాధికుడు అయిన కిమిడి నాగార్జునకు ఈ పదవిని కట్టబెట్టడం ద్వారా జిల్లా రాజకీయాల్లో మరింత పట్టు సాధించేందుకు పసుపు పార్టీ అవకాశం ఇచ్చింది. ఇక నాగార్జునది రాజకీయ కుటుంబం. ఆయన తండ్రి కిమిడి గణపతిరావు ఎమ్మెల్యేగా గతంలో పనిచేసారు. ఇక తల్లి కిమిడి మృణాళిని 2014 నుంచి 2017 దాకా మంత్రిగా చంద్రబాబు ప్రభుత్వంలో పనిచేశారు.



మరో వైపు చూస్తే కనుక కిమిడి కళా వెంకట్రావు స్వయంగా నాగార్జునకు పెద్ద నాన్న అవుతారు. ఆయన నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన రాజకీయ దిగ్గజ నేతగా ఉన్నారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా చాలా కాలం పనిచేశారు. ఇక 2024లో ఆయన ఎచ్చెర్ల టికెట్ కోరుకుంటే పొత్తులో దానికి బీజేపీకి ఇచ్చిన టీడీపీ అధినాయకత్వం కళా వెంకట్రావు విజయనగరం జిల్లా చీపురుపల్లికి పంపించి పోటీ చేయించింది.మరో వైపు చూస్తే ఆయన మంత్రి పదవి మీద ఆశలు పెట్టుకున్నా జూనియర్ అయిన కొండపల్లి శ్రీనివాస్ కి ఆ పదవిని ఇచ్చారు. దాంతో కళా వెంకట్రావు జస్ట్ ఎమ్మెల్యేగా మిగిలిపోయారు ఇక టీడీపీలో సీనియర్లకు రాజకీయంగా విరామం ప్రకటిస్తున్న నేపథ్యం ఉంది. దాంతో 2029 ఎన్నికల్లో కిమిడి నాగార్జునకు చీపురుపల్లి ఎమ్మెల్యే సీటు గ్యారంటీగా దక్కుతుందని అంటున్నారు.ఈ నాలుగేళ్ళ గ్యాప్ లో ఆయన డీసీసీబీ చైర్మన్ గా ఉంటూ తన రాజకీయ పట్టుని పెంచుకునే విధంగా అవకాశం కల్పించారు అని అంటున్నారు అయితే ఎమ్మెల్సీ పదవి తమ నేతకు దక్కుతుందని నాగార్జున అనుచరులు అభిమానులూ భావించారు కానీ ఈ పదవిని ఇచ్చారని కొంత నిరాశ చెందుతున్నారు.అయినా ఈ పదవి కూడా కీలకం కావడంతో పాటు గ్రామీణ ప్రాంతానికి అనుసంధానం అయినందువల్ల నాగార్జున రేపటి రాజకీయ జీవితాన్ని బలోపేతం చేస్తుందని అంటున్నారు. కిమిడి నాగార్జున విజయనగరం జిల్లా టీడీపీలో ఎదుగుతున్న నాయకుడు. దాంతో ఆయనకు ఊతమిచ్చేలాగానే హైకమాండ్ ఈ పదవి అప్పగించింది అని అంటున్నారు.వచ్చే ఎన్నికల్లో పెద నాన్నకు చెక్ పెట్టి అబ్బాయిని ముందుకు తెచ్చే ముందస్తు వ్యూహంలో భాగమే ఇదంతా అని అంటున్నారు.

## పాక్‌కు చుక్కలు చూపిస్తున్న భారత్ బాగ్‌లిహార్ డ్యామ్ నీళ్లు బంద్



**న్యూఢిల్లీ:**పహల్గామ్‌లో టెర్రరిస్టులు దాడి చేసిన తర్వాత పాకిస్తాన్‌ను అన్ని వైపుల నుంచి భారత్ గట్టిగా బిగిస్తోంది. ఇదివరకే సింధు నదుల ఒప్పందానికి బ్రేక్ వేసిన ఢిల్లీ పెద్దలు, తాజాగా బాగ్‌లిహార్ డ్యామ్ నుంచి పాక్‌కు పోయే నీళ్లను కూడా ఆపేశారు. దాయాది దేశాన్ని ఇబ్బంది పెట్టే పనుల్లో ఇది రెండోదని అనుకుంటున్నారు. పాకిస్తాన్ శనివారం నేల మీద నుంచి నేల మీదకు పేల్చే రాకెట్‌ను టెస్ట్ చేసిన టైమ్‌లోనే ఈ విషయం బయటికి రావడం విశేషం.నీళ్ల ప్రవాహం ఆగడానికి ఆ డ్యామ్ గేట్లను పూర్తిగా కిందకు దించేశారు. దీంతో పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రానికి ఇక్కడి నుంచి నీళ్ల సరఫరా బంద్ అయింది. ఇది కొద్ది రోజులే ఉంటుందని అక్కడి పెద్దాయన ఒకరు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు చెప్పారు. అవసరమైతే భారత్ గట్టి చర్యలు తీసుకుంటదని పాక్‌కు అర్థమయ్యేలా చెప్పినట్టేనని ఆయన అన్నారు.900 మెగావాట్ల కరెంటు కోసం ఈ డ్యామ్‌ను చీనాబ్ నది మీద 2008లో కట్టారు. ఈ డ్యామ్ దాదాపు 145 మీటర్ల పొడవు ఉంటది. సింధు నదుల ఒప్పందం ప్రకారం పాక్‌కు ఎక్కువ నీళ్లు వచ్చే నదుల్లో చీనాబ్ కూడా ఒకటి. పంజాబ్ రాష్ట్రంలో చాలా పంటలు దీని మీదే ఆధారపడి ఉంటాయి.టెర్రరిస్టులు దాడి చేసిన తర్వాత ఏప్రిల్ 26న సింధు నదుల ఒప్పందాన్ని భారత్ ఆపేసింది. ఆ తర్వాత 29కే ఈ డ్యామ్ నుంచి పాకిస్తాన్‌కు పోయే నీళ్లు ఆగిపోయాయని శాటిలైట్ ఫొటోలు బయటపెట్టాయి. పాక్‌లోని సియాల్‌కోట్ దగ్గరికి వచ్చేసరికి చీనాబ్ నది మొత్తం ఎండిపోయింది. పాక్‌లోని పంజాబ్‌లో పత్తి, వరి పండించడానికి ఈ నీళ్లు చాలా ముఖ్యం.
ఇక గత వారం జీలం నది వరద పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భయపెట్టింది. అక్కడి ముజఫరాబాద్ దగ్గర పోయిన వారం జీలం నదిలో నీళ్ల మట్టం ఒక్కసారిగా చాలా అడుగులు పెరిగిపోయింది. దీంతో అక్కడి అధికారులు హట్టియాన్ బాలా అనే ఏరియాలో ఎమర్జెన్సీ పెట్టాల్సి వచ్చింది. ముజఫరాబాద్‌కు ఇది 40 కిలోమీటర్ల దూరం ఉంటది. ప్రజలను నది దగ్గరికి రావొద్దని మసీదుల నుంచి అనౌన్స్ చేశారు. ఈ నది అనంతనాగ్ జిల్లా మీదుగా పోయి చకోథి ఏరియాలో పీవోకేలోకి వెళ్తుంది.

## పహల్గాం తర్వాత పంజాబ్‌లో కలకలం పాకిస్తాన్‌తో లింకులున్న ఇద్దరు అరెస్ట్

**న్యూఢిల్లీ:**పహల్గాం ఉగ్రదాడితో దేశం ఉలిక్కిపడింది. దీంతో భారత భద్రతా దళాలు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు అమృత్‌సర్‌లో పాకిస్తాన్ గూఢచర్య సంస్థలకు రహస్య సమాచారం లీక్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం సంచలనం సృష్టిస్తోంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ అరెస్టులు జాతీయ భద్రతకు సంబంధించిన కీలకమైన పరిణామంగా చూడొచ్చు. పంజాబ్ పోలీసులు అమృత్‌సర్ నుండి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారు పాకిస్తాన్ గూఢచర్య సంస్థలకు రహస్య సైనిక సమాచారాన్ని లీక్ చేస్తున్నారని వీరి పై ఆరోపణలు ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించిన తర్వాత భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసిన సమయంలో ఈ అరెస్టులు జరిగాయి.పంజాబ్ డీజీపీ పోలీసులు తమ అధికారిక ఎక్స్ అకౌంట్ ద్వారా ఈ వివరాలను విడుదల చేశారు. ఈ అరెస్టులను గూఢచర్య వ్యతిరేక చర్యగా అభివర్ణించారు. "ముఖ్యమైన గూఢచర్య వ్యతిరేక చర్యలో భాగంగా అమృత్‌సర్ రూరల్ పోలీసులు మే 3, 2025న ఇద్దరు వ్యక్తులను అరెస్టు



చేశారు. వారు పాలక్ షేర్ మసీహ్, సూరజ్ మసీహ్. వారు అమృత్‌సర్‌లోని ఆర్మీ కంటోన్మెంట్ ప్రాంతాలు, ఎయిర్ బేస్‌ల రహస్య సమాచారం, ఫోటోలను లీక్ చేయడంలో వారి పాత్ర ఉందని ఆరోపణలు ఉన్నాయి. ప్రాథమిక విచారణలో ప్రస్తుతం అమృత్‌సర్ సెంట్రల్ జైలులో ఉన్న హర్‌ప్రీత్ సింగ్ ద్వారా వారికి పాకిస్తాన్ గూఢచర్య సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. అధికారిక రహస్యాల చట్టం కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది" అని వారు పేర్కొన్నారు.దర్యాప్తు లోతుగా సాగుతున్న కొద్దీ మరిన్ని కీలక విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. పంజాబ్ పోలీసులు భారత సైన్యానికి అండగా నిలుస్తారని, జాతీయ ప్రయోజనాలను కాపాడడంలో తమ కర్తవ్యానికి కట్టుబడి ఉంటారని వారు స్పష్టం చేశారు. ఈ అరెస్టులు పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన రెండవ క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశం జరిగిన మరుసటి రోజు జరిగాయి. ప్రాణాంతకమైన దాడికి పాల్పడిన వారిని మట్టుబెట్టడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత సైన్యానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని వర్గాలు ధృవీకరించాయి. ఈ దాడిలో ఒక ఉగ్రవాది పాకిస్తాన్ స్పెషల్ సర్వీసెస్ గ్రూప్ మాజీ కమాండోగా గుర్తించారు.భారత్, పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖ కూడా కాల్పుల ఉల్లంఘనలను చూస్తోంది. పాకిస్తాన్ దళాలు వరుసగా పదవ రోజు కూడా జమ్మూకాశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరి, మెందార్, నౌషేరా, సుందర్‌బని, అఖ్నూర్ సహా అనేక ప్రాంతాలలో రెచ్చగొట్టే కాల్పుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయి. భారత సైన్యం తగిన రీతిలో స్పందిస్తోంది. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది మరణించిన కొద్దిసేపటికే, ఏప్రిల్ 24, 2025న ఈ ఉల్లంఘనలు ప్రారంభమయ్యాయి. భారతదేశం నిలిపివేయడంతో తీవ్రమయ్యాయి.

# ఆస్ట్రేలియా ఎన్నికల్లో అనూహ్యం ఇదో చారిత్రక విజయం



**ఆస్ట్రేలియా:**ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ నేతృత్వంలోని మధ్యేవాద వామపక్ష లేబర్ పార్టీ ఇటీవల జరిగిన ఫెడరల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, వరుసగా రెండోసారి అధికారాన్ని కైవసం చేసుకుంది. మే 3, 2025న జరిగిన ఈ ఎన్నికల ఫలితాలు లేబర్ పార్టీకి మరో మూడేళ్ల పాటు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని కల్పించాయి. దీంతో అల్బనీస్ గత రెండు దశాబ్దాలలో వరుసగా రెండోసారి విజయం సాధించిన తొలి ప్రధాన మంత్రిగా చరిత్ర సృష్టించారు.ఆస్ట్రేలియా ప్రతినిధుల సభలోని మొత్తం 151 స్థానాలకు గానూ, వెలువడిన ఫలితాలు.. వస్తున్న ఆధిక్యాల ఆధారంగా లేబర్ పార్టీ స్పష్టమైన మెజారిటీని సాధించే దిశగా పయనిస్తోంది. తాజా సమాచారం ప్రకారం లేబర్ పార్టీ 81 స్థానాలకు పైగా విజయం సాధించడం లేదా ఆధిక్యంలో కొనసాగడం ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన 76 స్థానాల మెజారిటీ మార్కును సునాయాసంగా దాటింది.ప్రతిపక్ష లిబరల్-నేషనల్ కూటమి ఈ ఎన్నికల్లో చతికిలపడింది. కూటమి నేత పీటర్ డ్యూటన్ ఓటమిని అంగీకరించడమే కాకుండా, తన సొంత నియోజకవర్గం నుంచే ఓటమి పాలయ్యారు. ఈ పరాజయానికి పూర్తి బాధ్యత తనదేనని లిబరల్ పార్టీ నేతగా డ్యూటన్ ప్రకటించారు. ప్రతిపక్ష కూటమి కేవలం 35 స్థానాల్లో మాత్రమే ఆధిక్యం లేదా విజయం సాధించగలిగింది. ఇతరులు, స్వతంత్ర అభ్యర్థులు 13 స్థానాల్లో గెలుపొందారు లేదా ఆధిక్యంలో ఉన్నారు. మరో 21 స్థానాల ఫలితాలు ఇంకా పూర్తిగా వెలువడలేదు. ఇప్పటివరకు లెక్కించిన ఓట్లలో లేబర్ పార్టీకి 55.4 శాతం ఓట్లు లభించడం గమనార్హం.ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎప్పటిలాగే ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలు పోలింగ్ కేంద్రాల వద్ద కొందరు మహిళలు స్విమ్ సూట్లలో, పురుషులు కేవలం అండర్ వేర్‌తో కనిపించి వార్తల్లో నిలిచారు. ఆస్ట్రేలియాలో ఓటు వేయడం తప్పనిసరి.ఆస్ట్రేలియా ఎన్నికల ఫలితాలపై భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఘన విజయం సాధించిన ఆంథోనీ అల్బనీస్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం ఇరు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి దోహద పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మొత్తంమీద, ఆంథోనీ అల్బనీస్ నాయకత్వంలో లేబర్ పార్టీ సాధించిన ఈ విజయం ఆస్ట్రేలియా రాజకీయాల్లో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో అల్బనీస్ పనితీరుపై ప్రజలు విశ్వాసం ఉంచినట్లు స్పష్టమైంది.

## పాక్ కౌంటర్ ఎటాక్ భారత నౌకలకు తమ ఓడరేవుల్లో నో ఎంట్రీ

**న్యూఢిల్లీ:**ఉగ్రవాదానికి సపోర్ట్ చేస్తున్నందుకు పాకిస్తాన్ నుంచి డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా వచ్చే దిగుమతులపై బ్యాన్ విధిస్తూ భారత్ ఆర్డర్స్ జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో పాకిస్తాన్ రివర్స్ గేర్ వేసింది. భారత జెండా ఉన్న నౌకలు తమ పోర్టులను ఉపయోగించుకోవడాన్ని బ్యాన్ చేస్తున్నట్లు అనౌన్స్ చేసింది. అంతేకాదు, భారత్ నుంచి దిగుమతి చేసుకునే కొన్ని వస్తువులపై కూడా బ్యాన్ చేస్తున్నట్లు చెప్పింది. పాక్ నౌకలు కూడా ఇండియాలోని పోర్టులకు వెళ్లడానికి వీల్లేదని అక్కడి పెద్ద అధికారులు రూల్స్ పెట్టారు. న్యూఢిల్లీతో కొనసాగుతున్న టెన్షన్ల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాకిస్తాన్ సముద్ర వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.పాకిస్తాన్‌పై మరిన్ని ఆంక్షలుపాకిస్తాన్ నుంచి వచ్చే దిగుమతుల మీద బ్యాన్ విధిస్తున్నట్లు భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ శనివారం ఒక నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. పాకిస్తాన్ నుంచి మన దేశానికి వచ్చే అన్ని రకాల ప్రోడక్ట్స్‌కు ఈ బ్యాన్




వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ క్లోజ్ చేసింది. ఆ దేశ జెండాతో ఉన్న షిప్స్ ఇండియన్ పోర్టుల్లోకి రాకుండా సెంట్రల్ గవర్నమెంట్ బ్యాన్ విధించింది. మర్చెంట్ షిప్పింగ్ చట్టం, 1958లోని 411 సెక్షన్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ రూల్స్ వెంటనే అమల్లోకి వస్తాయని చెప్పింది. అటు ఇండియన్ షిప్స్ కూడా పాకిస్తాన్ పోర్టుల్లోకి వెళ్లకూడదని తేల్చి చెప్పేసింది. ఇదివరకే పాకిస్తాన్ ఫ్లైట్స్‌కు మన ఎయిర్‌స్పేస్‌ను క్లోజ్ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఆ దేశం నుంచి ఇండియాకు వేర్వేరు మార్గాల్లో వచ్చే అన్ని రకాల లెటర్స్, పార్సిల్స్ రవాణాను కూడా ఆపేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ అనౌన్స్ చేసింది.2019లో పుల్వామా టెర్రరిస్ట్ అటాక్ తర్వాత పాకిస్తాన్ దిగుమతులపై 200శాతం ట్యాక్స్ వేసింది సెంట్రల్ గవర్నమెంట్. దాంతో అవి చాలా వరకు తగ్గిపోయాయి. పహల్గామ్ టెర్రరిస్ట్ అటాక్, బోర్డర్‌లో కవ్వింపు చర్యల నేపథ్యంలో ఇప్పుడు ఇతర దేశాల ద్వారా పాకిస్తాన్ నుంచి వచ్చే దిగుమతులను కూడా ఆపేసింది.
దీంతో ఇండియాకు ఎక్స్‌పోర్ట్స్‌పైనే ఆధారపడుతున్న పాకిస్తాన్‌లోని కొన్ని ఇండస్ట్రీలపై బాగా ఎఫెక్ట్ పడే ఛాన్స్ ఉండడంతో ఆ దేశం రివర్స్ యాక్షన్ తీసుకుంటోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పాక్ మహిళను పట్టుకొచ్చి ఇండియాలో సీఆర్పీఎఫ్ జవానుపై వేటు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌కు చెందిన మహిళను రహస్యంగా వివాహం చేసుకోవడమే కాకుండా ఆమె వీసా గడువు ముగిసినా దేశంలోనే ఆశ్రయం కల్పించిన సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) జవాన్‌ను సర్వీస్ నుంచి తొలగించారు. జాతీయ భద్రతకు విఘాతం కలిగించేలా వ్యవహరించినందుకు ఈ చర్య తీసుకున్నట్లు సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు తెలిపారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఈ వ్యవహారం వెలుగుచూడటం ప్రాధాన్యత సంతరించుకుంది.

సీఆర్పీఎఫ్ 41వ బెటాలియన్‌కు చెందిన మునీర్ అహ్మద్ అనే జవాన్, గత సంవత్సరం మే నెలలో వీడియో కాల్ ద్వారా పాకిస్థాన్‌కు చెందిన మినాల్ ఖాన్ అనే మహిళను వివాహం చేసుకున్నాడు. ఈ వివాహ విషయాన్ని అతను తన ఉన్నతాధికారులకు తెలియజేయకుండా గోప్యంగా ఉంచాడు. వివాహం తర్వాత మినాల్ ఖాన్ స్వల్పకాలిక వీసాపై భారతదేశానికి వచ్చి, మునీర్ అహ్మద్‌తో కలిసి నివసించడం ప్రారంభించింది.అయితే, ఆమె వీసా గడువు ఈ సంవత్సరం మార్చి 22వ తేదీతో ముగిసింది. వీసా గడువు ముగిసినా ఆమె ఇక్కడే ఉంటోంది. ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అనంతరం, భారతదేశంలో ఉన్న పాకిస్థాన్ జాతీయులు తమ



స్వదేశానికి తిరిగి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అధికారుల తనిఖీలలో భాగంగా మునీర్ అహ్మద్ భార్య వివరాలు వెలుగులోకి వచ్చాయి. వీసా గడువు ముగిసినా ఆమె దేశంలోనే అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయం సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారుల దృష్టికి రావడంతో అంతర్గత విచారణ చేపట్టారు. విచారణలో మునీర్ అహ్మద్ తన వివాహ విషయాన్ని గోప్యంగా ఉంచడం, వీసా నిబంధనలు ఉల్లంఘించి విదేశీయురాలికి ఆశ్రయం కల్పించడం వంటి తీవ్రమైన తప్పిదాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. అతని చర్యలు సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా, దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశాలలో బాధ్యతారాహిత్యాన్ని చూపాయని ఉన్నతాధికారులు భావించారు. దీంతో మునీర్ అహ్మద్‌ను తక్షణమే సర్వీస్ నుంచి తొలగిస్తూ సీఆర్పీఎఫ్ ఉత్తర్వులు జారీ చేసింది. "పాకిస్థానీ జాతీయురాలితో వివాహం జరిగిన విషయాన్ని దాచిపెట్టడంతో పాటు, వీసా గడువు ముగిసిన మహిళకు ఆశ్రయం కల్పించడం వంటివి తీవ్రమైన నిబంధనల ఉల్లంఘన. జాతీయ భద్రతకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున ఈ కఠిన చర్యలు తీసుకున్నాం" అని సీఆర్పీఎఫ్ ప్రతినిధి ఒకరు తెలిపారు.మరోవైపు తన వివాహం గురించి ఉన్నతాధికారులకు తెలియజేశానని.. అనుమతి కూడా లభించిందని మునీర్ అహ్మద్ వాదిస్తున్నట్లు కొన్ని వార్తా కథనాలు పేర్కొన్నాయి. తన తొలగింపును న్యాయస్థానంలో సవాలు చేయనున్నట్లు కూడా అతను తెలిపినట్లు సమాచారం. అయితే, అధికారికంగా సీఆర్పీఎఫ్ మాత్రం నిబంధనల ఉల్లంఘన.. జాతీయ భద్రతా కారణాలనే తొలగింపునకు కారణాలుగా పేర్కొంది. పహల్గాం దాడి నేపథ్యంలో దేశవ్యాప్తంగా భద్రతా దళాలు అప్రమత్తమైన సమయంలో ఇటువంటి ఘటన వెలుగుచూడటం భద్రతా వర్గాలలో చర్చనీయాంశమైంది.

# పాకిస్తాన్ గగనతల నిషేధం హైదరాబాద్, దక్షిణాది నగరాలకు నో ఎఫెక్ట్




**అమెరికా :**పహల్గామ్ దాడి నేపథ్యంలో పాకిస్తాన్ విధించిన ఆంక్షల కారణంగా ఎయిర్ ఇండియా ఉత్తర అమెరికాకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. దేశంలోని మరో నగరానికి విమానం నడిపి, ఆపై ఉత్తర అమెరికా రాష్ట్రాలకు వెళ్లే అవకాశాన్ని పరిశీలిస్తోంది. దీనివల్ల పాకిస్తాన్ గగనతలాన్ని నివారించే ఖర్చు తగ్గుతుందని వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఉత్తర అమెరికాకు 71 విమానాలను నడుపుతోంది. వీటిలో 54 సర్వీసులు ఢిల్లీ నుండి బయలుదేరుతాయి.కంపెనీ ప్రత్యామ్నాయాల కోసం చూస్తున్నట్లు తెలియజేసింది. ఇతర దేశాలలో టెక్-స్టాప్‌లను తగ్గించి, యుఎస్ కు మరిన్ని నాన్-స్టాప్ విమానాలను ప్రవేశపెట్టాలని చూస్తున్నట్లు పేర్కొంది. ఢిల్లీ , ఉత్తర నగరాల నుండి బయలుదేరే అన్ని విమా నాలు అరేబియా మహాసముద్రం మీదుగా ప్రయాణి స్తున్నాయి. దీనివల్ల సమయం , ఖర్చులు పెరుగుతున్నాయి. న్యూఢిల్లీ నుండి వెళ్లే విమానాలు ముంబై లేదా అహ్మదాబాద్‌ను టెక్-స్టాప్‌లుగా తీసుకుంటే, యూరోపియన్ నగరాల్లో ఆగాల్సిన అవసరం ఉండదని వార్తలు వస్తున్నాయి. అందుకే ఎయిర్ ఇండియా ఈ అవకాశాన్ని పరిశీలిస్తోంది.పాకిస్తాన్ గగనతలం మూసివేయబడటంతో ఎయిర్ ఇండియా రూ. 5200 కోట్ల నష్టాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది. ఇతర భారతీయ విమానయాన సంస్థలు ప్రతి నెలా అదనంగా రూ. 306 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. యాదృచ్ఛికంగా పాకిస్తాన్ భారతీయ విమానయాన సంస్థల కోసం తన గగనతలాన్ని మూసివేసింది. అయితే అంతర్జాతీయ విమానయాన సంస్థలు స్వచ్ఛందంగా ఇతర విమాన మార్గాల కోసం చూడాలని నిర్ణయించుకున్నాయని చెబుతున్నారు. దీనివల్ల పాకిస్తాన్ తన గగనతలాన్ని ఉపయోగించుకున్నందుకు వాటి నుండి పొందే మిలియన్ల డాలర్లను కోల్పోతుంది. 2019లో పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసివేసినప్పుడు అది 10 కోట్ల డాలర్లను కోల్పోయింది.గత రెండు రోజులలో లుఫ్తాన్స, బ్రిటిష్ ఎయిర్‌వేస్, స్విస్, ఎయిర్ ఫ్రాన్స్, ఐటీఏ, లాట్ ప్రత్యామ్నాయ మార్గాలను తీసుకోవాలని నిర్ణయించుకున్నాయి. ఇది ప్రయాణానికి అదనంగా ఒక గంట సమయం తీసుకుంటుంది. ఇంధన ఖర్చులను ప్రయాణీకులు భరిస్తున్నారు. పాకిస్తాన్ కూడా భారతదేశం తన గగనతలాన్ని మూసివేయడంతో సమస్యలను ఎదుర్కొంటోంది. కౌలాలంపూర్ విమానం 5.30 గంటలకు బదులుగా 8.30 గంటలు పడుతుంది. బంగ్లాదేశ్ , శ్రీలంకకు కూడా ఎక్కువ మార్గాలను తీసుకోవలసి వస్తుంది.అయితే భారతదేశంలోని ఉత్తర నగరాలకు ఈ సమస్య ఎక్కువ. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబై , అహ్మదాబాద్ నుండి బయలుదేరే విమానాలు ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోవడం లేదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇక్కడి నుంచి బయలుదేరే విమానాలు పాకిస్తాన్ మీదుగా వెళ్లవు.. ఇటు అరేబియా సముద్రం.. ఇటు బంగాళఖాతం నుంచి వెళతాయి కాబట్టి పాకిస్తాన్ గగనతల నిషేధం దక్షిణాది నగరాలపై ఎలాంటి ప్రభావం చూపించదు. సో ఎయిర్ ఇండియా కూడా అమెరికా సహా వివిధ నగరాలకు ఇక నుంచి ముంబై, అహ్మదాబాద్, దక్షిణాది నగరాల నుంచే ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది.

# వల్లభనేని వంశీకి ఏమైంది హటాత్తుగా ఆసుపత్రికి తీసుకెళ్లారేం

**విజయవాడ:**పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా విజయవాడ జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే.. వైసీపీ నేత వల్లభనేని వంశీ అనారోగ్యానికి గురయ్యారు. ఒకదశలో ఆయన పరిస్థితి ఏ మాత్రం బాగోలేకపోవటంతో అప్పటికప్పుడు జైలు నుంచి ఆసుపత్రికి తరలించారు. దాదాపు 3 గంటల పాటు వైద్య పరీక్షలు నిర్వహించి.. అనంతరం జైలుకు తరలించారు. జైలు నుంచి ఆసుపత్రికి తరలించే క్రమంలో వల్లభనేని వంశీని చూసిన వారంతా ఆశ్చర్యపోయిన పరిస్థితి. కారణం.. చూసినంతనే గుర్తు పట్టలేని విధంగా వల్లభనేని వంశీ కనిపించటమే.కాళ్ల వాపులు.. శ్వాస సమస్యను ఎదుర్కొంటున్న వంశీకి.. శనివారం మధ్యాహ్నం వేళలో శ్వాస తీసువటానికి సైతం ఇబ్బంది పడుతున్నట్లుగా గుర్తించారు. దీంతో ఆయనకు జైల్లోనే ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే.. పరిస్థితి తీవ్రంగా ఉందన్న



అభిప్రాయంతో ఉన్నతాధికారులకు జైలు అధికారులు సమాచారం అందించారు. దీంతో ఆయనకు అత్యవసర వైద్యం కోసం జైలు నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.వంశీని ఆసుపత్రికి తరలించే సమచారం వైద్యులకు లేకపోవటంతో అప్పటికి డాక్టర్లు అందుబాటులో లేరు. దీంతో.. ఇంటికి వెళ్లిన వైద్యులకు సమాచారం అందించి.. అత్యవసరంగా రప్పించారు. ఈ క్రమంలో ఆసుపత్రిలో వెయిట్ చేయాల్సి వచ్చింది. ఆయనకు గుండె.. శ్వాసకోశ.. జనరల్ ఫిజీషియన్ వైద్య నిపుణుల పర్యవేక్షణలో పలు పరీక్షలు నిర్వహించారు. దాదాపు మూడు గంటలకు పైనే ఆసుపత్రిలో ఉంచి పరీక్షలు చేయించారు.బీపీలో హెచ్చుతగ్గులు.. ఆస్తమా కారణంగా ఆయాసం లాంటి సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. కాళ్లకు వాపులు రావటంపైనా వైద్యులు పరీక్షలు జరిపారు. బీపీ మాత్రల్ని ఈ మధ్యన మార్చినట్లుగా గుర్తించిన వైద్యులు.. కొన్ని మెడిసిన్స్ తో పాటు.. కొన్ని సూచనలు చేశారు. రిపోర్టులను పరిశీలించిన వైద్యులు.. తీవ్రమైన అనారోగ్యం లేదన్న విషయాన్ని గుర్తించారు. దీంతో.. రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో తరలించారు.

# ఎంత రిక్వెస్ట్ చేసినా పట్టించుకోవట్లే భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆందోళన..

**జగిత్యాల:**సహజంగా.. భర్త వేధింపులు భరించలేక..భార్యలు ఆందోళన చేస్తారు.. ఇలాంటి సంఘటనలు తరుచు జరుగుతుంటాయి.. కానీ.. భర్తే ఆందోళన చేశాడు. భార్య కాపురానికి రావడం లేదని మహిళా సంఘాలతో కలిసి భార్య ఇంటి ఎదుట బైటయించాడు.

వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ప్రకాశం రోడ్‌లో నివసిస్తున్న గాజుల అజయ్ అనే వ్యక్తి భార్య శివాని ఇంటి ఎదుట మహిళ సంఘాలతో బైఠాయించాడు. భార్యతో రెండేళ్ల బాబుతో కలిసి తల్లిగారి ఇంటివద్దే ఉంటుంది. భర్తత గొడవ జరగడంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. తీసుకురావడానికి పలుమార్లు ప్రయత్నించాడు. పెద్ద మనుషులతో కూడా చెప్పించాడు. అయినప్పటికీ.. ఆమె భర్త వద్దకు వచ్చేందుకు ముందుకు లేదు.

ఇక నుంచి ఏమీ అనను..మంచిగా చూసుకుంటానని భరోసా ఇచ్చినప్పటికీ ఆమె మనసు మారలేదు. ఈ క్రమంలో భర్తకు ఓపిక నశించి.. అత్తగారి ఇంటి ఎదుట బైఠాయించాడు. మహిళా సంఘాలు కుడా అతనికి మద్దతు ఇచ్చాయి.

అయితే అత్తవారింటికి వెళ్తే తనకు రక్షణ లేదని భార్య శివాని ఆరోపిస్తోంది. నిత్యం వేధింపులకు గురి చేస్తూ.. ఇబ్బంది పెడుతున్నారని ఆరోపిస్తోంది. భార్య ఎంతకూ బెట్టు



వీడకపోవడంతో.. చాలాసేపటి తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయాడు భర్త.

అయితే భర్త ఈ ఆందోళనను చూసి.. స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భర్తలు.. ఆందోళన చేసిన సంఘటన చూడటం ఇదే తొలిసారి అంటున్నారు. ఇప్పటికైనా భార్య మనస్సు కరుగుతుందో లేదో వేచి చూడాలి.

# ప్రపంచంలో అగ్రస్థానంలో భారత్

**జర్మనీ:**భారతదేశం ఇప్పుడు కృత్రిమ మేధస్సు రోజువారీ జీవితంలో భాగంగా వాడటంలో ప్రపంచ దేశాలన్నింటి కంటే ముందుంది. ఇటీవలే విడుదలైన ఒక నివేదిక ఈ ఆసక్తికరమైన విషయాన్ని వెలుగులోకి తెచ్చింది.స్టాటిస్టా కన్స్యూమర్ ఇన్‌సైట్స్ ఆగస్టు , సెప్టెంబర్ 2024 మధ్య నిర్వహించిన సర్వే ప్రకారం, భారతదేశంలో 41% మంది ప్రజలు ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో సాధనాలను వినియోగిస్తున్నారు. ఈ సర్వేలో ప్రతి దేశం నుండి 18 నుండి 64 సంవత్సరాల వయస్సు గల 1,250 మంది పాల్గొన్నారు.రోజువారీ వినియోగంలో భారతదేశం ఇతర దేశాలతో పోలిస్తే చాలా ముందంజలో ఉంది. బ్రెజిల్‌లో 33% మంది రోజువారీ ఉపయోగిస్తుండగా, మెక్సికోలో ఇది 24%గా ఉంది. జర్మనీ , యునైటెడ్ కింగ్‌డమ్‌లలో కేవలం 21% మంది మాత్రమే దీనిని ఉపయోగిస్తున్నారు. ఇక యునైటెడ్ స్టేట్స్ కేవలం 20% మంది రోజువారీ వినియోగదారులతో చివరి స్థానంలో నిలిచింది. ఈ




గణాంకాలు భారతదేశంలో ప్రజల దైనందిన జీవితంలో ఎంత వేగంగా ఒక అంతర్భాగంగా మారుతోందో స్పష్టం చేస్తున్నాయి.డెలాయిట్ నివేదిక ప్రకారం.., కేవలం వ్యక్తిగత వాడకానికే పరిమితం కాలేదు. ప్రభుత్వం, బ్యాంకులు , టెలికాం వంటి కీలక రంగాలను సమూలంగా మారుస్తోంది. ఈ రంగాలు తమ వ్యవస్థలను మెరుగుపరచడానికి, డేటా భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి , పౌరులకు మెరుగైన సేవలను అందించడానికి విరివిగా ఉపయోగిస్తున్నాయి .డెలాయిట్ నివేదిక ప్రకారం.., భారతీయ కంపెనీలు వేగవంతమైన, మెరుగైన ఫలితాల కోసం చిన్నవి, వేగవంతమైన నమూనాలను అవలంబిస్తున్నాయి. అయితే ఈ పరివర్తన అంత సులభం కాదు. దీనికి సురక్షితమైన, విశ్వసనీయమైన, కాలక్రమేణా వృద్ధి చెందగల కొత్త సిస్టమ్ డిజైన్‌లు అవసరం. మరో గ్లోబల్ నివేదికలో గార్ట్‌నర్ ఒక కీలక అంచనా వేసింది. 2024 చివరి నాటికి, ప్రపంచవ్యాప్తంగా ద్వారా ట్రిలియన్ల వ్యాపార విలువ సృష్టించబడుతుందని , 8.1 బిలియన్ పని గంటలు ఆదా అవుతాయని గార్ట్‌నర్ అంచనా వేసింది. భారతదేశం ఈ బలమైన వాడకం సాంకేతిక రంగంలో దేశం ఎంత వేగంగా పురోగమిస్తుందో స్పష్టంగా చూపిస్తుంది. దైనందిన జీవితాన్ని ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తోంది.

# బాబు లోకేష్ తరువాత ఆయనేనా



**అమరావతి:**తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ విశ్వవిద్యా లయంగానే చెప్పాలి. అందులో నుంచి ఎందరో నాయకులు పుట్టారు. ఎంతో కీలకంగా ఎదిగారు. టీడీపీ లీడర్స్ బ్రహ్మాండంగా తయారు చేసే ఫ్యాక్టరీ అన్న చంద్రబాబు మాటలలో నూరు శాతం సత్యం ఉంది. ఆ వరసలో కీలక నేతల వారసులు కూడా రాజకీయం అందుకుంటున్నారు.అయితే ఇందులో ఎందరు సక్సెస్ అవుతున్నారు అంటే అది కూడా చూడాల్సి ఉంది. అయితే టీడీపీ వారసులు కూడా బాబు డైరెక్షన్లో బాగానే సక్సెస్ అవుతున్నారని చెప్పాల్సి ఉంది. అందులో అగ్రభాగాన కింజరాపు వారి వారసుడు ఉన్నారు. దివంగత ఎర్రన్నాయుడు కుమారుడు అయిన రామ్మోహన్ నాయుడు వారసుడుగా అడుగు పెట్టినా తండ్రిని మించిన తనయుడిగా రుజువు చేసుకుంటునారు.గట్టిగా నాలుగు పదుల వయసు లేదు కీలకమైన కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు అంతే కాదు పార్టీలో ప్రభుత్వంలో అత్యంత కీలకంగా ఉంటూ వస్తున్నారు. టీడీపీలో చంద్రబాబు లోకేష్ తరువాత మూడవ పేరు కచ్చితంగా రామ్మోహన్ దే వినిపిస్తోంది.ఇక ఢిల్లీ స్థాయిలో ఆయన టీడీపీ హవాను చాటుతున్నారు. కేంద్రం నుంచి నిధులను సాధించి పెట్టడంతో పాటుగా కేంద్రం ప్రకటించిన కార్యక్రమాలను ఏపీకి చేరువ చేసే పనిలో ఉన్నారు. అదే విధంగా చంద్రబాబు ఢిల్లీకి వెళ్తే కేంద్ర మంత్రుల నుంచి కేంద్ర పెద్దల దాకా అపాయింట్మెంట్లు తీసుకుని ఆయన టూర్ ని సక్సెస్ చేయడంలో రామ్మోహన్ అతి ముఖ్య భూమికను పోషిస్తున్నారు అని అంటున్నారు.రామ్మోహన్ కి నిబద్ధత ఉంది. అలాగే పనితీరులో జోరు ఉంది. తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషలలో ఆయనకు ఎంతో నైపుణ్యం ఉంది. అందుకే ఆయన మోడీ సభలలో అనువాదకుడిగా మారి పెద్దాయన ప్రశంసలు అందుకున్నారు. అమరావతి సభలో మోడీ మాట్లాడిన ప్రతీ మాటకు పూర్తిగా తెలుగులో అనువదించి ప్రధాని మనసులోని మాటలను జనాలకు చేర్చడంతో రామ్మోహన్ సెంట్ పర్సెంట్ సక్సెస్ అయ్యారు.మరో వైపు చూస్తే ఆయన పట్ల అటు చంద్రబాబు కానీ ఇటు ప్రధాని నరేంద్ర మోడీ కానీ ప్రత్యేక అభిమానాన్ని చూపిస్తున్నారు.

## వేమిరెడ్డీ ఉసురుపోసుకోవద్దు నెల్లూరులో మైన్ల మూసివేతపై వైసీపీ అనిల్ ఫైర్



**నెల్లూరు:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసి ఓ రేంజ్ లో హవా కొనసాగించిన నెల్లూరు నేత అనిల్ కుమార్ యాదవ్.. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత పూర్తిగా సైలెంట్ అయిపోయారు. ఈ నేపథ్యంలో ఆయన పారిపోయారని, ఇతర పార్టీల్లో చేరుతున్నారనే ప్రచారాలు కూడా సాగాయి. వీటిపై ఇవాళ ఆయన నెల్లూరులో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి క్లారిటీ ఇచ్చారు. తాను ఎక్కడికీ పారిపోలేదన్నారు. 10 నెలలు కుటుంబ వ్యక్తిగత కారణాల వల్ల రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు తెలిపారు.మరోవైపు నెల్లూరు జిల్లాలో వైసీపీ పేరు చెప్పి భారీ ఎత్తున ప్రభుత్వం గనుల్ని మూయించివేయడాన్ని అనిల్ యాదవ్ తీవ్రంగా తప్పుబట్టారు. నెల్లూరు జిల్లాలో ఈ ప్రభుత్వం రాకముందే అక్రమ మైనింగ్ పై 255 కోట్ల మేర జరిమానా విధించారు. దాన్ని ప్రభుత్వం వసూలు చేసుకోవడంలో తప్పులేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మైనింగ్ ఆపేసి తనిఖీలు చేశారని, రిపోర్ట్ వచ్చాక గనులు తెరిచారా అని ప్రశ్నించారు.పెనాల్టీ లేనివి తెరవకుండా పెనాల్టీ ఉన్న మైన్లను ఓపెన్ చేశారని అనిల్ ఆరోపించారు. జిల్లాలో యాక్టివ్ మైన్స్ 100 ఉన్నాయని, వీటిని ఎందుకు ఓపెన్ చేయకుండా ఎంపిక చేసిన 30 మాత్రమే ఓపెన్ చేశారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో ప్రభుత్వానికి జిల్లా నుంచి 150 కో ట్లు వస్తే ఇప్పుడు 30-40 కోట్లు మాత్రమే వస్తున్నాయని గుర్తుచేశారు. మైన్లు మూసివేత వల్ల 10 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు.మైన్లు తెరవారని ఓనర్లు కోర్టుకెళ్లారని, ఫిబ్రవరి 10 కల్లా చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పినా వినకపోవడంతో కోర్టు ధిక్కార పిటిషన్లు వేశారని అనిల్ గుర్తుచేశారు. మైన్లు తెరవకపోవడం వల్ల వేలాది మంది ఉపాధి కోల్పోతున్నారని ఫెమీ ప్రభుత్వానికి లేక రాసిందని అనిల్ తెలిపారు. ఎంపీ వేమిరెడ్డికి సంబంధించిన ఇద్దరు మాత్రమే ఇప్పుడు మైనింగ్ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ చర్యల వల్ల గనుల పరిశ్రమపై ఆధారపడిన ఎంతో మంది నష్టపోతున్నారని ఆరోపించారు. వారి ఉసురుపోవద్దని ప్రభుత్వానికి సూచించారు. జి ల్లాలో గనుల మైనింగ్ ఆధారాల్ని బయటపెట్టారు.

## తిరుమల శ్రీవారి ఆలయం మహాద్వారం వద్ద తోసుకున్న భక్తులు



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. వేసవి సెలవులు తోడు కావడం వల్ల శ్రీవారిని దర్శించుకోవడానికి దేశం నలు మూలల నుంచి వచ్చే భక్తులతో క్రిక్కిరిసిపోతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్లమెంట్లు కిటకిట లాడుతున్నాయి. కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో ట్రావెలర్స్ బంగళా, శిలాతోరణం వరకూ క్యూలైన్ ఏర్పడుతోంది.వారాంతపు రోజుల్లో భక్తుల రద్దీ మరింత అధికంగా ఉంటోంది. శనివారం నాడు శ్రీవారి దర్శించుకున్న భక్తుల సంఖ్య 80 వేలను అధిగమించింది. ఆ ఒక్క రోజే 84,113 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 33,868 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 15 నుంచి 18 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు.గంటలపాటు కంపార్ట్‌మెంట్లు, క్యూలైన్‌లల్లో వేచివుండాల్సి రావడం భక్తుల్లో అసహనానికి దారి తీస్తోంది. ఒకరినొకరు తోసుకోవడానికి, పరస్పరం ఘర్షణ పడటానికి కారణమౌతోంది. తాజాగా శ్రీవారి ఆలయం మహా ద్వారం వద్ద కొందరు భక్తులు గొడవ పడ్డారు. ఒకరినొకరు తోసుకున్నారు.దీనికి సంబంధించిన ఓ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. సమాచారం అందిన వెంటనే ఆలయ సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, భక్తులకు సర్దిచెప్పారు. క్యూలైన్‌ను క్రమబద్ధీకరించారు. ఒక దశలో వారు చెప్పినా వినకుండా భక్తులు తోపులాటకు దిగడం కనిపించింది.

## బోరుగడ్డ వ్యవహారంలో మరో బిగ్ ట్విస్ట్ కూటమి సర్కార్ కు షాక్



**అనంతపురం :**వైసీపీ సానుభూతిపరుడు, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ కుమార్ కు భారీ ఊరట దక్కింది. గత వైసీపీ ప్రభుత్వంలో కూటమి నేతలు నారా లోకేష్, పవన్ కళ్యాణ్, చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో పలు కేసులు ఎదుర్కొంటున్న బోరుగడ్డ అనిల్ బెయిల్ వ్యవహారంలో చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఫేక్ సర్టిఫికెట్ పెట్టి గతంలో హైకోర్టు ఇచ్చిన బెయిల్ ను పొడిగించుకున్నారనే అభియోగాల్ని ఎదుర్కొంటున్న ఆయనకు అనూహ్యంగా మరో రూటులో ఊరట లభించింది.

బోరుగడ్డ అనిల్ తన తల్లి అనారోగ్యాన్ని కారణంగా చూపుతూ గతంలో హైకోర్టు నుంచి బెయిల్ తీసుకున్నారు. అనంతరం ఫేక్ మెడికల్ సర్టిఫికెట్ పెట్టి బెయిల్ పొడిగింపు కోరారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంపై హైకోర్టు విచారణ జరుపుతోంది. అదే సమయంలో తనకు రెగ్యులర్ బెయిల్ కావాలంటూ దాఖలు చేసిన మరో పిటిషన్ ను విచారణ జరిపేందుకు హైకోర్టు అంగీకరించకపోవడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయినా ఆయనకు ఊరట దక్కలేదు.గతంలో ఫేక్ మెడికల్ సర్టిఫికెట్ పెట్టి బెయిల్ పొడిగించుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బోరుగడ్డ అనిల్ కు ఈ వ్యవహారం తేలకముందే రెగ్యులర్ బెయిల్ పై విచారణ జరిపేందుకు హైకోర్టు అంగీకరించడం లేదు. ఈ నేపథ్యంలో అనంతపురం కోర్టులో బోరుగడ్డ అనిల్ కు బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి కీలక తీర్పు ప్రకటించారు. అదీ 90 రోజుల గడువులోకా ఛార్జిషీట్ వేయలేదనే కారణంతో ఆయనకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేశారు.అనంతపురం కోర్టులో పీపీ ఈశ్వరమ్మ సకాలంలో ఛారిషీట్ దాఖలు చేయకపోవడంతో బోరుగడ్డకు బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. అయితే వైసీపీ హయాంలో నియమించిన పీపీ ఈశ్వరమ్మ ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారని ప్రభుత్వ వర్గాలు అనుమానిస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ గా ఉంది. హైకోర్టులో పిటిషన్ పెండింగ్ ఉండగానే అనంతపురంలో కోర్టులో బోరుగడ్డకు బెయిల్ లభించిన వ్యవహారం ప్రభుత్వానికి షాకిచ్చింది.

## ఎండల దెబ్బకు తట్టుకోలేక ఎక్కువసేపు ఏసీలలో ఉంటున్నారా



**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాలలో ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటి నిప్పుల కుంపటిని తలపిస్తున్న పరిస్థితి ఉంది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాలలోనూ ఏసీల వాడకం బాగా పెరిగింది. విపరీతమైన ఎండల ధాటికి తట్టుకోలేక గంటలకొద్దీ ఎసి రూముల్లో కూర్చుంటున్నారు జనాలు. అయితే ఏసీ అధికంగా ఉపయోగించడం వల్ల అనేక అనారోగ్యాలు కలుగుతాయని చెబుతున్నారు వైద్యులు.ఎక్కువసేపు ఏసీలలో ఉంటే జరిగేదిదేఏసీ అధిక వినియోగం వల్ల ఆరోగ్యం పైన ఎటువంటి ప్రభావం పడుతుందో ప్రస్తుతం తెలుసుకుందాం.ఏసీని అధికంగా ఉపయోగించడం వల్ల శరీరంలో తేమ తగ్గిపోతుంది. ఎక్కువ సమయం ఏసీలో గడపడం వల్ల చర్మం పొడిబారుతుంది. ఒళ్ళు కాస్త దురదగా అనిపించే ప్రమాదం ఉంటుంది. ఏసీ అధిక వినియోగం వల్ల కళ్ళు పొడిబారుతాయి.కంప్యూటర్లు, ల్యాప్టాప్ల మీద ఎక్కువ సమయం వర్క్ చేసే వారికి కూడా కళ్లు పొడిబారే సమస్య వస్తుంది. ఇలాంటి వాళ్లు ఎక్కువ సేపు ఏసీ లలో ఉండడం వల్ల సమస్య మరింత తీవ్రతరమవుతుంది. కళ్ళ దురద, చిరాకు పెరుగుతాయి. ఫలితంగా కంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి.ఏసీలలో చర్మ ఆరోగ్యంపై ప్రభావంఏసీలో అధికంగా ఉండటం వల్ల చర్మంలో సహజంగా ఉండే నూనె ఉత్పత్తి తగ్గుతుంది. దీంతో చర్మం డీహైడ్రేట్ అవుతుంది. ఏసీ నుండి వచ్చే పొడి గాలికి చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏసీల వల్ల రోసేసియా, సోరియాసిస్, తామర వంటి చర్మ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి.ఏసీతో అకాల వృద్ధాప్యంఏసీ లలో ఎక్కువగా ఉండటం వల్ల అకాల వృద్ధాప్యం వస్తుంది. చర్మం ముడతలు పడిపోతుంది. చర్మంలో ఎలాస్టిసిటీ తగ్గుతుంది. ఏసీ లలో ఎక్కువగా ఉండటం వల్ల జుట్టు దెబ్బతింటుంది. జుట్టు పొడిబారి ఎక్కువగా రాలిపోతుంది. దద్దుర్లు, అలర్జీలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.ఏసీలో ఎక్కువసేపు ఉండటం వల్ల శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఉబ్బసం, ఇతర అంటూ వ్యాధులు వచ్చే అవకాశముంది. ముఖ్యంగా చర్మం డీహైడ్రేట్ అవుతుంది కాబట్టి కంటిన్యూగా ఏసీలో ఉండకుండా మధ్యమధ్యలో గ్యాప్ ఇస్తూ ఉంటే మంచిది. ఎక్కువ నీటిని తీసుకోవడం మంచిది.

## డోలీ పోయి.. ట్రాలీ వచ్చె



**మహబూబాబాద్ :**ఆ పూరింట్లో నుంచి భరించలేని నొప్పులతో నెలలు నిండిన మహిళ హృదయ విదారకంగా అరుస్తోంది. తక్షణమే ఆసుపత్రికి తీసుకెళ్లాలి. అంబులెన్స్ రావడానికి ఆ కొండ మీదకు సరైన దారి కూడా లేదు. కాలిబాట తప్ప మరోదారి లేదు. గ్రామస్తులే డోలీ కట్టుకొని బయలు దేరారు. ఆసుపత్రికి చేరేలోపు... ఆ ఎగుడు దిగుడు దారిలో డోలీ మోసేవారు చాలా ఇబ్బందులు పడసాగారు. చివరికి దారిలోనే ఆమె ప్రసవిం చింది. కొండ ప్రాంతాల్లో అప్పుడప్పుడు జరిగే ఇలాంటి సంఘటనలు మీడియాలో చూసి చలించిపోయారు షణ్ముఖరావు. 'అయ్యో' అని అందరిలాగే జాలి పడి మిన్నకుండలేక, పరిష్కారం దిశగా ఆలోచించారు. ఫలితమే సరికొత్త 'డోలీ అంబులెన్స్'.'నాకు ఒక్క రూపాయి లాభం కూడా వద్దు. రోడ్డు సౌకర్యం లేని మారుమూల ప్రజలకు ఈ డోలీ అంబులెన్స్ అందుబాటులో ఉండి... వారి ప్రాణాలు కాపాడితే చాలు' అంటారు రేపల్లె షణ్ముఖరావు.తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా, కంబాలపల్లి గ్రామంలో ఆయన మోటార్ మెకానిక్. కేవలం పదో తరగతి వరకే చదివారు. చదువు కొనసాగించడంలో ఎదురైన అనేక అడ్డంకులు ఆయన ఆవిష్కరణ పటిమకు అడ్డంకి కాలేదు. అద్భుతమైన ఇంజనీరింగ్ నైపుణ్యంతో గ్రామీణ ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక యంత్రాలను అభివృద్ధి చేశారాయన. అవన్నీ వ్యవసాయ ఖర్చులను తగ్గించడమేగాక, మానవ శ్రమను సులభతరం చేస్తున్నాయి. ఐఐటీ నిపుణులతో పోటీ పడుతూ జాతీయ స్థాయి ఇన్నోవేటర్‌గా గుర్తింపు, ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్నారు.'అటవీ ప్రాంతాల్లో కొన్ని చోట్ల కేవలం కాలిబాట మాత్రమే ఉంటుంది. కొన్నిసార్లు మోటార్ బైక్ కూడా వెళ్లడం కష్టమే. దారంతా వాగులు వంకలు, రాళ్లు, ఎత్తుపల్లాలుగా ఉంటుంది. అలాంటి చోట అనారోగ్యంతో బాధపడే 70 నుంచి 80 కిలోల బరువున్న మనిషిని డోలీలో భుజాలపై మోస్తూ వెళ్లడం ఒకరకంగా అసాధ్యమే. ఎగుడు దిగుడు రహదారుల్లో అడుగులు వేయడం చాలా కష్టం. ఈ శ్రమను చాలాకాలంగా చూస్తున్నా. వాళ్ల శ్రమను తగ్గించి రోగులను సకాలంలో ఆసుపత్రికి చేర్చాలనే తపనతో డోలీ అంబులెన్స్‌కు రూపకల్పన చేశా' అన్నారు షణ్ముఖరావు.

## నకిలీ దేశ గురువు మాయాజాలం



**జనగామ జిల్లా:** పాలకుర్తి మండలం, విస్నూర్ గ్రామ ప్రజల అమాయకత్వాన్ని, వారి మూఢనమ్మకాలను అసరాగా చేసుకుని అందినకాడికి దోచుకున్న నకిలీ దేశ గురువు మాయాజాలం వెలుగులోకి వచ్చి ంది. దేశ గురువు పేరుతో నకిలీ గుర్రం బాబా లక్షల రూపాయలు వసూలు చేశాడు. అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేశాడు. మోసాన్ని గ్రహించిన గ్రామంలో యువకులు నకిలీ దేశ గురువును పట్టుకుని నిలదీశారు. అయితే వారి నుంచి తప్పించుకుని పరారయ్యాడు. బాబా అనుచరులను పట్టుకుని గ్రామస్తులు బంధించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈ బాబాలు దేవుడు, పూజలపై విపరీతమైన నమ్మకం ఉన్నవారినే వారు టార్గెట్‌గా చేసుకుని మోసాలకు పాల్పడుతుంటారు. మెల్లగా వారి ముగ్గులో దింపుతారు. మీకు జీవితంలో ఇలా జరిగింది, అలా జరగబోతుందని మాయ మాటలు చెబుతారు.

## కుల గణన ఎప్పుడు పూర్తి చేస్తారు



**న్యూఢిల్లీ :** కుల గణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారో కేంద్రం స్పష్టం చేయాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా డిమాండ్ చేశారు. విధాన పరమైన నిర్ణయాలు ఎప్పుడు తీసుకుంటారనే దానిపై సమాధానం చెప్పా లన్నారు. కుల గణనను నాలుగేళ్లుగా పెండింగ్‌లో పెట్టారని గుర్తు చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణతో కలిసి ఆయన మీడియాతో శనివారం మాట్లాడారు.కుల గణన చేయాలని తాము ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలోనూ కుల గణనకు మద్దతు తెలిపామని, అన్నివిధాలా సహకరించామని స్పష్టం చేశారు. రిజర్వేషన్ ఫలాలు అర్హులందరికీ అందాలంటే జన గణనలో కుల గణన అవసరమని అన్నారు. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితిని కేంద్రం తొలగించాలని చెప్పారు.

## అతడి రక్తం నుంచి పాము విషానికి విరుగుడు..



**అమెరికా:**వినేందుకే ఒళ్లు జలదరించే ఉదంతాలు.. వాస్త వాలన్న విషయాన్ని నమ్మేం దుకు కాస్త కష్టమవుతుం టుంది. ఇప్పుడు చెప్పే వ్యక్తికి సంబంధించిన వివరాలు కూడా ఆ కోవకే వస్తాయి. వందల సంఖ్యలో పాముకా ట్లతోనూ.. పాము విషాన్ని క్రమపద్ధతిలో ఎక్కించుకున్న ఒక వ్యక్తి రక్తం నుంచి అమెరికా వైద్యులు విషానికి విరుగుడును డెవలప్ చేశారు. విన్నంతనే నమ్మశక్యంగా అనిపించని రీతిలో ఉండే ఈ వ్యక్తి పేరు తిమోతీ ఫ్రీడ్. ఇతడు అమెరికాలోని విస్కాన్సిన్ లో ఉంటారు.ఇతడికి విష సర్పాలు అంటే ఆసక్తి ఎక్కువ. తన ఇంట్లో పదుల సంఖ్యలో పాముల్ని పెంచుకుంటూ ఉంటాడు. ఒకవేళ.. పొరపాటున పాములు కాటు వేస్తే.. ఆ విషంతో తనకు ఇబ్బంది ఎక్కించుకునేవాడు.

## ఐఎంఎఫ్ బోర్డు నుంచి డాక్టర్ క్రిష్ణ మూర్తిని తొలగించిన భారత్



**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ.. సింపుల్ గా చెప్పాలంటే ఐఎంఎఫ్. ఈ బోర్డు నుంచి డాక్టర్ క్రిష్ణమూర్తి సుబ్రమణియన్ ను తొలగిస్తున్నట్లుగా భారతప్రభుత్వం కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఈ నిర్ణయం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఓవైపు ఈ సంస్థ నుంచి దాయాది పాక్ కు నిధులు ఎట్టి పరిస్థితుల్లో విడుదల చేయొద్దంటూ భారత్ కోరిన టైంలోనే ఈ మార్పు చోటు చేసుకోవటం గమనార్హం.భారత ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఐఎంఎఫ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్థానం ఖాళీ అయినట్లుగా ప్రకటించింది. నిజానికి ఈ పదవికి 2022 ఆగస్టులో క్రిష్ణమూర్తిని నియమించిన భారత ప్రభుత్వం ఇప్పుడు ఆయన్ను తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయన పదవీ కాలం ఈ ఏడాది నవంబరు వరకు ఉంది. ఈ లోపే ఆయన్ను తొలగించటం వెనుక బోలెడు కారణాలు ఉన్నట్లుగా చెబుతున్నారు.ఐఎంఎప్ పని తీరు పైనా.. దాని డేటా మెకానిజం మీదా క్రిష్ణమూర్తి చేస్తున్న తీవ్ర విమర్శలు కూడా తాజా నిర్ణయానికి కారణమని భావిస్తున్నారు. అంతేకాదు.. భారత్ ఆర్థిక శక్తిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయంటూ ఆయన చేస్తున్న విశ్లేషణలు.. ఆ వాదనకు బలం చేకూరేలా ఆయన ఇండియా ఏ100 పుస్తకం కోసం ఆయన భారీ ఎత్తున ప్రచారం చేసుకుంటున్నారు. ఈ అతి ప్రచారం కూడా ఆయనపై వేటు పడటానికి కారణమంటున్నారు.మరోవైపు..ఈ స్థానాన్ని ప్రస్తుతం ఆర్థిక కార్యదర్శిగా ఉన్న అజయ్ సేత్ ను నియమిస్తారని చెబుతున్నారు. వచ్చే నెలలో జాతీయ ఆర్థిక కార్యదర్శిగా రిటైర్ అవుతున్న నేపథ్యంలో.. ఆయన్ను ఐఎంఎఫ్ లోకి తీసుకుంటారని చెబుతున్నారు. నిజానికి కొద్ది రోజుల క్రితమే పాక్ కు ఇవ్వబోయే ఆర్థిక సాయంపై భారత్ కీలక సూచన చేయటం తెలిసిందే. ఈ నెల 9న ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం జరగనుంది. ఇందులో పాకిస్తాన్ కు ఇవ్వబోయే ఆర్థిక సాయం గురించి చర్చించబోతున్నారు. అయితే.. ఈ ఫండింగ్ ఇవ్వొద్దని.. ఈ నిధుల్ని ఉగ్రవాదులకు తరలిస్తోందని భారత్ తీవ్రంగా ఆరోపిస్తోంది. ఇలాంటి వేళలో భారత్ కు చెందిన డాక్టర్ క్రిష్ణమూర్తిని తొలగించటం ఆసక్తికరంగా మారింది.

## లోకేష్ కి పెద్దల దీవెనలు ఏపీ రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారారు



**అమరావతి:**నారా లోకేష్ ఈ రోజు ఏపీ రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారారు. ఒకనాడు ఆయనను అంతా పప్పు అనేవారు. అయితే తన మీద అంతా అలా సెటైర్లు వేసిన నోళ్ళకే రెడ్ బుక్ క్రియేటర్ గా మారి మరీ చెక్ పెట్టేస్తున్నారు. లోకేష్ ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఎదుగురున్నారు. లోకేష్ 2.0 అన్నది ఏంటో 2024 ఎన్నికల ముందు నుంచి చూపిస్తున్నారు.ఈ రోజున ఆయన పార్టీలో ప్రభుత్వంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తండ్రి చంద్రబాబుని అనుసరిస్తూనే పాలిటిక్స్ లో తనకంటూ ఒక కొత్త ఒరవడిని సృష్టించుకున్నారు. తండ్రి ఐటీ అంటే కుమారుడు వాట్సప్ గవర్నెన్స్ ని తెచ్చారు. ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నారు.ఇక అన్నింటికీ మించి లోకేష్ మెచ్యూరిటీ లెవెల్స్ బాగా పెరిగాయి. ఆయన ప్రభుత్వ మంత్రిత్వ శాఖల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నారు. అలాగే లోకేష్ ప్రసంగాలు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశంలో భావి వారసుడిగా లోకేష్ కీర్తించబడుతున్నారు.అయితే ఇంట గెలిస్తే చాలదు రచ్చ గెలవాలి. పైగా ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది. బీజేపీకి ఏపీలో బలం ఎంత అన్నది పక్కన పెడితే నైతికంగా ఆ పార్టీ మద్దతు ఏ పని చేసినా కావాల్సి వస్తోంది. దాంతోనే లోకేష్ విషయంలోనూ ముందు కేంద్ర పెద్దల ఆలోచనలు ఎలా ఉన్నాయన్నది టీడీపీ అధినాయకత్వం జాగ్రత్తగా బేరీజు వేసుకుంటోంది.గతంలో అయితే వారసత్వ రాజకీయాల మీద బీజేపీ గట్టి పట్టుదల మీద ఉండేది. ఇపుడు అలా కాదు, బీజేపీ రాజకీయ అనివార్యతను గుర్తించి దానికి తగినట్లుగా ముందుకు సాగుతోంది అని చెప్పాలి. ఏపీలో చూస్తే చంద్రబాబుతో దోస్తీ చేస్తూనే భవిష్యత్తు ఆలోచనలు బీజేపీ చేస్తోంది. ఆ నేపథ్యంలో బీజేపీకి లోకేష్ సైతం మంచి నాయకుడిగా కనిపిస్తున్నారు. అందుకే ప్రధాని మోడీ సైతం లోకేష్ ని తనను వచ్చి కలవాలని కోరడం జరుగుతోంది. బీజేపీకి దాని రాజకీయ అవసరాలు ఉన్నాయి. అలాగే ఏపీలో చూస్తే టీడీపీ తిరుగులేని స్థితిలో ఉంది. దాంతో తెలుగుదేశంతో చెలిమి మరింత కాలం కొనసాగించాలన్నదే బీజేపీ ఆలోచనగా కనిపిస్తోంది. చంద్రబాబుతో పాటుగా లోకేష్ కూడా టీడీపీలో అతి ముఖ్య పాత్ర పోషిస్తున్న క్రమంలో ఈ విషయాలను జాగ్రత్తగా గమనిస్తున్న బీజేపీ లోకేష్ ని సైతం ప్రోత్సహిస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో పాటు కేంద్ర బీజేపీ పెద్దలు కూడా టీడీపీ రాజకీయ వారసుడి విషయంలో అనుకూలంగానే ఉన్నట్లుగా ప్రచారం అయితే సాగుతోంది.

ఈ రోజు అంటే కాదు కానీ ఏదో రోజున లోకేష్ ఏపీకి ముఖ్యమంత్రి అవుతారని తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు నమ్ముతున్నారు. ఇక చంద్రబాబు విషయానికి వస్తే ఆయన అమరావతి రాజధాని ప్రాజెక్టు విషయంలో పట్టుదలగా ఉన్నారు. ఈ టెర్మ్ లోగా దానిని కంప్లీట్ చేయాలన్నది ఆయన ఆలోచన. అలాగే పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం ఒక టార్గెట్ పెట్టుకుంది.2029 నాటికి ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఆ ఎన్నికల్లోనూ విజయం తమకు తప్పక దక్కుతుంది అన్న ఆశలు ఉన్నాయి. ఆ మీదట లోకేష్ పట్టాభిషేకం చాలా సులువుగా అసాధ్యుతుంది అని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర బీజేపీ పెద్దల నుంచి తగినంత సానుకూలతను సొంతం చేసుకుంటే ఏ రకమైన చీకూ చికాకులూ లేకుండా లోకేష్ ఏపీకి భావి సారధి అవుతారని అంటున్నారు. దానికి అనుగుణంగా సాగుతున్న పరిణామాల్లో కేంద్ర బీజేపీ పెద్దలు కూడా లోకేష్ కి తమదైన దీవెనలు అందిస్తున్నారు.

## అమెరికా వద్దు..ఆస్ట్రేలియానే ముద్దు



**ఆస్ట్రేలియా:**అభ్యసించడానికి ఎంచుకుంటున్న దేశాల జాబితాలో ఆస్ట్రేలియా ఇప్పుడు అగ్రస్థానంలో నిలిచింది. అంతర్జాతీయ విద్యా సేవల సంస్థ ఎడ్యుకేషన్ మార్చి 2025లో నిర్వహించిన సర్వే ప్రకారం.., అమెరికాను వెనక్కి నెట్టి ఆస్ట్రేలియా మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. అదే సమయంలో కెనడా ప్రజాదరణ మరింత క్షీణించింది.సర్వేలో పాల్గొన్న భారతీయ విద్యార్థుల్లో 28% మంది ఆస్ట్రేలియాను తమ మొదటి ప్రాధాన్యతగా ఎంచుకున్నారు. ఆ తర్వాతి స్థానాల్లో అమెరికా యునైటెడ్ కింగ్‌డమ్ ఉన్నాయి. గత ఏడాది మార్చి (2024)తో పోలిస్తే కెనడా ఆరు శాతం పాయింట్లు తగ్గి కేవలం 13% వద్ద నిలిచింది.'ఎమర్జింగ్ ఫ్యూచర్స్ సెవెన్ వాయిస్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ స్టూడెంట్' నివేదిక కోసం ప్రపంచవ్యాప్తంగా 6,000 మందికి పైగా విద్యార్థుల అభిప్రాయాలు సేకరించగా, వారిలో సుమారు 1,400 మంది భారతీయులే ఉన్నారు. ఆస్ట్రేలియా ప్రజాదరణ పెరగడానికి ప్రధాన కారణాలుగా దాని విశ్వవిద్యాలయాల మెరుగైన ప్రపంచ ర్యాంకింగ్‌లు వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ 2025లో టాప్ 200లో 15 ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాలు ఉన్నాయి) , ఆస్ట్రేలియా-భారతదేశ ఆర్థిక సహకారం .. వాణిజ్య ఒప్పందం ద్వారా లభించిన పోస్ట్-స్టడీ వర్క్ పర్మిట్ కాల పరిమితి పెంపును నివేదిక పేర్కొంది.అమెరికా ఇప్పటికీ భారతీయ విద్యార్థులకు ఒక మంచి ఎంపికగా నిలుస్తోంది. 22% మంది దీనిని మొదటి ఎంపికగా భావిస్తున్నారు. అక్కడి విద్యా ప్రమాణాలు, ఉద్యోగ అవకాశాలు.. పోస్ట్-స్టడీ వర్క్ వీసా విధానాలను విద్యార్థులు ఇప్పటికీ విలువైనవిగా పరిగణిస్తున్నారు. ఆస్ట్రేలియా, అమెరికా అగ్రస్థానాల్లో ఉన్నప్పటికీ ఆర్థిక అంశాలు భారతీయ విద్యార్థుల నిర్ణయాలను గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో మూడింట రెండు వంతుల (66%) మందికి ఖర్చు అతి పెద్ద ఆందోళనగా ఉంది, ఆ తర్వాత వీసా సమస్యలు (47%) ప్రధానంగా ఉన్నాయి. ట్యూషన్ ఫీజులు మరియు పొదుపు అవసరాలు వంటి ఆర్థిక అంశాలు రోజురోజుకు చాలా ముఖ్యమైనవిగా మారుతున్నాయి. స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉంటే (55%), లేదా పార్ట్ టైమ్ పని అవకాశాలు ఉంటే (54%) తమ అధ్యయన గమ్యస్థానాన్ని మార్చుకుంటామని సగానికి పైగా భారతీయ విద్యార్థులు తెలిపారుఇతర ముఖ్యమైన సవాళ్లలో గృహ ఖర్చులు (43%) మరియు పార్ట్ టైమ్ ఉద్యోగాలతో పాటు చదువులను నిర్వహించడం (39%) ఉన్నాయి. అయినప్పటికీ, విదేశాల్లో చదువుకోవడానికి భారతీయ విద్యార్థులకు ప్రధాన ప్రేరణ వారి కెరీర్ అభివృద్ధి. సర్వే ప్రకారం, 77% మంది తమ ఉపాధి అవకాశాలను మరియు ఆదాయ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అంతర్జాతీయ విద్యను ఎంచుకుంటున్నారు.

## ఒక్క బాంబుతో సిటీ ఖతం అయినా వేల టన్నుల అణ్వాయుధాలు



**జమ్మూ కాశ్మీర్:**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. రెండు దేశాల మధ్య యుద్ధం జరిగే అవకాశం ఉందని కూడా కొందరు భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మరోసారి భారత్ మీద అణుదాడి చేస్తామంటూ బెదిరిస్తోంది. ఒకవేళ భారత్ దాడి చేస్తే తాము అణుబాంబులు ఉపయోగిస్తామని పదే పదే హెచ్చరిస్తోంది. ఒకవేళ నిజంగా యుద్ధం జరిగితే దాని ఫలితాలు ఊహించలేనంత భయంకరంగా ఉండనున్నాయి.భారత్, పాకిస్తాన్ రెండూ అణ్వాయుధాలు కలిగిన దేశాల జాబితాలో ఉన్నాయి.ఈ రెండు దేశాల వద్ద అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగల అనేక క్షిపణులు ఉన్నాయి. ఈ క్షిపణులు రెండు దేశాలలోని అనేక నగరాలను టార్గెట్ చేయగలవు. ఒకవేళ భారత్, పాకిస్తాన్ ఈ క్షిపణులను ఉ పయోగిస్తే భారీ విధ్వంసం జరుగుతుంది.కేవలం 9 దేశాల వద్దే అణుబాంబులుభారత్ , పాకిస్తాన్‌తో సహా ప్రపంచంలో కేవలం తొమ్మిది దేశాల వద్ద మాత్రమే అణ్వాయుధాలు ఉన్నాయి. అవి..రష్యా, అమెరికా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్, భారత్, పాకిస్తాన్, ఉత్తర కొరియా, ఇజ్రాయెల్. ఈ దేశాల వద్ద మొత్తం 12,121 అణ్వాయుధాలు ఉన్నాయి. వాటిలో రష్యా వద్ద అత్యధికంగా 5580 అణ్వాయుధాలు ఉన్నాయి. ఈ జాబితాలో అమెరికా రెండో స్థానంలో ఉంది. దాని వద్ద 5044 అణ్వాయుధాలు ఉన్నాయి. ప్రపంచంలోని మొత్తం అణ్వాయుధాలలో 90 శాతం రష్యా, అమెరికా వద్దనే ఉన్నాయి .ఒక్క బాంబుతో నగరం బూడిదఅణుబాంబులను ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలుగా చెబుతారు. చివరి సారిగా ఈ బాంబును రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా జపాన్‌పై ఉపయోగించింది. ఆ దాడిలో జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి పూర్తిగా నాశనమయ్యాయి. లక్షలాది అణ్వాయుధాలు ఉన్నాయి.

## షర్మిలకు 'లైన్' తెలీడం లేదా ముందు తాము నడిచే దారి తెలియాలి



**అమరావతి:**రాజకీయాల్లో ఉన్నవారికి.. ముందు తాము నడిచే దారి తెలియాలి. తాము ఎంచుకున్న మార్గంలో నడక తెలియాలి. ఈ రెండు తెలియకపోతే.. తప్పటడుగులు తిప్పలు తెస్తాయి. ఫక్తు ఏపీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల పరిస్థితి ఇలానే ఉందని అంటున్నారు పరిశీలకులు. ఆమె ఎంచుకున్న ఏంటో ఆమె కైనా తెలుస్తోందా? అనేది ప్రశ్న. కొన్నాళ్లు అన్న జగన్‌పై విరుచుకుపడతారు. మరికొన్నాళ్లు.. ప్రజలంటా రు. వారి సమస్యలైనా పట్టించుకుంటున్నారా? అంటే లేనే లేదు.తాను ప్రాతినిధ్యం వహించి పోటీ చేసిన కడప జిల్లా కడప పార్లమెంటు స్థానంలోగత ఏడాది షర్మిల ఓడిపో యారు. అయితే.. అప్పట్లో తాను ఓడిపోయినా.. నియోజకవర్గానికి వస్తానని.. అక్కడే రాజకీయాలు చేస్తానని ప్రకటించారు. కానీ.. ఇప్పటి వరకు 10 మాసాలు దాటి పోయినా.. షర్మిల కడప నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడలేదు. నాలుగు సార్లు ఆమె కడపకు వెళ్లినా.. తండ్రి సమాధి వద్ద నివాళులర్పించారే తప్ప.. నియోజకవర్గం ప్రజల బాగోగులను పట్టించుకోలేక పోయారు.ఇక, రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తానని చెప్పిన షర్మిల.. ఇప్పటి వరకు హైదరాబాద్, విజయవాడలలోనే మకాం పెట్టుకుని సోషల్ మీడియా రాజకీయాలకే పరిమితం అయ్యారు. ఇక, తాజాగా మోడీని తిట్టాలన్నది ఆమె కోరిక కావొచ్చు. ఎందుకంటే.. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెడుతున్నది మోడీనేనని పార్టీ అధినాయకత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె నేరుగా మోడీని కామెంట్లు చేయొచ్చు. కానీ.. అవి వర్కవుట్ అయ్యే అవకాశం లేకపోవడంతో చంద్రబాబును మధ్యలోకి లాగి మోడీని ముడిపెడుతూ.. విమర్శలు గుప్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీలోనే ఆమెకు వ్యతిరేకంగా కామెంట్లు వినిపిస్తున్నాయి.నవ్యాంధ్ర నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదే. అని అంటున్న షర్మిల.. ఈ పదేళ్ల కాలంలో ఏం చేశారన్నది ప్రశ్న. నూతన రాజధానిలో మౌలిక సదుపాయాలు కల్పన కేంద్రం కల్పించి ఇవ్వాల్సిందేనని చెబుతున్న షర్మిల నాడు విభజన చ ట్టంలో ఏపీకి అన్యాయం చేసింది సొంత పార్టీనేనని కూడా చెప్పి ఉంటే.. ప్రజలు నిజంగా షర్మిలను మెచ్చుకుంటారు.ఆనాడు 2015లో మట్టి కొట్టారు. నేడు సున్నం కొట్టి వెళ్ళారు. అని చెబుతున్న షర్మిల..అంటున్నారు పరిశీలకులు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## వికలాంగుల అభివృద్ధికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

**న్యాయం కోసం.మే 13న డైరెక్టర్ కార్యాలయం ముట్టడి**
**ప్రభుత్వ ఉద్యోగాల్లో రోస్టర్ 10లోపు మార్చాలి**
**ఎన్పిఆర్డి రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షుడు ఆశన్న భుజంగ రెడ్డి**



**షాద్ నగర్ మే04:**తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది వికలాంగులు న్యాయ హక్కుల కోసం పోరాడుతున్నారు. వికలా ంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) రాష్ట్రస్థాయి పిలుపు మేరకు మే 13న వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి చేపట్టనున్నట్లు రంగారెడ్డి జిల్లా వికలాంగుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భం గా.మా ట్లాడుతూ...వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ 10లోపే ఉండేలా మార్చాలని, వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణలో 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2014లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 10.48 లక్షల మంది వికలాంగులుండగా, కేవలం 4,90,044 మందికే పెన్షన్లు లభిస్తున్నాయి.ఆర్ పి డబ్ల్యూ డి చట్టం (2016), మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ (2017) అమలులో విఫలమవుతున్నట్టు వేదిక పేర్కొంది.వికలాంగులపై జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, మహిళా వికలాంగుల రక్షణపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో స్పెషల్ విద్యా సంస్థలు లేకపోవడం వల్ల చాలా మంది వికలాంగ విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారు.ప్రభుత్వ శాఖల్లో ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలవ్వడం లేదని, వికలాంగుల వివాహ ప్రోత్సాహకాన్ని రూ.2 లక్షలకు పెంచాలని, ఇద్దరు వికలాంగులు పెళ్లి చేసుకుంటే రూ.5 లక్షల ప్రోత్సాహకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మోటారైజ్డ్ వాహనాలు, పరికరాల పంపిణీ,ఆర్ టి సిలో ఉచిత ప్రయాణం వంటి మౌలిక సదుపాయాలు అందించాలని కోరారు.ప్రతి మండలంలో భవిత్ సెంటర్లు ఏర్పాటు చేసి, మండల సమాఖ్యల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్ హెచ్ సిసిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, తీవ్ర వైకల్యం కలిగిన వారికి ప్రత్యేక అలవెన్స్ రూ.25,000 ఇవ్వాలని వేదిక డిమాండ్ చేసింది.వికలాంగుల సమస్యలపై ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా పాలమూరు ఎంపీ శ్రీమతి డి కెఅరుణమ్మ జన్మదిన వేడుకలు

**బీజేపీ అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**
**ముఖ్య అతిథి గా పాల్గొన్న నియోజక వర్గ ఇంచార్జ్ అందే బాబయ్య**



**షాద్ నగర్ మే04:**షాద్‌నగర్ పట్టణంలో బీజేపీ అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో బీజేపీ జాతీయ నాయ కురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్య రాలు డీకే అరుణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందె బాబయ్య హాజరై, కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"డీకే అరుణ తెలంగాణలో మహిళా నాయకత్వానికి ప్రతీక. నిబద్ధత, దీక్ష, ప్రజల పట్ల ప్రేమతో ఆమె చేస్తున్న రాజకీయ ప్రస్థానం ప్రతి బీజేపీ కార్యకర్తకు ప్రేరణ. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభివృద్ధిలో ఆమె పాత్ర అనన్యసమానం. ప్రజా సమస్యలపై ఆమె గళమెత్తిన తీరు దేశ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ రోజు ఆమె పుట్టినరోజు సందర్భంగా మనం ఎంతో గర్వంగా, ఆనందంగా ఈ వేడుక జరుపుకుంటున్నాం." అని అన్నారు.ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ, రిషి, హరి భూషణ్, కురుమయ్య, ప్రశాంత్, నర్సింలు, సురేష్, రఘు గౌడ్, కాశోజు శివ, ఎల్లయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ మే04:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ గంజ్ లో కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు నేత మన్నే జానకి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ,చలివేంద్రం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమా ట్లాడు తూ...పట్టణంలోని గూంజ్ కు నిత్యం వచ్చే వందలాది ప్రజల దహార్తిని తీర్చేలా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వ%శీ%, జ్యమద్ ఖాన్,కొమ్ము కృష్ణ, నర్సింహులు,ప్రదీప్ మరోటీయ, భరత్ లోహటి,వాసు,మనీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి

**నారాయణపేట్ జిల్లా :**శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా



హాజరై భగీరథ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కృషి చేసి నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయుడయ్యారని కొనియాడారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో బి. సి. అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ ఎం.ఏ.రషీద్, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, సగర సంఘం నాయకులు మల్లికార్జున్, నర్వ చెన్నయ్య సాగర్, విజయ్ సాగర్, నిడుగుర్తి శంకర్, ధన్వాడ శంకరయ్య, నర్వ రామకృష్ణ, కడేచూర్ అంజి, మన్నె నారాయణ, ఆనంద్, బుసన్న, రాజబాబు, సురేందర్,బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం ఎప్పుడు బుద్ధుల జంగయ్య



**షాద్ నగర్ మే04:**ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం అని ఊరిస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు కొందుర్గు మండల పరిధిలో పునాదిరాయ్ ఐనావెయ్యలేకపో యారని ఎప్పుడు కట్టిస్తారు సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని ఆయన ప్రశ్నించారు ఈ సందర్భంగా మహాదేవపూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ శాఖ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని ఆశ చూపి 10 ఏండ్లుపాలన సాగించిందని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేమో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని ప్రజలకు ఆశ చూపి నేటికీ సర్వేల దగ్గర్నే ఉన్నారని కొందుర్గు మండల పరిధిలో ఏ ఒక్క ఊరిలో కూడా కనీసం పునాది రాయకూడ వేయలేకపోయారని ఎందుకు వెయ్యలేకపోయారు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారుగత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా మీరు కూడా కాలయాపన చేయదల్చారా ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన మండిపడ్డారు ఆరు గ్యారెంటీ లు సక్రమంగా అమలుపరుస్తున్నామని చెప్పి ఉచిత బస్సు తప్ప మిగతా ఐదు గ్యారేటీలు సక్రమంగా అమలు కావడం లేదని సబ్సిడీ గ్యాస్ అయితేనేమి మహిళలకు 2,500 అయితే నేమి ఉపాధి కూలీలకు 12,000 అయితే నేమి ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు కావడం లేదనిఇదే నా ప్రజాపాలనని ఆయన ప్రభుత్వాన్ని అడిగారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చండి మిగతావి తర్వాత అమలుపరచండి అంతేకానీ అన్నిటిని కలిపి కలగరుగంపజేసి ఇదే అభివృద్ధి అంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని మండిపడ్డారు ఇకనైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలుపరచేటట్టు సద్ద వహించాలని ఆయన డిమాండ్ చేశారు లేని ఎడల ప్రజలు హామీల అమలు కోసం పోరాటాలకు సిద్ధం అవ్వాల్సిన అవసరం ఉంటుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ కొందుర్గు మండల కార్యదర్శి భాగాళ నరసింహ కిష్టయ్య వెంకటయ్య విజయ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది మహాదేవపూర్ శాఖ కార్యదర్శిగా కే జంగయ్య సాహయ కార్యదర్శిగా జి యాదయ్య ఏ రవి తో పాటు 9 మంది కార్యవర్గం 15 కౌన్సిల్లు కౌన్సిల్ ఎన్నుకోవడం జరిగింది.

## పినపాక హెడ్ క్వార్టర్ లో ఇందిరమ్మ గృహాలు ఎక్కువగా మంజూరు చేయాలి

**ఎమ్మెల్యే గారు ఈ పంచాయతీ పై దృష్టి సారించండి**



**పినపాక :**పినపాక మండలోని పినపాక గ్రామపంచాయతీలో ఎక్కువ ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు. గ్రామపంచాయతీ కూడా అభివృద్ధి బాటలోనే నడుస్తుండటం ఎక్కువగా గిరిజనులు, హరిజనులు ఎక్కువగా ఉన్న పినపాక మండల కేంద్రంలో సుమారు తొమ్మిది గృహాలు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అభివృద్ధికి గ్రామస్తులు సహకరిస్తూ అభివృద్ధి బాటలో నడవడానికి అధికారులకు తోడ్పడుతున్న ఈ పంచాయతీకి మరిన్ని ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల కు పంచాయతీ ప్రజలు ముక్తకంఠంతో కోరుచున్నారు. ఎక్కువగా ఈ పంచాయతీలో అంత బీదవారే ఉండడం మండల అధికారులకు అన్ని తెలిసి కూడా ఎందుకు తక్కువ గృహాలను మంజూరు చేశారో వారికే తెలియాలని గ్రామస్తులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి పినపాక పంచాయతీ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సహకరించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

ఎన్నడూ లేని విధంగా 9 గృహాలు మంజూరు చేయటం సరికాదు: సిపిఎం పార్టీ నాయకుడు నిమ్మల వెంకన్న

ఎన్నడూ లేని విధంగా పినపాక మండల్ హెడ్ క్వార్టర్ అయి ఉండి కూడా 9 గృహాలు మంజూరు పట్ల గ్రామస్తుల నుండి వ్యతిరేకత చోటుచేసుకుందని సిపిఎం పార్టీ నాయకుడు నిమ్మల వెంకన్న అన్నారు. ఈ పంచాయతీలో ఏటి పర్సెంట్ బీదవారు గృహాలు లేకుండా నివాసముంటున్న సర్వే అధికారులు గానీ, ఇందిరమ్మ కమిటీ నెంబర్లు అధికారులకు ఎందుకు చెప్పలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అర్హతను బట్టి ఎక్కువ గృహాలను మంజూరు చేయాలని సిపిఎం పార్టీ తరపున కోరుచున్నానని నిమ్మల తెలిపారు.

## కామ్రేడ్ ముకుందా చారికి విప్లవ జోహార్లు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



**పినపాక :**గుండాల గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ ముకుందా చారి శనివారం రాత్రి అకాల మరణం చెందారు. విప్లవ పోరాటాల గడ్డ అయినా గుండాలలో జన్మించిన 1980లో విప్లవ రాజకీయాలకి ఆకర్షతులై సిపిఐ ఎంఎల్ ఉమ్మడి పార్టీలో చేరి కొంతకాలం పని చేశారు. ప్రజాపంద పార్టీలో చేరి పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించిన ఘన చరిత్ర తనది. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు సాగు చేసుకుంటున్న పోడుభూములు నరికించడంలో తను క్రియాశీలక పాత్ర పోషించాడు. పోడు భూములు నరికించే క్రమంలో అనేక కేసులు జైలు జీవితం గడిపిన నాయకుడు. అలాగే గుండాల మండల ప్రజల మధ్య వైరుధ్యాలు అనేకం పరిష్కరించిన మంచి మనస్తత్వం కలిగిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న వారు. అలాగే కోపరేటివ్ సొసైటీ చైర్మన్ గా ఉంటూ రైతులకు అనేక సేవలందించాడు. సొసైటీ చైర్మన్ గా ఏడు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహించారు. గుండాల సొసైటీ చైర్మన్ గా పని చేస్తున్న క్రమంలో ప్రస్తుత కోపరేటివ్ కార్యాలయం నిర్మాణం ఆయన హయాంలోనే జరిగింది. ఆ తర్వాత పార్టీకి దూరమై సాధారణ వ్యక్తిగా గ్రామంలో పెద్దమనిషిగా మంచి వ్యక్తిగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. తను ప్రజాప్రతినిధిగా ఉంటూ ఏ ఒక్క రూపాయి ఆశించకుండా నీతిగా, నిజాయితీగా మండల ప్రజలకు తన సేవలను అందించిన గొప్ప హృదయం కలిగిన వ్యక్తిగా మనం చెప్పుకోవచ్చు. తను విప్లవ పార్టీలో ఎంతో క్రమశిక్షణతో పనిచేసిన గొప్ప నాయకుడు. గ్రామంలో చిన్న ,పెద్ద అని తేడా లేకుండా కలగలుపుగా కలిసి ఉండే గొప్ప హృదయం కలిగిన వ్యక్తిగా జీవించారు. ముకుంద చారి భూమి కొలతల్లో దిట్ట. గుండాల గ్రామంలో ఎవరు భూమి కొనుగోలు చేసిన విక్రయించిన తన రాతలేని క్రయవిక్రయాలు అరుదు. అలాంటి మంచి పేరు ఉన్న ఆదర్శ విప్లవకారుడి హఠాత్తు మరణం గ్రామస్తులను బాధించింది. బతికినంత కాలం మచ్చలేని మనిషిగా జీవించి ఆకాల మరణం పొందడం బాధాకరం. ముకుంద చారి గారి మృతి పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా గారు సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు..

## కోస్గి బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు



**మద్దూరు(కోస్గి), మే 4 :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీస్ ఆదేశాల మేరకు కోస్గి బస్టాండ్ లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కోస్గి ఎస్సై బాలరాజు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం కోస్గి బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి తనిఖీలు నిర్వహించడంతో పాటు బస్టాండ్ లో నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని కోస్గి ఎస్ఐ బాలరాజు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు.

### మక్తల్ పట్టణంలో షాహిద్ భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణ కు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలి.రామాంజనేయులు సిపియంయల్ నాయకులు



**నారాయణపేట్ జిల్లా :** మే 5వ తేదీన మక్తల్ పట్టణంలో షాహిద్ భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణ సిపియంయల్ నాయకులు రామాం జనేయులు మాట్లాడుతూ నారాయణపేట్ జిల్లా వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు.బ్రిటీష్ పాలకులకు ఎదురోడి స్వాతంత్ర్యం కోసం తన చిన్న వయసులో ప్రాణాలను అర్పించిన మహా వీరుడు,ఈ కార్యక్రమం సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో గోడ పత్రిక ను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమం, లో మల్లప్ప,రాజప్ప ,రామాంజనేయులు, రాజు,చపాలి నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం మిత్రమండల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆంధ్రప్రభ ఎడిటర్ పసునూరు భాస్కర్ పుట్టినరోజు వేడుకలు

**మణుగూరు :**మేము సైతం మిత్రమండలి ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆంధ్రప్రభ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జనరల్ మేనేజర్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ నిరుపేద కుటుంబాల ఆశాజ్యోతి



పసునూరి భాస్కర్ పుట్టినరోజు పురస్కరించుకొని మేము సైతం మీత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆంధ్ర ప్రభ వారి ఆధ్వర్యంలో.అనేక కార్యక్రమాలు నిర్వహించారు.
మణుగూరు మండలం సమితి సింగారం గ్రామం యంఎస్ఆర్ నగర్ లోగల ప్రాథమిక పాఠశాలలో మొక్కలునాటే కార్యక్రమం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లొ వైద్య సేవలు అందుకుంటున్న 90 మంది పేషెంట్లకు పండ్లు బ్రెడ్ పాలు అందించారు. అదేవిధంగ మణుగూరు అమ్మ నాన్న వృద్ధ ఆశ్రమంలో అన్నదానం చేశారు. .ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్రమండలి ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు బేతంచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆంధ్ర ప్రభ నియోజకవర్గ ఇన్చార్జి మార్తి శ్రీనివాసరావు, కోశాధికారి రంగా శ్రీనివాస రావు, కార్యనిర్వహణ ఇంచార్జ్ చిందుకూరి ఏడుకొండలు, ఉపాధ్యక్షులు మంగి మల్లికార్జున్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాబిన్ పిళ్ళై, అంబులెన్సు డ్రైవర్ ప్రదీప్, ట్రస్ట్ సభ్యులు జగన్ మోహన్, తమ్మిశెట్టి వాసు, చిందుకురి రామారావు, మెడికల్ షాపు సురేష్, దేరంగుల నరసింహ, అమూల్ శ్రీను, లక్షిశెట్టి వీరభద్రమ్, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనము నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలి 29 కార్మిక చట్టాల కోసం పోరాడాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి**



**వరంగల్ జిల్లా: మే. 04.** :ప్రముఖ వ్యాపారవేత్త కాసం పుల్లయ్య షాపింగ్ మాల్ యాజమాని ఓం నమశ్శివాయకి మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో షాపింగ్ మాల్ గుమాస్తాలు జనతా సేల్ షాపింగ్ మాల్ లో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ.. కాసం పుల్లయ్య షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న గుమాస్తా, కార్మికులు వరంగల్ నగరంలో 1500 మంది వరకు పనిచేస్తున్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందున మే 20న జరుగు సమ్మెలో పాల్గొంటామని హామీ ఇచ్చారు.ఈఎస్ఐపిఎఫ్ బోనస్,ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలని,పని భద్రత కల్పించాలని మహిళా కార్మిక సోదరీమణులకు కనీసం వసతులు కల్పించాలని, వేతనాలు పెంచాలని పలు డిమాండ్లను అమలు చేయాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మే 20న జరుగు సమ్మెకు కార్మిక సోదరులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బావు రామస్వామి, జి .జగదీశ్వర్, జి రాజు, కే .బాబురావు, కృష్ణమూర్తి, మెరుగు, రాజశేఖర్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## పాపం మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు దక్కలేదట
## ఇంటి స్థలం ఉన్న అధికారులకు కనిపించని అనాధ పిల్లల ఆవేదన

**జిల్లా అధికారులు స్పందించి మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వేడుకుంటున్న అనాధ పిల్లలు**



**సిర్పూర్ టౌన్:మే 3,** : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతానికి చెందిన తల్లిదండ్రుల్లేని అనాథ చిన్నారులు ఓకిరా యింట్లో అద్దెకు ఉంటున్నా మహిన్ నీదా,నూరి సభ, ముస్తఫా అనే ఈ నిరుపేద పిల్లలు ఎవరికీ భారం కాకుండా తమ విధ్యా భ్యాసాన్ని కొనసాగిస్తూ జీవన పోరాటం చేస్తున్నారు. వీరికి ఇంటి స్థలం ఉన్న ఇల్లు కట్టుకునే ఆర్థిక స్తోమత లేక అభయ హస్తంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, సర్వేలో అధికారుల నిర్లక్ష్యంతో వీరికి మొదటి జాబితాలో ఇంది రమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడం బాధా కరమని స్థానికులు, మీడియా ప్రతినిధులు అంటున్నారు.ఉండడానికి ఇల్లు లేక ఎన్నో అవస్థలు పడుతున్నామని,పలు మార్లు మండల అధికారు లను విన్నవించిన ప్రయో జనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో అవకతవ కలు చేసి ఇండ్లు ఉన్నవారికే ఇల్లు మంజూరు చేశారని కంటతడి పెట్టారు.ఇప్పటి కైనా జిల్లా అధికారులు, మండల అధికారులు తక్షణమే స్పందించి మొదటిజాబితా లో ప్రాధాన్యత కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వేడు కుంటున్నారు.


# అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రాయితీ సన్న బియ్యం పట్టివేత



**కౌటాల:మే 04,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 6:30 ప్రాంతంలోముందస్తు సమాచారం మేరకు కౌటాల మండలం లోని రవీంద్ర నగర్ రోడ్ హెచ్ పి పెట్రోల్ పంపు సమీపంలో ని ఒక ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన, ప్రభుత్వ రాయితీ బియ్యం సుమారు 13.40 క్వింటాళ్ల ను పట్టుకోవడం జరిగిందనీ, ఎన్ఫోర్స్మెంట్ డి టీ రాజ్ కుమార్, శ్రీనివాస్ లు తెలిపారు. ఇట్టి బియ్యము కౌటాల మండలం లోని చుట్టుపక్కల గ్రామాల రేషన్ కార్డు దారుల వద్ద నుండి కొనుగోలు చేసి అధిక ధర పై అమ్ముటకు కౌటాల కు తీసుకువచ్చినట్లు నిందితులు పేర్కొన్నారు. వీరిలో ఇద్దరు నిందితులైన షేక్ జాయినుద్దీన్, పెరుగు ప్రభాకర్ లు టీవీఎస్ ఎక్సెల్ వాహనాల పై రేషన్ బియ్యం రవాణా చేస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని,మిగిలిన ఐదుగురు నింది తులను స్థానిక పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారణ చేపట్టగా లభించిన ప్రాథమిక వివరాల ప్రకారంజైనుద్దీన్,పెరుగు ప్రభాకర్, మౌనిష్, పోతుల వార్ తిరుపతి, గుర్లే విట్టు మేర, విలాస్, మనోహర్ ల పై 6 కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం ఉచితంగా అందించే సన్న బియ్యం ను దుర్వినియోగం, అక్రమ వ్యాపారం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## సమాచార హక్కురక్షణ చట్టం గరిడేపల్లి మండల నూతన అధ్యక్షులుగా మేడి నాగరాజు

**నియామక పత్రాన్ని అందజేసిన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్**



**సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి : మే 4**సమాచార హక్కు రక్షణ చట్టం –2005 గరిడేపల్లి మండల అధ్యక్షులుగా కాచరిగూడెం గ్రామానికి చెందిన మేడి నాగరాజు ను ఏకగ్రీవంగా మండల అధ్యక్షులుగా ఎన్నిక చేయడం జరిగింది.ఎన్నిక అనంతరం నియామక పత్రం అందించడం జరిగింది.ఈ మేరకు సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ మాట్లాడుతూ....సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ. అవగాహన సదస్సులు నిర్వహి స్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు ఇంక తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను అర్హులందరికీ మంజూరు చేయాలి

**సిపిఐ డిమాండ్**
**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి**



**గరిడేపల్లి : మే 04,** రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికి ఇండ్లను ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. గరిడేపల్లి మండలం లోని పొనుగోడు గ్రామం లో ఈ రోజు సిపిఐ పార్టీ గ్రామ శాఖా మహాసభ నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా అధికారం లో వున్న తెరాస ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇవ్వలేదని,ఆ కారణం గా లక్షలమంది పేదలు, వానకు కురిసే, ఎండకు ఎండే ఇండ్లలో బిక్కు బిక్కు మంటూ నివసిస్తున్నారని, తుపాన్ వచ్చిందంటే కుటుంబం మొత్తం వర్షంలోనే వుండే పరిస్థితి వున్నదని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని,ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం లో వున్న ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను పేదలకు ఇస్తోందని, అవి అర కొరగా కాకుండా అర్హులైన అందరికి ఇవ్వాలని, పేదవారికి, అసలు ఇండ్లు లేక నిరాశ్రయులుగా వున్న వారికి మొదటి ప్రాదాన్యతలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు.అనంతరం గ్రామ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అంతకుముందు తెలంగాణ సాయుధ పోరాట యోధులు, పొనుగోడు మాజీ సర్పంచ్, తన యావద ఆస్తిలో తన పిల్లలతో సమానం గా పార్టీ కి పంచి ఇచ్చిన ఆదర్శమూర్తి, అమరజీవి కామ్రేడ్ అనుమాల లింగయ్య గారి స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ మహాసభ లో రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిల్లా కనకయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి,సిపిఐ గ్రామ కార్యదర్శి వేశాల ఆంజనేయులు, బోధ వీరారెడ్డి,వేశాల సత్యనారాయణ, అనుమల విజయ్ కుమార్, బాల్తు పుల్లమ్మ, బిక్షం, వెంకటప్పయ్య,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనాధ యువతీ పెళ్లికి 19,500/ నిత్యవసర సరుకుల వితరణ

**రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేఖ్ అబ్దుల్ రెహమాన్ జిలాని**



**లింగాపూర్: మే4,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన అనాధ ఆడబిడ్డ జాధవ్ - స్వాతి పెళ్లికి రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ సహకారంతో తమవంతు సహాయంగా 19500/- రూపాయల విలువగల కిరాణా సరుకులను సామాజిక సేవకుడు జాటోత్ దవిత్ కుమార్ చేతుల మీదుగా ఆ అనాధ కుటుంబానికి రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలాని అంద జేసి మానవత్వాన్ని చాటుకున్నారు.అయితే జాధవ్ స్వాతి అనే అమ్మాయికి తల్లిదండ్రులు లేరు. 2014 లో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తండ్రి జాధవ్ విలాష్ నాయక్ అమరులు కాగా, తల్లి 2023 లో చనిపోయారు. తల్లిదద్రులిద్దరూ మరణించడంతో ఆ నిరుపేద కుటుంబం దిక్కులేని అనాధగా మారింది. పిల్లల ఆలనా పాలనా చూసేవారు ఎవరు లేకుండా పోయారు. అటు పిల్లలు చదువుకుంటూనే కుటుంబ పోషణకి కూలీ పని చేస్తున్నారు. ప్రతి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ పెద్దన్నగా వ్యవహారిస్తున్నారని గ్రామస్తులు వారి సేవా దృక్పథాన్ని కొనియాడారు. అనాధ ఆడబిడ్డ పెళ్లికి అండగా ఉండాలని ఉద్దేశంతో తనవంతుగా సామాజిక సేవలో భాగంగా శుక్రవారం జరిగిన అనాధ ఆడబిడ్డ జాధవ్ స్వాతి పెళ్లికి నిత్యావసర సరుకులను అందజేయడం జరిగిందన్నారు.

## మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేద్దాం: సయ్యద్ రన్ మియా



**సూర్యాపేట జిల్లా, మఠంపల్లి : మే 4,** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో మేడే వారోత్సవాల సందర్భంగా ఆదివారం సిఐటియు జెండా కోళ్ల.గురువారెడ్డి ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రనీమియా మాట్లాడుతూ..పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కేంద్రం 4 లేబర్ కోడులను ప్రవేశపెట్టిందని తద్వారా కార్మికులకు నష్టం జరుగుతుందని మేడే స్ఫూర్తితో లేబర్ కోడుల రద్దుకై మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధ్యక్షుడు భూక్యా సైదా,నరసింహారెడ్డి, ఆకారపు బిచ్చాలు ,దేవదానం, హమీద్,సువార్త, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కురక్షణ చట్టం హుజూర్నగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా మెల్లచెర్వు లక్ష్మణ్

**నియామక పత్రాన్ని అందజేసిన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్**



**సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ : మే 4,** :సమాచార హక్కు రక్షణ చట్టం హుజూర్నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్ ను ఎన్నిక చేయడం జరిగింది. ఎన్నిక అనంతరం నియామక పత్రం అందించడం జరిగింది.ఈ మేరకు సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ మాట్లాడుతూ....సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ. అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు ఇంక తదితరులు పాల్గొన్నారు.

# చర్చలకు రండి::మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్:మే 04,** :తెలంగాణలో ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగిం చేందు కు కార్మికులు రెడీ అయ్యా రు. ఈ నెల 07 నుంచి సమ్మెకు దిగనున్నట్లు ప్రకటించారు. ఈ నేప థ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధం అని తెలిపారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండు పరిసరాలను సందర్శించి, ప్రయాణి కులతో ముచ్చ టించారు. మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధం, సీఎం ఆదేశాల మేరకు 5, 6 తేదీల్లో కార్మికులు ఎప్పుడు వచ్చినా సమస్యలపై చర్చిస్తామని అన్నారు.ఆర్టీసీ సంస్థ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. 10 సంవత్సరాలుగా ఆర్టీసీ నిర్వీర్యం అయిపోయింది. ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తుంది. కార్మి కులు కూడా సహకరించాలి అని కోరారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం అనే మూడు ముఖ్య ఉద్దేశాల మీద సంస్థ నడుస్తోంది. రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ఆర్టీసీ ఇప్పుడే ముందుకు వెళ్తున్న తరుణంలో మూ లిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు ఇబ్బందికర పరిస్థితులు తేవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 మేళ్లచెరువు గ్రామ శాఖ అధ్యక్షులుగా నరసింహరావు నియామకం

**నియామక పత్రం అందజేసిన సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్**



**సూర్యాపేట జిల్లా, మేళ్లచెరువు : మే 04**
సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 గ్రామ శాఖ అధ్యక్షులుగా నరసింహారావు నియమించి, నియామక పత్రం అందించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ కార్యాలయాలు - సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు అని.సమాచార హక్కు చట్టం అనేది సామాన్యుడి చేతిలో వజ్రాయుధమని, ప్రతి పౌరుడు అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడం కోసం అహర్నిశలు ప్రయత్నించాలని, అలాగే ప్రతి అధికారి పారదర్శకత - జవాబుదారితనంతో పని చేయాలని, అలాంటప్పుడే సమ సమాజ నిర్మాణం ఏర్పడుతుందని వారన్నారు.
ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుకొండలుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. సమాచార హక్కు చట్టం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని, గ్రామస్థాయి వరకు ఈ చట్టాన్ని తీసుకు వెళ్తానని అన్నారు.

## పెద్ద తడ్గుర్ లో 07న పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత ప్రవచనం

**ఈ కార్యక్రమానికి భక్తులందరు విచ్చేయగలరు**

**మద్నూర్: మే 04,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం పెద్ద తడ్గూర్ గ్రామంలో మే 7వ తేదీన మల్లయ్యగిరి, దేగల్ మాడి, బసవ కళ్యాణ్ మూడు ఆశ్రమలా పీఠాధిపతి డాక్టర్ బసవలింగ అవదూత ప్రవచన కార్యక్రమం సాయంత్రం 07:30 ని: ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.అనంతరం భక్తులందరికీ అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పక్కన ఉన్న మండల, గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రవచన కార్యక్రమన్ని విజయవంతం చేయాగలరని అని అన్నారు.

# గోల్డ్ మెడల్ పొందిన బుంగ జ్యోతి



**వర్ధన్నపేట ప్రతినిధి :మే 4,** హైదరాబాదులో త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో బుంగ జ్యోతి రమణ కి శాల్వతో సత్కరించి గోల్డ్ మెడల్ తో పాటు గౌరవ డాక్టరేట్ అవార్డు ఇవ్వడం జరిగినది. ప్రశంస పత్రం ఇవ్వడం జరిగినది.తను చేసిన సమాజసేవలను గుర్తించి వారికి ఈ గౌరవం ఇవ్వడం జరిగినది.

# పేదలకు దక్కని ఇందిరమ్మ ఇల్లు



**బెజ్జూర్:మే 05,**
: కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం పరిధిలోని ఉట్స్ సారంగపల్లి(సల్గుపల్లి). గ్రామపం చాయతీలో పేదలకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ కమిటీ పేరుతో ఇష్టానుసారంగా వారికి నచ్చిన వారికే ఇండ్లు ఇస్తున్నారని,ఇండ్లు ఉన్న వారికే భూములు ఉన్నవారికి ఇల్లు, 4విల్లర్ ఉన్నవారికి ఇస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవారికి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలలిచ్చిన ఇందిరమ్మ కమిటీలు ఇష్టానుసారంగా వారికి నచ్చిన వారికి ఇస్తున్నారని, గ్రామ ఆరోపిస్తున్నారు..ఇప్పటికైనా అధికారులు ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారుజీపీ ముందు 2రోజులు గరిబోళ్లకు ఇండ్లు ఇవ్వాలని గ్రామస్తులు ఆందోళన చేసిన సంగతి అందరికి తెలిసిందే..ఇట్టి విషయంపై సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన స్పందన లేదని, అధికారులు స్పందిచడం లేదని లేకపోలేదని ఎంపీడీఓ విచారణ కు వచ్చిన ఇందిరమ్మ కమిటీ వారు రాలేదని, కమిటీ వారు రోజుకొక ఇండ్ల జాబితా తప్పుడు సమాచారం తో అధికారులకు పంపిస్తునిరుపేదలకు అన్యా యం చేస్తున్నారు. కార్యదర్శి సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, కార్యదర్శి నిర్లక్ష్యం మేప్ర ధాన కారణం, ఇంటిటీ సమగ్ర సర్వే పూర్తి చేయలేదని, చర్యలు తీసుకోవాలని అన్నారు.. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు ఉన్నతధికారులు చొరవ చూపి ఇందిరమ్మ కమిటీ ని కాకుండా ప్రభుత్వ అధికారులకు బాధ్యత ఇచ్చి నిరుపేదలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి గరిబోళ్లకు ఇం దిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇప్పటివరకు జీపీ బోర్డు పై అంటీచిన జాబితాను తొలగించి అసలైన నిరుపేదలను గుర్తించి అర్హులైన వారిని ఎంపిక గ్రామసభ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు.

# సమాచార హక్కురక్షణ చట్టం మేళ్లచెరువు మండల ప్రధాన కార్యదర్శిగా ఉప్మా రావు

**నియామక పత్రాన్ని అందజేసిన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్**



**సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం మే3** సమాచార హక్కు రక్షణ చట్టం మేళ్లచెరువు ప్రధాన కార్యదర్శిగా రెళ్ల ఉప్మా రావు ను ఎన్నిక చేయడం జరిగింది.ఈ మేరకు సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం అంటే ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారాన్ని పొందటమని, ప్రతి ఒక్కరు ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, సమాచార హక్కు చట్టం అంటేనే ప్రజలకు వజ్రాయుధమని, ప్రతి పౌరుడు పారదర్శకత జవాబు దారి తనం కోసం పనిచేయాలని, ప్రతి అధికారి అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలని అన్నారు. సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ...అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు పాల్గొన్నారు.

# సాలూరు కి రైలు బండి.. ప్రస్తుతానికి రాదులెండి



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మే 4,**బండి బండి రైలు బండి సాలూరు స్టేషన్ కి రాదులెండి అని ప్రస్తుతం అనుకోవాల్సిందే.అదుగో ట్రైన్ ఇదుగో ట్రైన్ సాలూరు టూ రాయగడ,సాలూరు మీదుగా విశాఖపట్నం అని అన్నారు. ఎన్నో ఆశలు ప్రజలలో చిగురించాయి.గతం లో ప్రయోజనకరం గా బొబ్బిలి టూ సాలూరు ప్రయాణించే రైలు బస్సు కొవిడ్ సమయం నుండి విశ్రాంతి తీసుకుంటుంది.దండిగాం రోడ్ లో కొత్త షెల్టర్ నిర్మాణం జరిగింది.తదుపరి ఇటీవల కాలంలో అనగా అక్టోబరు 4,2024 లో ట్రైన్ ట్రెయిల్ రన్ నిర్వహించినప్పుడు ప్రజలకు ఆనందం కలిగింది.రైల్వే అధికారులు పార్వతీపురం,బొబ్బిలి స్టేషన్ల పరిశీలనకు వచ్చినప్పుడు 'మార్చి'లో,' అంటూ ఉరించారు.15 ఏళ్ల తరువాత శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండుగ జరుగుతుంది కానీ రైలు ప్రయాణం అనే సాలూరు వాసి కల ఎండమావిగానే మిగిలిపోయింది. సాలూరుకు రైలు కూత వినబడేది ఎప్పుడో? కాలమే నిర్ణయించాలి.

# బాబాపూర్ లో భారీ ఈదురు గాలులు విచిభారీ వర్షానికి కూలీ పోయిన ఇల్లు



**చింతల మానేపల్లి:మే 04,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలం లోని బాబాపూర్ గ్రామస్తురాలైన గిద్దం శకుంతల ఇల్లు సాయంకాల ము,విచిన భారీ ఈదురు గాలులకు, భారీ వర్షానికి పూర్తిగా ఇల్లు కూలీ పోయి నందున తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితురాలు తెలిపారు. సంబంధిత అధికారులుస్పందించి బాధితురాలు ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

# కౌటాలలో లో భారీ ఈదురు గాలులు విచిభారీ వర్షానికి కూలీ పోయిన ఇల్లు



**కౌటాల:మే 04, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చికౌటాల మండలం లోని సదాశివ్ పేట్ గ్రామస్తుడైన కుమ్మరి సాయినాధ్ ఇల్లు సాయంకాల ము,విచిన భారీ ఈదురు గాలులకు, భారీ వర్షానికి పూర్తిగా ఇల్లు కూలీ పోయి నందున తీవ్ర నష్టం వాటిల్లిందని రేకులు అన్ని గాలిలో పోయినవని బాధితుడు తెలిపారు. సంబంధిత అధికారులుస్పందించి బాధితుడు ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

# రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం నిర్వహించిన కొండేటి శ్రీధర్

**వర్ధన్నపేట ప్రతినిధి: మే 4,:**బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న అంబేద్కర్ సమ్మన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వర్ధన్నపేట నియోజకవర్గంలో వర్ధన్నపేట మరియు ఇల్లంద గ్రామంలోని పలు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం నిర్వహించిన మాజీ శాసన సభ్యులు,బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా : బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగాన్ని భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఎంత గౌరవించుకుంటుందో వివరించారు,అంబేద్కర్ పట్ల ఉన్న భక్తి, గౌరవంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ఆశయాలను, ఆలోచనలను ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా అమలు చేసే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతోంది.నెహ్రూ, రాజీవ్, రాహుల్ గాంధీ వరుసగా బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు అంబేద్కర్ కల్పించిన హక్కుల్ని కాలరాస్తూ వచ్చారు. కులాల



ఆధారంగా రిజర్వేషన్లు వద్దని అప్పట్లో ప్రధాని నెహ్రూ ముఖ్యమంత్రులకు లేఖలు రాశారు.
అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వకుండా,
ఆయనను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ అవార్డు ఇచ్చిన ఘోరమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదనీ,కానీ ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం మాత్రం బాబా సాహెబ్ అంబేద్కర్ నడయాడిన ప్రదేశాలను పంచ తీర్థాల పేరుతో అభివృద్ధి చేసిందని,వారు కల్పించిన రాజ్యాంగ బద్ధమైన హక్కులను మాత్రమే పాటిస్తూ ఆయనకు నిజమైన నివాళులు
అర్పిస్తోంది కేవలం బిజెపి పార్టీ మాత్రమే అని వివరించారు.
ఈ కార్యక్రమంలో తుమ్మల ఎల్లయ్య,
రిటైర్ టీచర్ హను మకొండ సుధాకర్,
రిటైర్ ఎంఈఓ జన్ను బిక్షపతి,రిటైర్ ఇంజ నీర్ కొండ్ర యాదగిరి, రిటైర్ టీచర్ రెడ్డి మల్ల మిర్చి రాము లు,రిటైర్ లైన్మెన్ ఎర్ర దేవదాస్,రిటైర్ మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నెం.363 ప్రారంభోత్సవ బహిరంగ సభకు వచ్చేసి విజయవంతం చేయలని పిలుపు

**సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్:మే 04, :**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని మంచిర్యాల – వాంకిడి మధ్య రూ.3500 కోట్ల వ్యయంతో నిర్మించిన జాతీయ రహదారి నం.363 ప్రారంభోత్సవానికి విచేస్తున్న కేంద్ర రవాణాశాఖ మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రులు శ్రీ జి. కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ గార్లు పాల్గొనే గొప్ప బహిరంగ సభకు సిర్పూర్ మరియు ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు చెందిన భాజపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు.లి
ఈ బహిరంగ సభ రెబ్బెన మండల, కాగజ్ నగర్ %శ% రోడ్ వద్ద గల వాసవి కాటన్ మిల్ అవరణలో జరుగుతుందని, మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలుపుతూ నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# జుట్టు రాలిపోకుండా ఆరోగ్యంగా ఒత్తుగా పెరగాలంటే ఇలా చేయాల్సిందే



జుట్టు రాలే సమస్య ఇప్పుడు ప్రస్తుతం ప్రతి ఒక్కరిని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య. ఒక మనిషి అందాన్ని ఇనుమడింపజేసేది జుట్టు. జుట్టు లేకపోతే ఎంత అందంగా ఉన్న మనిషి అయినా అందవిహీనంగా కనిపిస్తారు. అంతేకాదు జుట్టు ఆరోగ్యం సదరు మనిషి ఆరోగ్యాన్ని కూడా స్పష్టంగా అర్థమయ్యేలా చెబుతుంది. ఇప్పుడు వేసవి కాలంలో చాలామంది జుట్టు రాలిపోతుందని తెగ బాధపడుతున్నారు.ఈ నీళ్ళతో జుట్టు బలోపేతంఅటువంటివారు జుట్టు రాలకుండా దృఢంగా ఆరోగ్యంగా పెరగడం కోసం కొన్ని చిట్కాలను పాటిస్తే మంచిది. ఆ చిట్కాల విషయానికి వస్తే బియ్యం కడిగిన నీళ్లు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. బియ్యం కడిగిన నీళ్లలో జుట్టు కోసం కావలసిన ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తలకు అప్లై చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది.
ఉల్లిపాయ రసాన్ని తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలే సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. ఉల్లిపాయ రసం జుట్టుకుదురులను బలోపేతం చేస్తుంది. దీనిలో జుట్టుకి కావలసిన పోషకాలు మెండుగా ఉండడం వల్ల ఇది కొత్త జుట్టు వచ్చేలాగా కూడా చేస్తుంది.ఇది అప్లై చేస్తే ,మంచి ఫలితంజుట్టు రాలుతున్న సమస్యను ఎదుర్కొంటున్న వాళ్ళు కలబంద గుజ్జును జుట్టుకు అప్లై చేయడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కలబంద గుజ్జును జుట్టుకు అప్లై చేసుకుంటే జుట్టు రాలే సమస్యకు చెక్ పెట్టడంతో పాటు, జుట్టును బలంగా ఆరోగ్యంగా పెరిగేలా చేయవచ్చు.జుట్టు రాలటం తగ్గాలంటే ఇలా చెయ్యాలిమెంతులు కూడా జుట్టు రాలే సమస్యకు ఒక మంచి పరిష్కారంగా చెప్పవచ్చు. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున దానిని మిక్సీలో వేసి పేస్ట్ లా చేసి ఈ పేస్ట్ ను తలకు అప్లై చేసుకుని గంట తర్వాత తలస్నానం చేస్తే మంచిది. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. కుదుళ్లకు బలం పెరుగుతుంది.జుట్టు రాలే సమస్య తగ్గాలని, జుట్టు ఆరోగ్యంగా పెరగాలని కోరుకునేవారు బెండకాయలను మెత్తగా దంచి, కొన్ని ఫ్లాక్స్ సీడ్స్, కొన్ని బియ్యం వేసి, అందులో కొద్దిగా నీరు వేసి ఉడకబెట్టి చిక్కగా అయిన ఆ రసాన్ని ఓ గిన్నెలోకి తీసుకొని అందులో కొబ్బరి నూనె కానీ ఆల్మండ్ నూనె కానీ కలిపి తలకు అప్లై చేసుకోవడం వల్ల జుట్టు రాలడం తగ్గి, పెరుగుతుంది.

# జూన్ నుండి వీరికి అఖండ ధనయోగం.. మాట తప్పనన్న శుక్రుడు


జ్యోతిష శాస్త్రంలో శుక్ర గ్రహానికి చాలా ప్రముఖమైన స్థానం ఉంటుంది. జ్యోతిష్య శాస్త్రంలో శుక్రుడును విలాసాలకు అధిపతిగా చెబుతారు. శుక్రాచార్యుడు రాక్షసుల గురువు. శు క్రుడు జాతకంలో శ్రేయస్సు ,సంపద, ఆనందం, కళలు వంటి వాటికి ప్రతీకగా చెబుతారు. అటువంటి శుక్రుడు సంవత్సరం తర్వాత మేష రాశిని వదిలి వృషభ రాశిలోకి సంచారం చేయబోతున్నాడు.శుక్ర సంచారంశుక్రుడు జూన్ 29వ తేదీన మధ్యాహ్నం 2 గంటల 17 నిమిషాలకు మేషరాశి నుండి వృషభ రాశిలోకి సంచారం చేయబోతున్నాడు. వృషభ రాశిలోకి శుక్రుడి సంచారం కొన్ని రాశుల వారికి అదృష్టాన్ని తీసుకువస్తుంది. మరి ఆ రాశులు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం.వృషభ రాశిలోకి శుక్ర సంచారం వృషభ రాశి జాతకులకు అదృష్టాన్ని ఇస్తుంది. శుక్ర సంచారం వల్ల వృషభ రాశి వారికి ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఈ సమయంలో వర్తక వ్యాపారాలలో లాభాలు వస్తాయి. జీవిత భాగస్వామి మద్దతు లభిస్తుంది. వైవాహిక జీవితం సంతోషదాయకంగా ఉంటుంది.



ఆస్తులు, వాహనాలు కొనుగోలు చేసే అవకాశం ఉంది.మిధున రాశిమిధున రాశిలో శుక్ర సంచారం వీరికి సానుకూల ఫలితాలను ఇస్తుంది. వైవాహిక జీవితం సంతోషదాయకంగా ఉంటుంది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఇది శుభ సమయం. వర్తక వ్యాపారాలు చేసే వారికి కలిసి వస్తుంది. ఈ సమయంలో ఇన్వెస్ట్ చేస్తే బాగా డబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది.తులారాశితులశుక్ర సంచారం కారణంగా తులా రాశి జాతకులు అదృష్ట జాతకులుగా మారుతున్నారు. వృషభ రాశిలో శుక్ర సంచారం తులా రాశి వారికి కలిసి వస్తుంది. తల్లిదండ్రుల నుంచి ఆస్తులు వచ్చే అవకాశం ఉంది. జీవిత భాగస్వామితో సంతోషంగా గడుపుతారు. పెళ్ళికాని వారికి పెళ్లయ్యే అవకాశం ఉంది. పూర్వీకుల ఆస్తులు వచ్చే అవకాశం ఉంది.
మకర రాశిమకర రాశి జాతకులకు శుక్ర సంచారం కారణంగా కలిసి వస్తుంది. ఈ సమయంలో మకర రాశి వారు సంతోషంగా జీవిస్తారు. వర్తక వ్యాపారాలు చేసే వారికి లాభదాయకంగా ఉంటుంది. ఉద్యోగాల కోసం ఎదురు చూసే వారికి నూతన ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఆర్థికంగా ఇది లాభదాయకమైన సమయం.శుక్ర సంచారం కారణంగా మీనరాశి జాతకులు అదృష్ట జాతకులు గా మారుతున్నారు. శుక్ర సంచారం మీన రాశి వారికి ప్రత్యేకమైన ఫలితాలను ఇస్తుంది. వర్తక వ్యాపారాలు చేసే వారికి కలిసి వస్తుంది. వ్యాపారాల నిమిత్తం విదేశాలకు వెళ్లే వారికి కచ్చితంగా కలిసి వస్తుంది. సంపద పెరుగుతుంది.

# మహాలక్ష్మీ రాజయోగంతో అఖండ సంపదను సొంతం చేసుకుంటున్న రాశులు వీరే

ఈనెల మూడోతేదీన మహాలక్ష్మీ రాజయోగం ఏర్పడింది. ఇది చాలా శక్తివంతమైన యోగం. గ్రహాలు నిరంతరం ఒక రాశి నుంచి మరో రాశి పరిభ్రమించే క్రమంలో ఇటువంటి యోగాలు ఏర్పడుతుంటాయి. ఇలా ఏర్పడిన యోగమే మహాలక్ష్మీ యోగం. ఈ యోగంవల్ల ఏయే రాశులకు ఎలా కలిసివస్తుంది? ఏవిధంగా ఆర్థిక ప్రయోజనాలున్నాయి? అందులో మీ రాశి ఉందా? లేదా? అనే విషయాలను తెలుసుకుందాం.వృశ్చిక రాశిసృజనాత్మకత ఆలోచనలతో ఉన్నవారికి మంచి ఫలితాలు కలుగుతాయి. జీవితంలో రాణించడానికి వారికి ఇది మంచి సమయం. మానసికంగా మంచి ఆరోగ్యం కలుగుతుంది. విదేశీ సంబంధిత వ్యాపారాలు చేసేవారికి కలిసివస్తుంది. ఉద్యోగాలు చేసేవారికి పదోన్నతులున్నాయి. కోరుకున్నచోటకు వెళ్లాలంటే కష్టపడాల్సి ఉంటుంది. నవగ్రహాలకు ప్రదక్షిణ చేస్తే మంచి ఫలితాలు కలుగుతాయి. భారీ ప్రాజెక్టులను సొంతం చేసుకున్నవారు భారీగా డబ్బులు సంపాదిస్తారు. వారి కోరికలన్నీ నెరవేర్చు కుంటారు. అయితే పెట్టుబడులు భారీస్థాయిలో పెట్టేవారు పెద్దల సలహా, నిర్ణయం తీసుకోవాలి. ఒకటికి రెండుసార్లు ఆలోచించుకొని పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.పర్యావరణ అనుకూలతద్వారా వీరికి బోలెడు లాభాలు కలుగుతాయి. కొత్తగా ఆస్తులు కొనుగోలు చేస్తారు. కొంతకాలంగా వేధిస్తున్న మానసిక ఒత్తిడి నుంచి బయటపడతారు. మంచి ఆరోగ్యం సొంత



మవుతుంది. కోర్టుల్లో ఉన్న కేసుల నుంచి బయటపడతారు. కొత్తగా ఆస్తులు కొనుగోలు చేస్తారు. రుణాలు తీర్చడానికి భారీగా డబ్బులు సమకూర్చుకొని ఆ రుణాలను తీర్చేసి మానసికంగా ప్రశాంతంగా ఉంటారు.తులారాశిజిఅక్కచెల్లెళ్ల నుంచి ఆర్థిక సహకారం అందుతుంది. దీనివల్ల వ్యాపారాల్లో రాణించి వారి రుణం తీర్చుకుంటారు.

# ప్రశాంతంగా నీట్ యు జి పరీక్షల




జిల్లా లో నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మే 4 : ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల పగడ్బందిగా నిర్వహించినట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో 366 మహిళా అభ్యర్థులు, 121 మంది పురుష అభ్యర్థులు మొత్తం -487 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు. ఏ విధమైన పేపర్ లీకేజీ గానీ, మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా నీట్ పరీక్ష పగడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ఫోటో క్యాప్చరింగ్ చేపట్టినట్లు చెప్పారుఈ విధంగా చేయడం వల్ల ఒకరి బదులు వేరొకరు పరీక్ష రాయడానికి వీలుండదన్నారు. వేడి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో వుంచామని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో వుంచామని సూచించారు. అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించా మన్నారు.మొత్తం 487 మంది అభ్యర్థులకు గాను 470 మంది హాజరైనారని, ఎటువంటి అవాంఛనీయ సంగటన జరగకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల పరిశీలనలో




జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.

మెదక్ రూరల్ మే 4 : హవెలి ఘనపూర్ మండలంలోని కుచన్ పల్లి గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పరిశీలించారు, ముందుగా రిజిస్టర్లు పరిశీలించి, నిర్వాహ కులకు పలు సూచనలు చేశారు రైతులతో మాట్లాడటంతో పాటు కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సేవలు, ఇతర సౌక ర్యాలు, సేవలపై ఆరా తీశారు. ప్రధానంగా రైతులకు అందుతున్న మద్దతుపై అడిగి తెలుసుకున్నారు. . కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.రైతులు తమ పంటలను సులభంగా విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని తెలిపారు ..రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకో వాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్య లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొను గోలుకేంద్రనిర్వాహకులుతదితరులుపాల్గొన్నారు

# మెదక్ లో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్షా.




బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ మే 4 ఆదివారం రోజు మెదక్ లో జరిగిన నీట్ (యుజి) పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. జిల్లాలో ఉన్న పరీక్ష కేంద్రంను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యావేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష రాయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉదయం నుండే ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సెంటర్ వద్ద సిబ్బందితో కట్టుదిట్టమైన పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్ష ముగిసి, పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూమ్ చేరే వరకు పెట్రోలింగ్ నిర్వహిస్తూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.

# అంత్యక్రియలకు..ఆర్థికసాయం



పాపన్నపేట,మే,4. మండల పరిధి లోని నార్సింగి గ్రామంలో శనివారం జరిగిన దురదృష్టకర సంఘటన బోడ యాదయ్య అనే వ్యవసాయ కూలి జీవితం మీద విరక్తితో ఉరివేసుకొని చనిపోయాడు. ఈసంఘ టనతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఆదివారం అంత్య క్రియలకు గ్రామ లోని దాతల నేతృత్వంలో వారి అంత్యక్రియలకు నాయకులు, యువకులు పోగుచేసిన రూ. 6.700 లను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఇందులో భాగంగా రైస్ మిల్ ఓనర్ నరేందర్ రెడ్డి తన వంతు సహాయంగా రూ. 5.000 ను ఊరటి నగేష్ తో పంపించడం జరిగింది.ఈసందర్భంగా నారా యణ గౌడ్,శ్రీరామ్ సత్యం,శ్రీరామ్ కుమార్, యాదగిరి గౌడ్,ఊరటి నగేష్ మాజీ ఎంపిటిసి నర్సింలు,చాకలి నర్సింలు,ఊరటి అశోక్, పుంటికూర దుర్గేష్ గౌడ్ రూ 2.000 ఆర్థిక సాయం చేశారు.

# భక్తుల కోసం..తగు ఏర్పాట్లు



ఏడుపాయల ఈవో చంద్రశేఖర్



పాపన్నపేట,మే,4 వేసవి కాలం దృష్టా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏడుపాయల వనదుర్గా దేవస్థానం నందు తగు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు.రాజగోపురం నుండి ఆలయం వరకు చలువ పందిళ్ళు,మ్యాట్,తాగు నీటి సరఫరా కై ప్రత్యేక ఏర్పాట్లు చేశామ న్నారు.భక్తులు పరిశు భ్రత పాటించాలని సూచి ంచారు.ప్లాస్టిక్ కవర్లు చెత్త డబ్బాలో వేయా లన్నారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడు పాయల వనదుర్గమ్మ ఆలయానికి ఆదివారం సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఒడి బియ్యం, తలనీలాలు పలు మొక్కులు చెల్లించారు .చల్లంగా చూడమ్మా..వనదుర్గమ్మ తల్లి అని భక్తులు వేడుకున్నారు. అర్చకులు పార్థవ్ శర్మ,

# మామ పెళ్లికి వచ్చి బాలుడు మృతి

చేగుంట,మే,4, చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో మేనవ ూమ పెళ్లికి వచ్చి ఎనిమిది ఏండ్ల బాలుడు హార్వెస్టర్ కింద పడి మృతి చెందాడు చిన్న శంకరంపేట్ మండల్ శాలిపేట గ్రామానికి చెందిన.మాలే హర్షిత్.(8) తల్లిదండ్రులతో కలిసి మేనమామ పెళ్లి వేడుకలకు ఆరు రోజుల ముందు ఇబ్రహీంపూర్ కు వచ్చారు.పెళ్లి వేడుకలు మూడు రోజుల క్రితం మూగయ్యగా స్కూలు సెలవులు ఉండడం వలన మేనమామ ఇంట్లో ఉన్నాడు. ఈరోజు ఉదయం ఇంటిదగ్గర సి సి రోడ్డు మీద హార్వెస్టర్ రివర్స్ తీస్తున్న క్రమంలో వెనుక ఉన్న హర్షిత్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.



# అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం




పాల్గొన్న మెదక్ మాజీ పద్మదేవేందర్ రెడ్డి దంపతులు



మెదక్ రూరల్ మే 4 హవెలిఘనపూర్ మండలం గాజిరెడ్డిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దేవాయలంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లా డుతూ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత స్వవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అమ్మవారి చల్లని చూపు గ్రామ ప్రజల అందరిపై తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గౌడ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ని,ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హవెలిఘ నపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు యామి రెడ్డి, సుభాష్ రెడ్డి,కిష్టా గౌడ్,సాప శ్రీనివాస్. కాయితీ దాసు. అరిగే పోచయ్య. సాప సత్తయ్య. కల్వకుంట్ల పోచయ్య.సాప సాయిలు, కాయితి శ్రీను శ్రీనివాస్, గోండ్ల సత్తయ్య. నర్ర బాలయ్య. గౌండ్ల నాగరాజు. నర నరేష్ రౌతు ప్రతాప్ . ఏసు రెడ్డి,లింగ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సాప అంజయ్య గ్రామ గౌడ సంఘం నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర అనారోగ్యంతో మూడేళ్ల బాలిక.. జైన మతాచారం 'సంతార'తో మృతి



భోపాల్: మూడేళ్ల బాలికకు బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. శస్త్రచికిత్సతో పాటు చికిత్సలు విఫలమ య్యాయి. దీంతో మరణం అనివార్యమని భావించిన ఆ బాలిక తల్లిదండ్రులు జైన మతాచారాన్ని పాటించారు. స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షగా పేర్కొనే 'సంతార' వల్ల ఆ చిన్నారి మరణించింది. మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. పియూష్, వర్ష జైన్ దంపతులు ఐటీ నిపుణులు. వారి మూడేళ్ల కుమార్తె వియానా జైన్‌కు గత ఏడాది డిసెంబర్‌లో బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లుగా వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. ఆ చిన్నారికి నిర్వహించిన సర్జరీ విఫలమైంది.కాగా, ఆ కుటుంబం వారు సందర్శించారు. తల్లిదండ్రులైన పియూష్, వర్ష జైన్ అనుమతితో వారి కుమార్తె వియానా జైన్‌తో 'సంతార' ప్రతిజ్ఞ చేయించారు. దీంతో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్ష పాటించిన కొన్ని నిమిషాలకు ఆ చిన్నారి మరణించింది.మరోవైపు 'జైన ఆచారం 'సంతార'ను ప్రతిజ్ఞ చేసిన గుర్తించింది. ఈ నేపథ్యంలో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించిన ఈ జైన మతాచారం మరోసారి చర్చకు దారి తీసింది. కేవలం మరణానికి దగ్గరగా ఉన్నప్పుడు లేదా బాగా వృద్ధప్యంలో ఉండి మతాచారాలు పాటించలేనప్పుడు, నయం కాని రోగంతో బాధపడుతున్నప్పుడు మాత్రమే 'సంతార'ను ఆచరించాలని జైన మత గ్రంథాలు చెబుతున్నాయి కాగా, జైన మతాచారం 'సంతార' చట్టపరమైన సవాళ్లను కూడా ఎదుర్కొన్నది. సంతారను చట్టవిరుద్ధంగా పరిగణించాలని, భారత శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్ 306 ప్రకారం ఆత్మహత్యతో సమానం చేయాలని 2015లో రాజస్థాన్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్వచ్ఛందంగా జీవితాన్ని ముగించాలన్న నిర్ణయం స్వీయ హాని అని ఆరోపించింది. దానిని మతపరమైన ఆచారంగా సమర్థించలేమని కోర్టు పేర్కొంది.మరోవైపు రాజస్థాన్ హైకోర్టు తీర్పుపై జైన సమాజం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో నెల తర్వాత ఈ తీర్పు ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. మత స్వేచ్ఛ రక్షణ కింద సంతారాను జైనులు కొనసాగించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది.

# ఫెయిల్యూర్.. ఓ పాజిటివ్ ఎనర్జీ



పాటల పోటీలో ఓటమి ఎదురైందని సంగీతాన్ని వదిలేసే అంత నిరాశ.. పరీక్షల్లో ఫెయిల్ అయ్యారని జీవితాన్ని ముగించేంత తొందరపాటు.. ఓటమి భయంతో అసలు ప్రయత్నమే చేయని పిరికితనం..ఇలా ఓటమి వస్తూ వస్తూ తనతోపాటు చాలా వాటిని తీసుకొస్తుంది. వాటికి తలొగ్గితే జీవితం ప్రశ్నార్థకంగా మిగిలిపోతుంది. ఎదిరించి పోరాడితే విజయం వరిస్తుంది. ఇది తెలుసుకుంటే చాలు.. ఫెయిల్యూర్ ఓ పాజిటివ్ ఎనర్జీలా పనిచేస్తుంది అప్పుడెప్పుడో వచ్చిన పిల్ల జమిందార్ సినిమాలో హీరో నానితో రావు రమేష్ ఓ మాట అంటాడు. 'గెలుపు ప్రపంచానికి నిన్ను పరిచయం చేస్తే, ఓటమి ప్రపంచాన్ని నీకు పరిచయం చేస్తుంది' అని. నువ్వేంటో, నీ వారెవరో ఓడిపోతేనే తెలుస్తుంది. ఓటమిని ఓ పాజిటివ్ ఎనర్జీగా చూడగలిగితే మన విజయాన్ని ఎవరూ ఆపలేరు, చివరికి ఆ ఓటమి కూడా. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్నట్టుగా ఓడిపోతే పోయేదేం లేదు అహాలు, అహంభావాలు తప్ప. మనిషికైనా, మొక్కకైనా పోరాటమే ఊపిరి.ఓడినప్పుడే గెలుపు విలువ తెలుస్తుంది.కాళ్లుతడవకుండా నదిని, కండ్లు తడవకుండా కాపురాన్ని, ఓటమి తెలియకుండా జీవితాన్ని దాటలేం. అసలు ఎప్పుడూ ఓడిపోలేదంటే, కొత్తగా ఏదీ ప్రయత్నించలేదన్నమాట. పడిన ప్రతిసారి పైకి లేవడం కెరటం నైజం, ఓడిన ప్రతిసారి మళ్లీ ప్రయత్నించడం విజేత లక్షణం. సైకాలజీ ప్రకారం ఓటమి రెండు రకాలు. పాజిటివ్ ఫెయిల్యూర్, నెగెటివ్ ఫెయిల్యూర్. పాజిటివ్ ఫెయిల్యూర్ టీకా లాంటిది. అప్పటికప్పుడు నొప్పిగానే ఉంటుంది. ఒకటి రెండు రోజులు ఇబ్బందిగానే అనిపిస్తుంది. ఆ తర్వాత కంచుకోటలా మనల్ని కాపాడుతుంది. నెగెటివ్ ఫెయిల్యూర్ ఊబి లాంటిది. కూరుకుపోవడమే గానీ బయటపడే మార్గం ఉండదు. ఓటమికి బాధపడుతూ కూర్చుంటే, మళ్లీ మళ్లీ ఓడిపోతూనే ఉంటాం. ఇంకా ఇంకా కూరుకుపోతూనే ఉంటాం.తూకం రాయి..ఓడిపోయావంటే.. నువ్వేం సాధించలేదని కాదు, సాధించే దారిలో ఉన్నావని అర్థం. ఓడిపోయావంటే.. ఇక చాలు అని కానే కాదు, ఇంకాస్త కష్టపడితే మేలు అని అర్థం. ఓడిపోయావంటే.. దారి మూసుకుపోయిందని కాదు, వంద దారులు వేచి చూస్తున్నాయని అర్థం. ఓటమి నికార్సయిన తూకం రాయి. నీ వాపెంతో, బలమెంతో లెక్కేసి చెప్తుంది. నీలోని భ్రమల్ని, భయాల్ని, అజ్ఞానాన్ని, అహంభావాన్ని నిస్పాక్షికంగా ఎత్తి చూపుతుంది. ఏ సైకాలజిస్ట్ వేయలేనంత గొప్పగా నిన్ను బేరీజు వేస్తుంది.మేలు కోరే మందలింపు..ఓటమి ఎప్పుడూ నిన్ను ప్రేమ పూర్వకంగా హెచ్చరిస్తుంది. కాలేజీకి బైక్ మీద వెళ్తున్నప్పుడు జాగ్రత్త అని అమ్మ చెప్పినట్టు.. హాస్టల్లో దిగబెడుతున్నప్పుడు బాగా చదువుకో, తిండి తినకుండా ఉండకు అంటూ నాన్న చెప్పినట్టు .. వేళకు తినండి, బయట ఫుడ్డు తినొద్దు అంటూ ఊరికి వెళుతున్న భార్య చెప్పినట్టు.. ఫెయిల్యూర్ కూడా ప్రేమతో చిన్నా, పెద్ద హెచ్చరికలు చేస్తూనే ఉంటుంది. ఓటమి అనేది ప్రమాదం కాదు, ప్రమాద సూచిక. ఇప్పటికైనా మారకపోతే, నీ పద్ధతి మార్చుకోకపోతే 'ఇబ్బందుల్లో పడతావ్' జాగ్రత్త అంటూ చెప్పే ప్రేమ పూర్వక మందలింపు. ఇంత మొహమాటం లేని స్నేహితుడు, కచ్చితంగా తీర్పు ఇచ్చే విమర్శకుడు, తప్పు చేస్తే దండించే ఉపాధ్యాయుడు ఇంకెక్కడా దొరకడు. అందుకే ఓటమిని గౌరవించాలి, హుందాగా స్వీకరించాలి. ఇంకా చెప్పాలంటే పండగలా సెలెబ్రేట్ చేసుకోవాలి, ఫ్రెండ్స్‌కు ఫెయిల్యూర్ పార్టీ ఇవ్వాలి. పదిమందికీ తెలిసేట్టు ఫేస్‌బుక్‌లో పంచుకోవాలి.చీకటి ఉంటేనే..వందేండ్ల జీవిత ప్రస్థానంలో ఇది సక్సెస్ అని, ఇది ఫెయిల్యూర్ అని గిరి గీసి చెప్పడం కష్టమే. న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రాం అసలు ఓటమి అనేదే లేదు, ప్రతిదీ అనుభవమే అని చెప్తుంది. విజయం పరాజయం వెలుగు చీకటి లాంటివి. చీకటి ఉంటేనే వెలుగు విలువ తెలుస్తుంది. ఓటమి ఉంటేనే విజయం అంటే ఏమిటో అర్థమవుతుంది. గెలుపోటములకు ఎవరి నిర్వచనం వారిదే. నువ్వు ఓడిపోయావ్ అని బంధువులు అంటే విశ్వసించకు, స్నేహితులు గేలి చేస్తే బాధపడకు, కొలీగ్స్ చిన్నబుచ్చినా పట్టించుకోకు. ఎవరి తక్కెడలోనో నువ్వెందుకు కూర్చుంటావ్.. ఎవరో కనిపెట్టిన కొలతలతో నిన్నెలా కొలుచుకుంటావ్! నీ మనసు చెప్తేనే నమ్ము. ఎందుకు ఓడిపోయావో నిజాయతీగా బేరీజు వేసుకో. తప్పుల్ని సరిదిద్దుకుంటూ విజయ తీరాలకు చేరుకో! ఒక్కటి మాత్రం గుర్తుపెట్టుకో.. ఓటమి పడవ ఉంటేనే విజయం ఒడ్డుకు చేరుతావని మర్చిపోకు.ఓడిపో.. వీలైనంత త్వరగా వీలైనంత చవగ్గా వీలైనంత సురక్షితంగా చివరిసారి అన్నంత గొప్పగా!రీస్టార్ట్ .. రీస్టార్ట్'12%ష్ఠ% ఫెయిల్' సినిమా చూసే ఉంటారు కదా. అందులో హీరో ఫ్రెండ్ సివిల్స్ పరీక్షలో ఫెయిల్ అయినా పర్లేదు, రీస్టార్ట్ చేయమని చెప్తూ ఉంటాడు.. గుర్తుందా. ఓటమి కూడా అంతే, మళ్లీ కొత్తగా ప్రారంభించే అవకాశం ఇస్తుంది. తప్పుల్ని రివైండ్ చేయొద్దని, జీవితాన్ని రీస్టార్ట్ చేయమని చెప్తుంది. కొత్త పుస్తకం తెరిచినప్పుడు ఎంత కమ్మటి వాసన వస్తుంది.. కొత్త చొక్కా తొడుక్కున్నప్పుడు ఎంత హాయిగా ఉంటుంది.. కొత్త కారులో వెళుతుంటే ఎంత కులాసాగా ఉంటుంది.. ఓటమి తర్వాత మనం ప్రారంభించే కొత్త జీవితంలో కూడా అంతే తాజాదనం ఉంటుంది. ఓడిపోయిన తర్వాత మళ్లీ ప్రారంభం అంటే.. ఓటమికి కారణమైన బద్ధకాన్ని, అలసత్వాన్ని, భయాన్ని, అభద్రతాభావాన్ని కట్టెలు పేర్చి కాల్చేయడమే. ఆ బూడిదలో నుంచి కొత్త మనిషిగా అవతరించడమే.

## జాయ సేనాపతి

# చారిత్రక కాల్పనిక నవల

ఆరోజు కాకతీయ సామ్రాజ్య చరిత్రలో మరపురాని మహోన్నతమైన, చరిత్రాత్మకమైన రోజు. భరతముని తర్వాత సంస్కృతంలో నాట్యకళపై జాయచోడుడు రచించిన 'నృత్త రత్నావళి', గేయ సాహిత్యంపై రచించిన 'గీత రత్నావళి', వాద్య సంగీతంపై రచించిన 'వాద్య రత్నావళి' అనే మూడు మహాగ్రంథాలను ఆవిష్కరించి.. గణపతిదేవునికి అంకితమిచ్చి జాతికి అందించిన మహాపర్వదినం.దండనాయకుడి ప్రకటన విన్న పురవాసులు గగ్గోలు పెట్టారు. అక్కడే నేలపై సాగిలపడి వేడుకున్నారు. చక్రవర్తి అలా క్షమించమని పురవాసులను అడగడం తామెప్పుడూ కనీవినీ ఎరుగమని కన్నీటి పర్యంతమయ్యారు. కేవలం దేవుడు తప్ప మానవమాత్రులు ఎవ్వరూ అలా ప్రజలను ప్రార్థించలేరని ముక్తకంఠంతో అన్నారు.ప్రకటన, దానిపై వచ్చిన ప్రజాస్పందన ఆయనకు చేరాయి. కాస్త స్థిమితపడ్డాడు.అయితే ఈసారి గణపతిదేవుడు కూలంకషంగా ఆలోచించి.. తెగించి ఓ నిర్ణయం తీసుకున్నాడు. రుద్రమదేవి పుట్టిన సమయాన చేసిన వారస త్వపు ప్రకటనకు మరింత పరిపుష్టి చేకూరుస్తూ.. రుద్రమదేవికి 'పట్టోధృతి' కార్యక్రమం కేతకి పురం ఏకవీరాదేవి ఆలయంలో జరిపించాడు. 'పట్టోధృతి' అంటే దాదాపుగా వారసునిగా సమానార్థం ఇచ్చే వైదికక్రతువు. పుట్టిన సమయంలో వారసుడిగా ప్రకటించిన దానికి ఈ పట్టోధృతి మరికొంత ఊతం ఇచ్చినట్లు. పట్టోధృతి పొందిన రుద్రమ ఆజ్ఞాపిస్తే.. అది గణపతి దేవులవారి ఆజ్ఞగానే అన్ని నియోగాల అధికారులు మన్నించసాగారు.ఇప్పుడు అందరి చూపూ మురారిపైనే. 'పట్టోధృతి' అంటే ఏమిటో అర్థమైందో లేదో తెలియదు కానీ.. ఆయన ఎప్పటిలాగే పకపకా నవ్వుతూ అక్కకు అభినందనలు చెప్పాడు. మంచి నిర్ణయం తీసుకున్న తండ్రిగారికి, వారికి సహకరించిన జాయచోడ మామకూ కృతజ్ఞతలు చెప్పాడు.ఈ సంఘటన జరిగిన తర్వాత మురారిదేవుడు.. మిత్రులను కలిసే మిషమీద అనుమకొండను వదిలాడు.ఎక్కడికి వెళ్లాడో తెలియదు. మళ్లీ ఏ ఉపద్రవం తెచ్చిపెట్టబోతున్నాడోనని నారాంబ, పురవీధులలో ఓ అశ్వం ఒంటరిగా, మెల్లగా పోతోంది. ఓరుగల్లు దాటింది. అనుమకొండలో ప్రవేశించింది. అటూఇటూ చూస్తూ చిన్ననాడు తిరుగాడిన ప్రదేశాలను పరికిస్తూ.. మనోఫలకం ముందు తిరుగాడుతున్న స్మృతులతో పరవశంగా స్పందిస్తూ సాగిపోతున్నాడా ఆశ్వికుడు.చుట్టుపక్కల నివాసాల చావడుల నుంచి ఆ మహాపురుషుడు రచించిన రూపకాలు, యక్షగానాలను విద్యార్థులు వల్లె వేస్తుండటం వినిపిస్తోంది. గుర్తించినవారు కైమోడ్పులిడగా శిరఃకంపనతో వాటిని అవధరిస్తూ చిరునవ్వుతో సాగిపోతున్న ఆ ఆశ్వికుడు.. అనుమకొండపురంలోని వీధివీధిలో కౌమారుడుగా తిరుగాడి పరవశించిన అరువది నాలుగేండ్ల నాట్యాచార్యుడు జాయచోడుడు.పోయిపోయి ఓ మహాభవంతి ముందు ఆగాడు. కాపలాదారు చూసి గుర్తించి ద్వారం తీయగానే లోపలినుంచి నివాసులు బిలబిలమంటూ బయటికి వచ్చి వినయంగా ఆహ్వానించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## వరుసగా 7 ఫ్లాప్‌లు..ఈ హీరోయిన్ ఏ సినిమాలో ఉంటే ఆ సినిమా ఫ్లాపే



టాలెంట్ ఉంటే సరిపోదు దానికి అదృష్టం కూడా కలిసి రావాలి. ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీలో రాణించాలంటే మచ్చ ఏసుకునే పుట్టాలి. ఇండస్ట్రీలో చాలామంది నటులు, నటీమణులు టాలెంట్ ఉన్నా అదృష్టం లేక ఫేడ్ అవుట్ అయ్యారు. ఇక సినిమా ఇండస్ట్రీలో హిట్ అయినప్పుడు పొగడ్తలు, ఫ్లాప్ అయినప్పుడు విమర్శలు కామన్. సినిమా హిట్ అయితే ప్రశంసలు కురిపించిన వారే , ఒక్క ఫ్లాప్ పడితే ఐరన్ లెగ్ ముద్ర వేస్తారు.సరిగ్గా ఇప్పుడు ఇదే పరిస్థితిలో ఉంది ఓ హీరోయిన్. ఆ హీరోయిన్ మరెవరో కాదు బుట్టబొమ్మ పూజా హెగ్డే. ఒక్కప్పుడు టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ అందరు ఠక్కున పూజా హెగ్డే పేరు చెప్పేవారు. దాదాపు టాలీవుడ్ టాప్ హీరోలందరి సరసన నటించింది. మహేష్ బాబుతో మహర్షి, ప్రభాస్‌తో రాధే శ్యామ్, ఎన్టీఆర్ సరసన అరవింద సమేత, అల్లు అర్జున్‌తో అల వైకుంఠపురం సినిమాల్లో నటించి మెప్పించింది.తెలుగు ఇండస్ట్రీలో కొన్నాళ్లు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే... అనుహ్యంగా కనుమరుగైంది.వరుస ప్లాపులు రావడంతో బుట్టబొమ్మ రేసులో వెనుకపడిపోయింది. రాధే శ్యామ్, ఆచార్య, బీస్ట్, సర్కస్, కిసీ కా భాయ్ కిసీ కీ జాన్ ఇలా ఆమె నటించిన బొల్తా కొట్టాయి.

# ఆ హీరో సర్వస్వం అర్పించుకోవాలన్నాడు.. రీతూ చౌదరి సంచలన కామెంట్స్



ప్రతి ఇండస్ట్రీల్లోనూ మహిళలకు వేధింపులు తప్పడం లేదు. పని చేసే ప్రతిచోట అమ్మాయిలు అభద్రతా భావంతో ఉన్నారని ఇటీవల ఓ సర్వేలో తేలింది. ఇక సినిమా ఇండస్ట్రీలో లైంగిక వేధింపుల గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్ ఉందని చాలామంది బహిరంగంగానే వెల్లడించారు. తమకు ఎదురైన లైంగిక వేధింపులు ,కాస్టింగ్ కౌచ్, కమింట్మెంట్‌ల గురించి హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులు ఇటీవల పలు సందర్భాల్లో వెల్లడిస్తున్నారు.తాజాగా సోషల్ మీడియా ద్వారా పాపులారిటీ దక్కించుకున్న రీతూ చౌదరి తన జీవితంలో ఎదురైనా లైంగిక వేధింపుల గురించి ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. సోషల్ మీడియాలో బాగా హల్ చల్ చేస్తోన్న వారిలో రీతు చౌదరి కూడా ఒకరు. విజయవాడకు చెందిన రీతూ చౌదరి సీరియల్స్ ద్వారా తన కెరీర్‌ను ప్రారంభించింది. ఆ తరువాత జబర్ధస్తలో కనిపించి తన పాపులారిటీని మరింత పెంచుకుంది. ప్రస్తుతం జబర్ధస్త్ మానేసిన ఈ హాట్ బ్యూటీ ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తోంది. సోషల్ మీడియాలో రీతూ చౌదరిని 1 మిలియన్‌కుపైగానే ఫాలోవర్స్ ఉన్నారంటే అమ్మడు ఫాలోయింగ్ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. సుదీర్ఘ కాలం పాటు యాంకరింగ్, యాక్టింగ్‌తో అలరించిన రీతూ చౌదరి.. ఓ సందర్భంలో జబర్ధస్త్‌లోకి వచ్చి స్కిట్ చేసింది.అందులో అదరగొట్టడంతో ఆ తర్వాత కూడా ఆమెకు అందులో చాలా అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి దాన్నీ సద్వినియోగం చేసుకోవడంతో రీతూ చౌదరికి జబర్ధస్త్‌లో స్థానం సుస్థిరం అయింది. ఆ తర్వాత ఎన్నో షోలలో పాల్గొనేందుకు దోహదం చేసింది. ఎన్నో ఏళ్ల పాటు బుల్లితెరపై తనదైన అందం, అభినయంతో అలరించిన రీతూ చౌదరి.. ఈ మధ్య కాలంలో మాత్రం కాస్త స్లో అయిందనే చెప్పాలి. అందుకే ఈ అమ్మడు ఇప్పుడు పెద్దగా బుల్లితెరపై కనిపించడం లేదు. కానీ, అడపాదడపా కొన్ని ఈవెంట్లలో మాత్రం సందడి చేస్తోంది. తాజాగా ఈ బ్యూటీ కాస్టింగ్ కౌచ్ గురించి చేసిన కామెంట్స్ ప్రస్తుతం సంచలనంగా మారాయి.

# ‘ఇదంతా ఎవరి స్కెచ్ తీరుపై నటుడు మాధవన్ ఆగ్రహం..

దక్షిణాది అగ్ర నటుడు మాధవన్ అందరికీ సుపరిచితమే. నటనలో తనదైన స్టైల్‌లో ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. అయితే తాజాగా మాధవన్ స్కూల్ పిల్లల సిలబస్ విషయమై %చీజజు=ు% తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో పాఠశాలల్లో ఇండియన్ హిస్టరీ బోధించే విధానంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రగతికి ప్రాచీన చరిత్ర ఎంతో ముఖ్యమని.. అయితే దక్షిణాది దేశ చరిత్రలు మాత్రం నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై నటుడు మాధవన్ స్పందిస్తూ..
‘ఇండియన్ హిస్టరీపై ఇలా నా అభిప్రాయాలు చెప్పడం వల్ల ఇబ్బందుల్లో పడవచ్చు. కానీ నేను చెప్పడానికి ఏమాత్రం వెనకాడను. స్కూల్లో చరిత్ర చదివినప్పుడు మొఘలుల గురించి దాదాపు ఎనిమిది అధ్యాయాలు ఉన్నాయి. హరప్పా, మొహెంజో-దారో నాగరికతలపై రెండు, బ్రిటిష్ పాలన స్వాతంత్ర్య పోరాటంపై నాలుగు, దక్షిణ రాజ్యాలు చోళులు, పాండ్యులు, పల్లవులు, చేరాలు గురించి ఒక అధ్యాయం మాత్రమే ఉండేవి. మొఘలులు, బ్రిటిష్ వారు కలిపి 800 సంవత్సరాలు పరిపాలించిన దానికంటే భిన్నంగా చోళ




సామ్రాజ్యం చరిత్ర 2,400 సంవత్సరాల పురాతనమైనది. చోళులు సముద్ర ప్రయాణం, నావికా శక్తికి మార్గదర్శకులు. వారికి రోమ్ వరకు విస్తరించిన సుగంధ ద్రవ్య వ్యాపార మార్గాలు ఉన్నాయి. మన చరిత్రలో ఆ భాగం ఎక్కడ ఉంది? మన శక్తివంతమైన నావికా దళాలతో అంగ్కోర్ వాట్ వరకు దేవాలయాలను నిర్మించిట్లు ఎక్కడ ప్రస్తావన ఉంది? జైన మతం, బౌద్ధమతం, హిందూ మతం చైనాకు వ్యాపించాయి. కొరియాలోని ప్రజలు సగం మంది తమిళం మాట్లాడతారు. ఎందుకంటే మన భాష అంత దూరం చేరుకుంది. ఇవన్నీ ఒకే అధ్యాయంలో క్లుప్తంగా ఇచ్చారు. ప్రపంచంలోనే అతి పురాతన భాషగా గుర్తింపు పొందిన తమిళం ఎందుకు విస్తృతంగా గుర్తింపు పొందలేదు? అని మాధవన్ ఇన్‌స్టా వేదికగా ప్రశ్నించారు. ఇది ఎవరి స్కెచ్? సిలబస్‌ను ఎవరు నిర్ణయించారు? తమిళం ప్రపంచంలోనే అతి పురాతన భాష. కానీ దాని గురించి ఎవరికీ తెలియదు. మన సంస్కృతిలో దాగి ఉన్న శాస్త్రీయ జ్ఞానం ప్రస్తుతం అపహాస్యం అవుతుందని’ ఆయన ఆవేదన చెందారు.మాధవన్ వలసరాజ్యాల కాలం నాటి కథనాలపై కూడా మండిపడ్డారు. జలియన్ వాలాబాగ్ ఊచకోతను పాఠ్యపుస్తకాల్లో ఎలా చిత్రీకరించారో విమర్శించారు. బ్రిటిషర్ల చరిత్ర వెర్షన్ మనకు ‘హమ్నే జలియన్ వాలాబాగ్ మే బద్మాషి కియే హెూంగే’ (జలియన్ వాలాబాగ్ ఉదంతంలో మనం ఏదో తప్పు చేసి ఉంటాం) అని బోధిస్తుందని ఆయన అన్నారు. కేసరి చాప్టర్ 2 అనేది 1919 జలియన్ వాలాబాగ్ ఊచకోత తరువాత జరిగిన సంఘటనల కల్పిత కథనం. ఇది ‘ది కేస్ దట్ షుక్ ది ఎంపైర్’ పుస్తకం ఆధారంగా మాత్రమే రూపొందిందని, తెలిపారు.

## నా యూరిన్ నేనే తాగాను..హీరోయిన్ షాకింగ్ కామెంట్స్



బాలీవుడ్ హీరోయిన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. నా మూత్రం నేనే తాగానని చెప్పి షాకిచ్చింది. ఆ హీరోయిన్ మరెవరో అను అగర్వాల్. తెలుగులో అను అగర్వాల్ పెద్దగా తెలియకపోవచ్చు కానీ,తొంభైల నాటి బాలీవుడ్ ప్రేక్షకులకు అను అగర్వాల్ సుపరిచితురాలే. ‘ఆషికి’ చిత్రంతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన ఈ అందాల తార, ఆ తర్వాత తన వ్యక్తిగత జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. అయితే, ఆమె ఎప్పుడూ తన అనుభవాలను నిర్భయంగా పంచుకోవడానికి వెనుకాడలేదు.ఒకానొక ఇంటర్వ్యూలో అను అగర్వాల్ తన జీవితంలోని అత్యంత విచిత్రమైన సంఘటనల్లో ఒకదాన్ని వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ, తాను ఒకసారి తీవ్రమైన దాహంతో ఉన్నప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో తన స్వంత మూత్రాన్ని తాగవలసి వచ్చిందని చెప్పారు. ఈ సంఘటన ఆమె జీవితంలో ఒక మాయని మచ్చలా నిలిచిపోయిందని, కానీ అది ఆమెకు జీవితంలోని కఠిన పరిస్థితులను ఎదుర్కోవడానికి ఒక పాఠం నేర్పిందని ఆమె అన్నారు.
అను అగర్వాల్ ఈ విషయాన్ని చాలా సాధారణంగా, కానీ దృఢంగా చెప్పారు. ఆమె తన అనుభవాన్ని పంచుకునేటప్పుడు ఎలాంటి మొహమాటం చూపించలేదు. బహుశా, ఆమె తన జీవితంలోని చీకటి కోణాలను కూడా స్వీకరించడానికి సిద్ధంగా ఉండటమే దీనికి కారణం కావచ్చు. ఒక నటిగా అందం, విజయం మాత్రమే కాకుండా, ఎదురవుతాయని ఆమె చెప్పకనే చెప్పారు.


## అక్కినేని హీరోతో పీకల్లోతు ప్రేమలో మృణాల్ ఠాకూర్.. సీక్రెట్‌గా నిశ్చితార్థం



టాలీవుడ్ యువ సామ్రాట్ సుమంత్, తన అందం ,నటనతో ప్రేక్షకులను మెప్పించే మృణాల్ ఠాకూర్‌తో ప్రేమలో మునిగితే లుతున్నారనే వార్తలు ఇప్పుడు సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొంతకాలంగా వీరిద్దరూ రహ స్యంగా కలుసుకుంటున్నారని, ఒకరినొకరు బాగా అర్థం చేసుకున్నారని సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తోంది. సుమంత్ ఇదివరకే ఒక వివాహం చేసుకుని విడాకులు తీసుకున్న విషయం తెలిసి ందే. అయితే, మృణాల్‌తో ఏర్పడిన ఈ బంధం ఆయన జీవిత ంలో కొత్త వెలుగులు నింపు తోందని ఆయన సన్నిహితులు చెబు తున్నా రు.మృణాల్ ఠాకూర్ కూడా తన కెరీర్‌లో మంచి ఊపు మీద ఉన్నారు. తెలుగు ,హిందీ చిత్రాల్లో వరుస విజయాలతో ఆమె దూసుకుపోతున్నారు. వీరిద్దరు కలిసి సీతరామం సినిమాలో నటించారు. ఈ సమయంలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిం దని తెలుస్తోంది. సుమంత్‌తో ఆమె ప్రేమ వ్యవహారం ఆమె వ్యక్తిగత జీవితంలో ఒక ముఖ్యమైన మలుపుగా చెప్పవచ్చు. వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం చా లా బలమైనదని, ఇద్దరూ ఒకరికొకరు అండగా నిలుస్తున్నారని సమాచారం.ఇటీవల జరిగిన కొన్ని సినీ వేడుకల్లో వీరిద్దరూ కలిసి కనిపించడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. అయితే, సుమంత్ కానీ, మృణాల్ కానీ తమ బంధం గురించి అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. కానీ, వారి కళ్లలో కనిపిస్తున్న ప్రేమ, ఒకరిపై ఒకరికి ఉన్న గౌరవం వారి బంధాన్ని బయటపెడుతో ంది.ఇప్పుడు అందరి దృష్టి వీరి పెళ్లిపైనే ఉంది. సుమంత్ రెండో పెళ్లి చేసుకుంటారా? మృణాల్ ఠాకూర్‌తో ఆయన బంధం ఎక్కడి వరకు వెళ్తుంది? అనే ప్రశ్నలు అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఒకవేళ వీరిద్దరూ నిజంగానే వివాహం చేసుకుంటే, అది టాలీవుడ్‌లో ఒక సంచలనమే అవుత ుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. వీరిద్దరి జంట చూడ ముచ్చటగా ఉంట ుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రానున్న అవకాశం ఉంది.

# సమంత,సాయి పల్లవి ఒళ్ళు అమ్ముకునే వ్యభిచారులు

బీజేపీ మహిళా నేత మౌనిక సుంకర సమంత, సాయి పల్లవిపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి తర్వాత ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డ సంగతి తెలిసిందే. అయితే ఇటువంటి సమయంలో సమంత షేర్ చేసిన ఓ పోస్ట్ సంచలనంగా మారింది. దేశంలో ఉన్న పాక్ పౌరులను స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో సింధు నదిలో ఇచ్చే వాటాలను సైతం నిలిపిస్తున్నట్టు భారత ప్రభుత్వం ప్రకటించింది.అయితే సమంత దీన్ని ఉద్దేశించి తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు. ఆ పోస్ట్‌లో “సముద్రాలు.. నీళ్లు తాగలేవు, చెట్లు తమ పండించిన పండ్లు తినలేవు, సూర్యుడు తన కాంతిని చూడలేడు, పువ్వులు తమ పరిమళాన్ని ఆస్వాదించలేవు, ప్రకృతి కోసం జీవించండి, మనమందరం కూడా ఒకరికి ఒకరు సాయం చేసుకోవడానికే భూమి మీద పుట్టాము, నీ కోసం జీవిస్తే, ఆనందంగా ఉంటావు, అందరి కోసం జీవిస్తే ఇంకా ఆనందంగా ఉంటావు” అనే అర్థం వచ్చేలా సమంత పోస్ట్ చేసింది. సమంత షేర్ చేసిన పోస్ట్‌పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వెంటనే సమంత ఆ పోస్ట్‌ను డిలీట్ చేయడం జరిగింది. తాజాగా దీనిపై బీజేపీ మహిళా నేత మౌనిక సుంకర ఓ ఇంటర్వ్యూలో స్పందించారు.మన దేశ తిండి తింటూ మన దేశ వనరులను ఎంజాయ్ చేసుకుంటూ కొంతమంది పాకిస్తాన్,



చైనాకు అనుకూలంగా మాట్లాడుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లకు ఒళ్లు ఉంటుందని ముద్దుగా మొహాలు ఉంటాయని కానీ మెదడు మాత్రం ఉండదని మౌనిక విమర్శలు గుప్పించారు.సమంత నీళ్లు నది తాగదని పండ్లు చెట్లు తినదని పాకిస్తాన్ కు నీళ్లు ఇవ్వాలని చెప్పిందని ఆమె చెప్పిన మాటకు ఏ కంపెనీ చెప్పు వాడాలని మౌనిక ప్రశ్నించారు. ఇదే సమయంలో సాయి పల్లవిపై సైతం ఆమె ఫైర్ అయ్యారు.
మనం ఇచ్చిన డబ్బులతో ఆమె లావిష్ లైఫ్ ఎంజాయ్ చేస్తోందని మౌనిక అన్నారు.సాయిపల్లవి గోరక్ష చేసేవాళ్లను ఉగ్రవాదులని అంటుందని భారత్ ఆర్మీకి పాక్ ఏ విధంగా శత్రువో పాకిస్థాన్‌లో ఉన్నవాళ్లకు భారత్ శత్రువని సాయిపల్లవి గతంలో చెప్పిన మాటలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయి పల్లవిని ఆర్మీ దగ్గరకు పంపిస్తే ముక్కలు ముక్కలు చేస్తారంటూ మౌనిక వివాదాస్పద కామెంట్స్ చేశారు.సమంత, సాయిపల్లవి నన్ను కలిస్తే చెప్పులు వాడతానని ఆమె హాట్ కామెంట్స్ చేశారు. భారతదేశం నచ్చకపోతే నచ్చిన దేశాలకు వెళ్లిపోవాలని సమంత, సాయి పల్లవిలకు మౌనిక సుంకర సూచించారు. వీళ్లు ఒళ్లు చూపించుకుని డబ్బులు సంపాదించుకున్నారని, వీరు ఇన్ డైరెక్ట్ సాఫ్ట్ ప్రాస్టిట్యూట్స్ అని ఆమె షాకింగ్ కామెంట్స్ చేశారు. మౌనిక సుంకర చేసిన ఆరోపణలు, విమర్శలు సినీ పరిశ్రమలోనూ, రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి.మౌనిక సుంకర చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపాయి.
సమంత, సాయి పల్లవి అభిమానులు మౌనిక సుంకరపై విరుచుకుపడ్డారు. ఆమె వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని, నటీమణుల వ్యక్తిగత జీవితాల్లో తలదూర్చడం తగదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు రాజకీయ నాయకులు కూడా మౌనిక సుంకర వ్యాఖ్యలను ఖండించారు.మరోవైపు, మౌనిక సుంకర తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు.

# పెళ్లి కాకుండానే తల్లి కాబోతున్న మహేష్ బాబు హీరోయిన్



తాజాగా నటి అమీషా పటేల్ తల్లి కాబోతోందంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనికి కారణం ఆమె ఇటీవల దుబాయ్‌లో విహారయాత్రకు వెళ్లినప్పుడు దిగిన కొన్ని ఫొటోలు ,వీడియోలు. ఆ ఫోటోల్లో అమీషా పటేల్ కొద్దిగా ఉబ్బినట్లుగా కనిపించడంతో నెటిజన్లు ఆమె గర్భవతి అని ఊహాగానాలు చేస్తున్నారు.ముఖ్యంగా, ఆమె ఒక వీడియోలో పరుచుకున్న ఆకుపచ్చ రంగు బికినీలో బేబీ బంప్ లాంటిది కనిపించడంతో ఈ వార్తలు మరింత ఊపందుకున్నాయి. అంతేకాకుండా, ఆమె ఒక సందర్భంలో డ్రింక్ కోసం గ్లాసు పైకెత్తినప్పుడు వైన్ కాకుండా నీరు త్రాగడంతో అనుమానాలు బలపడ్డాయి.
ఈ వార్తలపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. కొందరు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతుంటే, మరికొందరు పెళ్లి కాకుండానే తల్లి కాబోతోందా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే, అమీషా పటేల్ లేదా ఆమె సన్నిహితులు ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.దీనిపై స్పందించిన అమీషా పటేల్ తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక పోస్ట్ పెట్టింది. “పంచదారకు అందరూ ఎందుకు వ్యతిరేకం? కష్టాల్లో ఉన్నప్పుడు, బాధలో ఉన్నప్పుడు మీ పక్కన ఎవరున్నారు? అది కచ్చితంగా పాలకూర కాదు” అంటూ ఆమె కామెంట్ చేసింది. దీని ద్వారా ఆమె తన గర్భవతి అనే పుకార్లకు పరోక్షంగా సమాధానం చెప్పిందని కొందరు భావిస్తున్నారు.అమీషా పటేల్ వ్యక్తిగత జీవితం ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. గతంలో ఆమె నిర్వాన్ బిర్లాతో డేటింగ్ చేస్తోందనే వార్తలు కూడా వచ్చాయి. అయితే, ఆమె తన వ్యక్తిగత జీవితం గురించి ఎక్కువగా మాట్లాడటానికి ఇష్టపడరు. కాబట్టి, ఈ వార్తల్లో నిజమెంత ఉందో తెలియాలంటే ఆమె అధికారికంగా స్పందించే వరకు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం అయితే, అమీషా పటేల్ తల్లి కాబోతోందనేది కేవలం ప్రచారం మాత్రమే.

## షూటింగ్ లో హీరో నానికి ప్రమాదం.. తల పగిలి తీవ్ర గాయాలు..



నేచురల్ స్టార్ నాని లేటెస్ట్ క్రైమ్ త్రిల్లర్ హిట్-3 బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. నాని సరికొత్తగా ఊర మాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం వసూళ్ల వర్షం కురిపిస్తోంది. మే 1న ప్రపంచవ్యాప్తంగా రిలీజైన ఈ మూవీ రికార్డుల వేట కొనసాగిస్తోంది. హీరో నానికి బిగ్గెస్ట్ ఓపెనింగ్ మూవీగా హిట్- 3 నిలిచింది. మూడు రోజుల్లో 82 కోట్లు గ్రాస్ వసూలు చేసి సత్తా చాటింది. రూ. 100 కోట్ల దిశగా ఈ మూవీ దూసుకెళ్తోంది.ఈ సినిమాలో మొదటిసారి నాని.. తన విశ్వరూపం చూపించాడు. దసరా సినిమాలో మాస్ పాత్రలో నటించాడు. ఈ సారి మాత్రం మాస్ తో పాటు వైలెంట్ పోలీస్ గా తన నటనతో ప్రేక్షకులను అలరించాడు. ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్ వచ్చినప్పటికీ జనాలు మాత్రం ఫ్యామిలీతో కలిసి థియేటర్ల ముందు క్యూ కడుతున్నారు.ఇక ఈ సినిమా కోసం నాని బాగా కష్టపడినట్లు స్క్రీన్ పై ఆయన నటన చూస్తే తెలుస్తోంది. అయితే ఇటీవల ఈ సినిమా డైరెక్టర్ డాక్టర్. శైలేష్ కొలను.. నాని పనితనం గురించి ఓ ఇంటర్వ్యూలో షాకింగ్ నిజాన్ని బయటపెట్టాడు. ‘జమ్ముకశ్మీర్ శ్రీనగర్ లో ఓ ఫైట్ సీన్ షూట్ చేస్తున్నప్పుడు కెమెరా నాని తలకు తగిలి చీలి రక్తం కారింది. కానీ నాని మాత్రం షూటింగ్ స్టాప్ చేయలేదు. రక్తం గడ్డ కట్టేలా చేసి షూటింగ్ పూర్తిచేశాడు. షూట్ అవ్వగానే ఢిల్లీకి నైట్ వెళ్లి ట్రీట్‌మెంట్ చేయించుకొని ఉదయాన్నే.. శ్రీనగర్ వచ్చి అక్కడినుంచి షూటింగ్ స్పాట్ కు వచ్చాడు. నాని పనితనం అలా ఉంటుంది’ అని చెప్పుకొచ్చాడు.ఈ సినిమా కోసం నాని చాలా కష్టపడ్డాడని హిట్-3 చిత్రం డైరెక్టర్ డాక్టర్. శైలేష్ కొలను తెలిపాడు. తాజాగా నానికి గాయం ఘటనను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు శైలేష్ కొలను.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861